ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 146 పేజీలు : 10+4 వెల : 6.50



బెలారస్ రాయబారంతో తప్పిన తిరుగుబాటు ముప్పు
బెంగాల్‌లో రెండు రైళ్లు ఢీ.. పట్టాలు తప్పిన 12 వ్యాగన్లు
5లో


## ప్రధాని మోడీకి 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'


### ఈజిప్టు అత్యున్నత పురస్కారం ప్రదానం చేసిన అధ్యక్షుడు ఫత్తా ఎల్‌సిసి



ఆదివారం కైరోలో ఈజిప్టు ఆర్డర్ ఆఫ్‌ది నైల్ పురస్కారం ప్రదానం చేస్తున్న అధ్యక్షుడు ఫత్తా ఎల్‌సిసి

**కైరో,జూన్ 25:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ఈజిప్టు ప్రభుత్వ అత్యున్నత పురస్కారంలో ఆర్డర్‌ఆఫ్‌ది నైల్" ప్రధానంచేసింది. దేశ అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా ఎల్‌సిసి స్వయంగా ప్రధానికి ఈ పురస్కారాన్ని అందించారు.1915నుంచి ఈజిప్టులో ఇస్తున్న ఈ అత్యున్నత పురస్కారం ప్రభుత్వ అధినేతలు, రాజ్యాల రారాజులు, ఉపాధ్యక్షుల వంటిప్రముఖులకు ప్రధానంచేస్తున్నారు. ఈజిప్టుకు అందించిన సహకారం మానవతా విలువలకు నిదర్శనంగా విదేశీ అధినేతలకు ఈపురస్కారాన్ని అందచేస్తున్నారు. రెండు రోజుల పర్యటనకు ఈజిప్టుకు వచ్చిన ప్రధాని నరేంద్రమోడీకి ఆదేశం విశేషంగా స్వాగతం పలికింది. ఆర్డర్‌ఆఫ్‌ది నైల్‌పురస్కారం ప్రధానిమోడీకి లభించిన 13వ అత్యున్నత ≫2

## ఉత్తరాదిని ముంచెత్తిన వరదలు



హర్యానాలో వరదల్లో కొట్టుకుపోతున్న కారు

### కేదార్‌నాథ్ యాత్ర నిలిపివేత
### హర్యానా, ఢిల్లీ, యుపి, అసోం, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు
### విరిగిపడుతున్న కొండచరియలు

**డెహ్రాడూన్, జూన్ 25:** ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కేదార్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగిస్తున్నాయి. గడచిన రెండుమూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కేవలం రాష్ట్రంలోనే కాకుండా ఇతర ఉత్తరాది రాష్ట్రాలనుసైతం వణికిస్తున్నాయి. హర్యానా,ఢిల్లీ,యుపిలతోపాటు ఈశాన్యంలోనిఅస్సోం రాష్ట్రాలను కూడాభారీ వర్షాలు వరదలతో కల్లోలం సృష్టిస్తున్నాయి. ప్రత్యేకించి కేదార్‌నాథ్ యాత్ర ఈ భారీ వర్షాల కారణంగా నిలిపివేసినట్లు తేలింది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ నిలిపివేసినట్లు దేవస్థానం ట్రస్టు అధికారులు వెల్లడించారు. మొత్తం 5828మంది యాత్రికులు సోన్‌ప్రయాగ్‌నుంచి కేదార్‌నాథ్‌కు బయలుదేరారు. అయితే రుద్రప్రయాగ్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో యాత్రకు ఆటంకం కలిగింది. అన్ని జిల్లాలను కూడా అప్రమత్తంచేసినట్లు రాష్ట్రఎస్‌డిఆర్‌ఎఫ్ వెల్లడించింది. రక్షణ చర్యలను చేపట్టామని, అందరిని సురక్షితప్రాంతాల్లోనే ఉంచినట్లు ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి వెల్లడించారు. రాత్రిపూట షెల్టర్లను కూడా ఏర్పాటుచేసామని అన్నారు. అలాగే కొండచరియలు విరిగపడుతున్న ప్రాంతాల్లో తక్షణచర్యలకోసం జెసిబిమెషిన్లనుకూడా సిద్ధం ≫2

# జైలుకు పంపుతాం

### 'ధరణి' పేరుతో కుంభకోణాలు చేస్తున్న వారిని వదలం
### తెలంగాణ ఏర్పాటుతో బాగుపడింది ఒక్క కుటుంబమే
### బిఆర్ఎస్.. భ్రష్టాచార రాక్షసుల సమితి
### మోడీ పాలనలోనే దేశం అభివృద్ధి
### ప్రపంచ దేశాలు మోడీని కీర్తిస్తున్నాయి
### నాగర్‌కర్నూల్ 'నవ సంకల్ప' సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా



నాగర్‌కర్నూల్‌లో ఆదివారం జరిగిన 'నవ సంకల్ప' సభలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**మహబూబ్‌నగర్ బ్యూరో /నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 25, ప్రభాతవార్త:** ఎన్నో ఆశలతో తెలంగాణ ఏర్పాటు చేసుకున్నామని, ఎందరో త్యాగాలు చేస్తే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డదని కానీ సాధించిన తెలంగాణలో ఒక్క కేసీఆర్ కుటుంబమే బాగు పడ్డదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన నవ సంకల్ప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆగమైందని, దోపిడీకి గురైందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ పేరుతో పేదల భూములు దోచుకుంటున్నారన్నారు. తాము అధికారంలోకి ≫2

## నేటి నుంచి 'రైతుబంధు'

### 70 లక్షల మందికి లబ్ధి: మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రైతులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. సోమవారం (జూన్ 26) నుంచి రైతుల ఖాతాల్లోకి రైతుబంధు ఆర్థిక సాయాన్ని జమ చేయనుంది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలోని 70 లక్షల మంది రైతులకు రైతు బంధు నిధులు విడుదల చేయనున్నట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి వెల్లడించారు. ఈసారి రైతుల ఖాతాల్లో మొత్తం 7వేల 720.29 కోట్ల రూపాయలు జమ కానున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం నుండి రైతుల ఖాతాల్లో ఈ నిధులను జమ చేస్తామని, గతంలో మాదిరిగా ఎకరాల వారీగా పెట్టుబడి సాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సారి కొత్తగా 5 లక్షల మంది లబ్దిదారులు పెరుగుతున్నారని చెప్పారు. అలాగే 1.50 లక్ష మంది పోడు రైతులకు సంబంధించి దాదాపు 4 లక్షల ≫2

## ఘోర ప్రమాదం

### కారును ఢీకొన్న టిప్పర్
### నలుగురు దుర్మరణం
### ప్రాణాపాయ స్థితిలో ఇద్దరు
### హనుమకొండ జిల్లాలో ఘటన



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

**వరంగల్ క్రైం జూన్25 ప్రభాతవార్త:** మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండల పరిధి నీరుకుల్ల బ్రిడ్జి వద్ద జరిగిల రోడ్డు ప్రమాదంలో వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానకి చెందిన సభ్యులు నలుగురు మరణించగామరో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. సంఘటన జరిగిన స్థలానికి చేరుకున్న ఆత్మకూర్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ బండారి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ కాశిబుగ్గ సొసైటీ కాలనీకి చెందిన వారు ఆదివారం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని వస్తుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీ కొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయింది. స్పాట్‌లోనే నలుగురు మరణించగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరో ఇద్దరిని వరంగల్ ఎంజిఎంకు తరలించామని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### శరవేగంగా సాగుతున్న
## ఫాక్స్‌కాన్ నిర్మాణం
### వీడియో పోస్ట్ చేసిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్25:** రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్‌లో ఫాక్స్ కాన్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్ నిర్మాణం శరవేగంగా జరుగుతుండటంపై మున్సిపల్,ఐటీ శాఖ ≫2



## 'బి' సీట్లు తెలంగాణ విద్యార్థులకే

### కొత్త మెడికల్ కాలేజీలపై త్వరలోనే జిఒ
### వైద్య రంగంలో అగ్రస్థానంలో రాష్ట్రం: మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అయుర్వేద వైద్యాన్ని మరింత బలోపేతం చేయడానికి వికారాబాద్, భూపాల్‌పల్లి, సిద్దిపేటలో 50 పడకల అయుష్ అసుపత్రుల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్ని జిల్లాలకు విస్తరించే అలోచన సిఎం కెసిఆర్ చేస్తున్నారని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర అయుర్వేదిక్ వైద్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అయుర్వేదానికి లభిస్తున్న అదరణకు విశ్వ అయుర్వేద పరిషత్ అయూష్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరంగపాణి, సమన్వయ కర్త శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి కిషన్‌రెడ్డిల అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పోలీసు కన్వెన్షన్ హాలో అదివారం ఏర్పాటు చేసిన కృతజ ్ఞత సభలో అయన పాల్గొని మాటాడారు. అయుర్వేద వైద్యులకు హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో సేవలు అందించే ఒక గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. 1987లో డెయిలీ వేజేస్‌పై అయుర్వేద వైద్యుల భర్తీ జరిగితే 1999, 2006,2011లో నాలుగు సార్లు చేసిన భర్తీ ప్ర క్రియ ద్వారా మొత్తం 400 ముందికి కూడా అవకాశం రాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం కల్పించిన అవకాశం ద్వారా ఒకేసారి 1154 మందికి అవకాశ ం కలిగిందని ఇది వైద్య చరిత్రలో గొప్ప మార్పు అన్నారు. కరోనా సమయంలో ప్రపంచమంతా తలకిందులైతే అయుర్వేదం ఒక్కటే భరోసాను ఇచ్చిందన్నారు. వైద్య రంగంలో అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ అయుష్ చికిత్సల్లో కూడా అగ్రస్థానంలో ఉండాలన్నదే సిఎం అలోచన అన్నారు. హెల్త్ హబ్ హైదారాబాద్‌లో చికిత్స పొందేందుకు దేశ విదేశాల నుంచి ఇక్కడికి రోగులు వస్తుంటారని అయూష్ వైద్యం పొందేందుకు సైతం విదేశాల నుంచి ఇక్కడికి వచ్చేలా ఎదగాలన్నారు. ప్రకృతి వైద్యానికి తెలంగాణ కేరాఫ్ అడ్రస్‌గా నిలిపేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు.

సనాతన భారతీయ వైద్యాన్ని ప్రోత్సహించే ందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 834 అయూష్ డిస్పెన్సరీలు, 5 కాలేజీలు, 4 రీసెర్చ్ అసుపత్రులు ఉన్నాయన్నారు. అనంతగిరి హిల్స్‌లో 150 ఎకరాలల్లో అద్భుతమైన అయుర్వేద సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా ఏర్పాటు చేసుకున్న 21 మెడికల్ కళాశాలల్లో బీ కెటగిరి సీట్లు తెలంగాణ విద్యార్థులకే దక్కే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని త్వరలో అధికారికంగా జీవో విడుదల చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ, ఎపి విడిపోయిన సమయంలో 10 యేండ్ల పాటు ఉమ్మడి అడ్మిషన్లు అని పార్లమెంటులో చట్టం చేశారని తెలిపారు. కొత్తగా 21 మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకున్న క్రమంలో 8340 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కీలక నేతలకు అధిష్ఠానం పిలుపు

### నేడు రాహుల్‌తో పొంగులేటి, జూపల్లి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్25:** తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యనేతలు ఢిల్లీ రావాల్సిందిగా ఎఐసిసి నుంచి పిలుపు వచ్చింది. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి,ఎఐసిసి కార్యాదర్శులు రోహిత చౌదరి, మన్సూర్ అలీఖాన్,పీసీ విష్ణునాథ్‌లతో పాటు ఎంపీలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ మంత్రులు నాగం జనార్ద న్‌రెడ్డి, చిన్నారెడ్డి,షబ్బీర్ అలీ వెళ్లనున్నారు. వీరితో పాటు కేంద్ర మాజీ మంత్రులు రేణుకాచౌదరి,బలరం నాయక్,ఎఐసిసి కార్యదర్శులు శ్రీధర్‌బాబు,సంపత్‌కుమార్,ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్, పీసీసీ వర్కింగ్ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు,ఎమ్మెల్యేలు పొదెం వీరయ్య, సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తదితరులు సోమవారం రాహుల్‌గాంధీ సమావేశంలో పాల్గొనేందుకు ఎఐసిసి నుంచి ఆహ్వానం అందింది. కొందరు ఈ సాయంత్రం వెళ్లుతుండగా మరికొందరు సోమవారం ఉదయం వెళ్లనున్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎఐసిసి కార్యాలయానికి చేరుకోవాలని ఎఐసిసి స్పష్టం చేసింది. మధ్యాహ్నం 3 గంటలకు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో రాహుల్‌గాంధీ ప్రియాంక గాంధీలతో పాటు ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లు సమావేశం అవుతున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం,మహబూబ్‌నగర్ జిల్లాల ముఖ్యనాయకులతో పాటు సీనియర్ నాయకులను ఢిల్లీకి పిలిచారు. ఇందులో ఎమ్మెల్యే వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,మాజీ మంత్రి గీతారెడ్డి,సిఎల్పీ నేత భట్టి విక్రమార్కలకు ఆహ్వానం అందలేదని తెలుస్తోంది. భట్టి విక్రమార్క పాదయాత్రలో ఉండడంతో ఆయనను పిలువకపోగా మిగిలిన ఇద్దరిని ఎందుకు ఆహ్వానించలేదో తెలియడం లేదు. ఎంతో కాలంగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి జూపల్లి,పొంగులేటి చేరికతో నష్టం వాటిల్లకుండా అధిష్ఠానం జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇంకా ≫2

# చౌదరి 'ఖాతా'లో బడా బాబులు!



### డ్రగ్స్ కేసులో అనుమానితుల విచారణకు పోలీసులు సమాయత్తం
### సినీ ప్రముఖులు, క్రీడాకారులు, రాజకీయ నేతలకు తాఖీదులు
### వారిలో కొందరు డ్రగ్స్ కొన్నట్లు పోలీసుల వద్ద ఆధారాలు!

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** డ్రగ్స్ కేసులో నిందితుడుగా వున్న టాలీవుడ్ నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ చౌదరి అలియాస్ ఎస్ కెపి చౌదరి కేసులో అనుమాని తులను విచారించేందుకు పోలీసులు సమాయత్తమవుతున్నారు. ఎస్‌కెపి చౌదరి మొబైల్ డాటాలో నంబర్లు వున్న సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు క్రీడాకారుల వివ రాలను ఇప్పటికే సేకరించిన పోలీసులు ఇందులో కొందరు చౌదరి నుంచి మాదకద్రవ్యాలు కొన్నట్లు నిర్ధారించుకోవడంతో పాటు వారిపై చట్టపరమైన చర్యలకు సిద్దమవు తున్నారు. ఇదే సమయంలో వీరితో పాటు ఇంకొందరు బడా బాబులకు సైతం చౌదరి డ్రగ్స్ విక్రయించినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయని సమాచారం. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో వున్న చౌదరిని అవసరం అయితే అనుమానితులు, ఇతని నుంచి డ్రగ్స్ కొన్న వారి సమక్షంలోనే మరోదఫా విచారించాలని పోలీసులు భావిస్తున్నారు.

టాలీవుడ్ నిర్మాత ఎస్‌కెపి చౌదరి డ్రగ్స్ వ్యవహారం ముదురుతోంది. ఈ నెల 14వ తేదీన శివార్లలోని కిస్మత్‌పూర్‌లో 82.75 గ్రాముల కొకైన్‌తో కారులో వుండగా ఇతన్ని పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. దీంతో పాటు ఇతని వద్ద నుంచి రెండు లక్షల రూపాయలకు పైగా నగదు, నాలుగు సెల్‌ఫోన్లను కూడా జప్తు చేయడం వి దితమే. మొదట ఈ కేసులో ఇతరుల ప్రమేయం లేదని బుకాయించి చౌదరి ఆ తరువాత తన సెల్‌ఫోన్ మొబైల్ డాటాలో లభ్యమైన సమాచారం ఆధారంగా సినీ, రా జకీయ, క్రీడా రంగానికి చెందిన పలువురితో సంబంధం వుందని అతను పోలీసులకు నిజం చెప్పేశాడు. చౌదరి మొబైల్ డాటాలో తెలుగు, తమిళ సినీ రంగాలకు చెందిన వారితో పాటు క్రీడాకారులు, రాజకీయ ప్రముఖులు వున్నట్లు తేలింది. ఇప్పటి వరకు చౌదరి మొబైల్ డాటాలో 200 మంది వరకు పేర్లు వున్నట్లు తేలగా ఇందులో 12 మందికి ఇతను మాదకద్రవ్యాలు అమ్మినట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఈ క్రమంలోనే చౌదరిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించి మరింత సమా చారం రాబట్టి దీని ఆధారంగా చౌదరి నుంచి మాదకద్రవ్యాలను ఖరీదు చేసిన వారి జాబితాతో పాటు అతనితో సన్నిహితంగా మెలిగిన వారి చిట్టాను పోలీసులు రూపొ ందించారు. ఇదే విషయాన్ని పోలీసులు చౌదరి రిమాండు రిపోర్టు, కస్టడీ రిపోర్టులో కోర్టుకు వెల్లడించారు. దీంతో చౌదరితో సన్నిహితంగా మెలిగిన వారు, అతని నుంచి డ్రగ్స్ ఖరీదు చేసిన వారిలో గుబులు మొదలయ్యింది. ఈ నేపథ్యంలో చౌదరితో సన్నిహితంగా వున్న వారు ఈ వ్యవహారంలో తమకు ఎలాంటి సంబంధం లేదని శనివారం నుంచి మీడియాతో మాట్లాడడం ప్రారంభించారు. బిగ్‌బాస్ కంటెస్టెంట్ అషురెడ్డి, సినీ రంగానికి చెందిన సుశాంత్ రెడ్డి, సీనీ నటి సురేఖ వాణి సహా మరికొందరు శనివారం దీనిపై స్పందిస్తూ చౌదరి తమకు స్నేహితుడు మాత్రమేనని, అంతకు మించి ఎలాంటి సంబంధాలు లేదని తెలిపారు. తాము ఏనాడు ఎవరి వద్ద నుంచి డ్రగ్స్ ఖరీదు చేయలేదని, అవసరం అయితే ≫2



## ఐటి దాడుల వల్లే కెటిఆర్ ఢిల్లీ యాత్ర

### పిసిసి అధ్యక్షుడు రేవంత్

**హైదరాబాద్, జూన్ 25 ప్రభాతవార్త:** ఐటి దాడుల్లో పట్టుకున్న ఆస్తులను విడిపించుకోవడానికి సిఎం కెసిఆర్ మోడికి లొంగిపోయారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. పురపాలక, ఐటిశాఖ మంత్రి కె.తారకరమారావు ఢిల్లీ టూర్‌పై రేవంత్‌రెడ్డి స్పందించారు. సిఎం కెసిఆర్ కుర్చీ కదులుతుందనే కెటిఆర్ ఢిల్లీలో గల్లీగల్లీ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. మంత్రి కెటిఆర్ పర్యటన కంటోన్మెంట్ రహదారుల కోసమే, మెట్రోరైలు కోసమే, రాష్ట్ర ప్రయోజనాలు కోసమే కాదన్నారు. కల్వకుంట్ల కుటుంబ సభ్యుల కంపెనీలపై ఐటి దాడుల నేపథ్యంలో కెటిఆర్ ఢిల్లీ టూర్ అన్నారు. ఐటి దాడుల్లో చాలా రహస్య ≫2



ఈజిప్టు కైరో శివారులోని అతిపెద్ద గిజా పిరమిడ్‌ను ఆదివారం సందర్శించిన ప్రధాని మోడీ

## ప్రధాని మోడీకి 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'

>> పురస్కారంగా భారత విదేశాంగశాఖ ప్రకటించింది. పూర్తి స్వచ్ఛమైన బంగారంతో రూపొందించిన ఈ త్రిభుజాకారంలోని ఈజిప్టు సాంప్రదాయ స్వర్ణ చిహ్నాలు ఉంటాయి. విలువైన రత్నమాణిక్యాలను వీటిలో పొదిగారు. మెడలో దండలా వేసే ఈ పురస్కారం ఈజిప్టులో అత్యున్నత పురస్కారంగా భావిస్తారు. గడచిన తొమ్మిదేళ్లలో ప్రధాని పపువాన్యూగునియాలో అత్యున్నతపురస్కారం ఆర్డర్‌ఆఫ్ లోగోహు, పలావుకు చెందిన ఎబాకల్ అవార్డు, భూటాన్‌లోని డ్రక్ గ్యాల్పో,ఫిజి అత్యున్నత పురస్కారంలను పొందారు. అమెరికా ప్రభుత్వం లెజియన్ ఆఫ్ మెరిట్ అందించింది. బెహ్రెయిన్‌రాజు ఆర్డర్ ఆఫ్ రినైస్సెన్స్, మాల్దీవులకు చెందిన రూల్‌ఆఫ్ నిషాన్ ఇజుద్దీన్, రష్యాలో సెయింట్ ఆంద్రూ అవార్డును పొందారు.

# నేడు మహారాష్ట్రకు సిఎం కెసిఆర్

### 2 రోజులు అక్కడే, విఠలేశ్వరుడిని దర్శించుకోనున్న సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్25:** బిఆర్‌ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈనెల 26,27 తేదీల్లో మహారాష్ట్రలో పర్యటించనున్నారు. పండరీపూర్,తుల్జాపూర్‌లో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం షోలాపూర్‌లో నిర్వహించే పార్టీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. సిఎం కెసిఆర్ వెంట మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు భారీ కాన్వాయ్‌గా తరలి వెళ్లనున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు రోడ్డు మార్గాన మహారాష్ట్రకు సిఎం బయలుదేరి వెళ్లనున్నారు. ఈ మేరకు ఉదయం 7 గంటల వరకు నేతలంతా ప్రగతి భవన్‌కు చేరుకుంటారు. అక్కడే బ్రేక్‌ఫాస్ట్ చేసి సిఎం వెంట బయల్దేరి వెళ్తారు. సాయంత్రానికి సోలాపూర్ చేరుకుని.... రాత్రి అక్కడే బస చేస్తారు. ఈ సందర్భంగా సోలాపూర్‌లోని పలువురు మహారాష్ట్ర నేతలు,తెలంగాణ నుంచి వలస వెళ్లిన చేనేత కార్మికుల కుటుంబాలు సిఎం కెసిఆర్‌ను కలిసే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సోలాపూర్ జిల్లా ప్రముఖ నాయకుడు భగీరథ్ బాల్కే సహా పలువురు నేతలు సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరనున్నారు. మంగళవారం(ఈనెల 27న) ఉదయం సోలాపూర్ జిల్లాలో పండరిపూర్‌కు చేరుకొని అక్కడి విఠోభారుక్మిణి మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం అక్కడి నుంచి హైదరాబాద్ తిరిగి ప్రయాణం కానున్నారు. హైదరాబాద్ వస్తున్న క్రమంలో దారాశివ్ జిల్లాలోని శక్తిపీఠమైన తుల్జాభవానీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం హైదరాబాద్‌కు అదే రోడ్డు మార్గాన చేరకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# జైలుకు పంపుతాం

>> వస్తే ధరణి పోర్టల్‌ను ఎత్తేస్తామన్నారు. మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, తెలంగాణ వికాసానికి మోడీ ఎంతో కృషి చేశారన్నారు. మోడీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు, రైతులు, యువకులు, పేదల బతుకుల్లో వెలుగు నింపడానికి కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.

మోడీ నేతృత్వంలో సుపరిపాలన, తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నదన్నారు. ప్రధాన్‌మంత్రి ఆవాస్ యోజనా కింద దేశంలో 80కోట్ల మందికి 5కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. యూరప్ దేశం జనాభా కంటే ఇది ఎక్కువ మందికి పంపిణీ చేస్తున్నట్లని పేర్కొన్నారు. మోడీ పాలన రాకముందు పేదరికం 22శాతం ఉంటే తొమ్మిదేండ్లలో 10శాతం తగ్గించారని చెప్పారు. అత్యంత పేదరికం ఉన్నవారు కేవలం ఒక్కశాతం మాత్రమే ఉన్నారన్నారు. పేదలపై అంకితభావంతో వారి అభ్యున్నతికి పాటుపడుతూ దేశంలో 4కోట్ల మందికి పక్కా ఇల్లు నిర్మించడం జరిగిందని, తెలంగాణకు కేంద్రం 2లక్షల 50వేలు ఇండ్లు కేటాయిస్తే కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో అవినీతికి పాల్పడుతుందన్నారు. పేదరికం నియంత్రణకు మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలంగాణలో కమలం వికసిస్తేనే పేదల బతుకులు బాగుపడుతాయని చెప్పారు. మహిళల ఆత్మగౌరవ నిలయాలు మరుగుదొడ్ల నిర్మాణాలు దేశంలో 11కోట్ల మందికి నిర్మిస్తే, తెలంగాణలో 21లక్షల కుటుంబాలకు మరుగుదొడ్డి వసతి కల్పించామని, వందశాతం ఓడీఎఫ్ ప్రకటించామన్నారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల కింద 9కోట్ల సిలిండర్లు అందజేశామన్నారు. ఆయుష్మాన్ భారత్ 50కోట్ల మందికి 5లక్షల ఉచిత ఆరోగ్య చికిత్స అందిస్తున్నామన్నారు. రెండేండ్లలో కరోనా తర్వాత, ఉక్రెయిన్ - రష్యా యుద్ధం గడ్డుకాలం తర్వాత కూడా భారత ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన ఘనత మోడీది అన్నారు. గతంలో ప్రపంచంలో ఆర్థికంగా 10వస్థానంలో ఉన్న భారతదేశం నేడు 5వ స్థానాని వచ్చిందంటే దాని వెనకాల మోడీ కృషి ఎంతోఉందన్నారు. మెడీ పాలనకు ముందు 92శాతం దేశంలో మొబైల్స్ దిగుమతి చేసుకునే వారని, నేడు 97శాతం మొబైల్ ఫోన్లు భారతదేశంలో ఉత్పత్తి అవుతున్నాయన్నారు. దేశంలో ఎలక్ట్రికల్ వస్తువుల ఉత్పత్తి 500శాతం పెరిగిందన్నారు. ఆటోమొబైల్ ఇండస్ట్రీ 3వ స్థానంలో ఉందని, బొగ్గు ఎగుమతిలో ముందంజ ఉందని, విదేశాలకు వెళ్తే మోడీని మా హీరో, రీఫార్మర్ అంటూ కొనియాడుతుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం మోదీని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. కులం పేరుతో దూషిస్తూ, చాయ్‌వాలా అంటూ విమర్శిస్తున్నారని చెప్పారు. శివుడు విషాన్ని మింగినట్లు విమర్శలు మింగుతూ రాజీ పడకుండా దేశాన్ని ముందుకు తీసుకుపోతున్న గొప్ప నాయకుడు మోడీ అని కొనియాడారు. కొన్ని దశాబ్దాల తర్వాత దేశ ప్రధాని స్థానంలో మోడీ ఈజిప్టుకు వెళ్తే అక్కడ కూడా ఘనస్వాగతం పలికారని భారతీయుడిగా గర్వపడుతున్నామన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అత్యంత సుందరంగా రూ.740 కోట్లతో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. తెలంగాణకు రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఇచ్చారని, 2500 కిలోమీటర్ల నేషనల్ హైవే, హైదరాబాద్ - నల్గొండ ఇండస్ట్రీయల్ కారిడార్, హైదరాబాద్ -వరంగల్ ఇండస్ట్రీయల్ కారిడార్, మెగా టెక్స్‌టైల్ పార్క్, తెలంగాణలో రూ.1010 కోట్ల రైల్వే లైన్, రామప్పకు యూనెస్కో గుర్తింపు ఇవన్నీ మోడీ వల్లే సాధ్యమయ్యాయన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన కావాలంటే బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని, అవినీతి పాలన పోవాలంటే, రైతుల ఆత్మహత్యలు పోవాలంటే, యువకులు బాగుపడాలంటే కమలం వికసించాలని పిలుపునిచ్చారు. అంతకముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడారు. సమావేశంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, మహేంద్రనాథ్‌పాండే, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, మాజీ ఎంపీలు జితేందర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఫాక్స్‌కాన్ నిర్మాణం

>> మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ట్విట్టర్ వేదికగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్ నిర్మాణానికి నాంది పలుకుతూ నెల రోజుల క్రితమే భూమిపూజ జరిగింది. ప్రాజెక్టు శరవేగంగా అభివృద్ధి చెందడాన్ని అభినందించిన మంత్రి, సైట్‌లో జరుగుతున్న పనులను వివరిస్తూ ట్విట్టర్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. కేవలం ఒక నెల క్రితం భూమి పూజ చేసిన ఫాక్స్‌కాన్ ప్లాంట్ నిర్మాణ పనులు ఇప్పుడు ఈ దశలో ఉన్నాయని అంటూ వీడియో ద్వారా తెలిపారు. ఫాక్స్‌కాన్ చైర్మన్ మిస్టర్ యంగ్ లియు సూచించిన తెలంగాణ స్పీడ్ అన్న మాటలను వారి బృందం బాగా అవలంభిస్తోదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఫాక్స్‌కాన్ బృందం అసాధారణ పనితీరును కనబరుస్తోందన్నారు. తక్కువ సమయంలో అభివృద్ధి చెందుతున్న ఫాక్స్‌కాన్ ప్లాంట్‌పై కెటిఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశంసించారు. కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ సంస్థ ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. రూ.1655 కోట్ల పెట్టుబడితో ఈ సంస్థను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం 196 ఎకరాల భూమిని కేటాయించింది.

# చౌదరి 'ఖాతా'లో బడా బాబులు!

>> పోలీసుల విచారణకు సహకరిస్తామని, డ్రగ్స్ పరీక్షకు కూడా సిద్ధమని వెల్లడించారు. చౌదరి మొబైల్ డాటాలో వున్న వీరిని పోలీసులు విచారించేందుకు రెడీ అవుతున్నారు. చౌదరితో వీరికున్న సంబంధాలు ఏమిటీ...? ఎప్పటి నుంచి వున్నాయి...? ఇందులో డ్రగ్స్ వ్యవహారాల మాట ఏమిటీ...? అనే అంశాలపై వీరిని పోలీసులు ప్రశ్నించే వీలుంది. ఇక వీరందరి విషయం ఇలావుంటే అంతర్జాతీయ బ్యాట్మింటన్ క్రీడాకారిణి సిక్కిరెడ్డి ఉదంతం మరోలా వుంది. 2011లో సిక్కిరెడ్డి కుటుంబం అత్తాపూర్‌లో వుండగా ఆ సమయంలో చౌదరితో కొంత పరిచయం వుండేది. ఈ పరిచయం ఆధారంగానే సిక్కిరెడ్డి ప్లాట్‌ను చౌద రి నాలుగు రోజుల పాటు వాడుకుని, ఇందులో కొందరు బడాబాబులకు డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించడంతో సిక్కిరెడ్డి కుటుంబం ఇబ్బందులో పడింది. దీని పై సిక్కిరెడ్డి భర్త సుమిత్ మాట్లాడుతూ తమతో వున్న పరిచయం కారణంగానే తమ ప్లాట్‌ను నాలు గు రోజుల కోసం చౌదరికి ఇచ్చామని, ఈ సందర్భంగా అక్కడ ఏం జరిగిందనేది తమకు తెలియదని వెల్లడించారు. తమ ప్లాట్‌లో చౌదరి ఏ పార్టీ ఇచ్చాడనేది కూడా త మకు తెలియదని, ఆ పార్టీకి తమ కుటుంబం నుంచి ఎవరూ వెళ్ల లేదని ఆయన తెలిపారు. ఇదే విషయాన్ని సిక్కిరెడ్డి తల్లి మాధవి కూడా వెల్లడించారు. చౌదరితో తమకు పరిచయం మాత్రమే వుందని, అతను వ్యక్తిగతంగా ఏం చేస్తా డనేది తమకు తెలియదని ఆమె పేర్కొన్నారు. అయితే చౌదరితో వున్న పరిచయాలు, అతనికి ప్లాట్ నాలుగు రోజుల పాటు ఇచ్చి విషయం గురించి సిక్కిరెడ్డి కుటుం బాన్ని కూడా పోలీసులు విచారించే వీలుంది. మరోవైపు ఆదివారం నాడు మరో టాలీవుడ్ నటీ జ్యోతి చౌదరి వ్యవహారంపై స్పందించారు. చౌదరితో తనకు సినీ రం గానికి సంబంధించిన పరిచయం వుందని, అతను ఏం చేస్తాడనేది తెలియదని పేర్కొన్నారు. అతను జరిపే డ్రగ్స్ లావాదేవీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఈ విషయంలో తనను అనవసరంగా లాగవద్దని ఆమె కోరారు. ఇది తన కుటుంబానికి కూడా ఇబ్బందికరంగా వుందని, అవసరం అయితే పోలీసుల విచారణకు సహకరి స్తానని ఆమె తెలిపారు. జ్యోతితో పాటు మరో నటి సురే ఖా వాణి ఆదివారం నాడు మరోమారు స్పందించారు. చౌదరికి తనకు ఎలాంటి సంబంధం లేదని, ఫోటోలు వ్యక్తిగతమని ఆమె తెలిపారు. ఈ విషయంలో తన కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయవద్దని ఆమె కోరారు.

**పోలీసుల చేతికి చౌదరి నుంచి డ్రగ్స్ కొన్నవారి చిట్టా**

ఇదిలావుండగా చౌదరి డ్రగ్స్ వ్యవహారంలో పోలీసులకు తిరుగులేని ఆధారాలు లభించాయని సమాచారం. చౌదరి మొబైల్ డాటాలో అనేక మంది పేర్లు వున్నా ఇందులో కొందరు రెగ్యులర్‌గా ఇతని కస్టమర్లుగా వుంటూ కొకైన్ సహా ఇతర మాదకద్రవ్యాలను ఖరీదు చేసేవారని పోలీసులకు ఆధారాలు లభించాయని సమాచారం.కస్టడీ విచారణలో ఈవిషయాలన్నీ చౌదరి పోలీసులకు పూసగుచ్చినట్లు వివరించాడని సమాచా రం. దీంతో చౌదరి నుంచి మాదకద్రవ్యాలు కొన్న బడాబాబులు, సినీ ప్ర ముఖుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. వీరిని వరుసగా విచారించేందుకు పోలీసులు సమాయత్తమవుతున్నారు. వీరిలో పలువురిని పోలీసులు మాదకద్రవ్యాల కేసు లో అరెస్టు చేసే వీలుంది. దీంతో చౌదరి డ్రగ్స్ వ్యవహారం మరిన్ని మలుపులు తిరిగే వీలుంది.



ఆదివారం గురుగ్రామ్‌లో కురిసిన భారీ వర్షాలకు చెరువును తలపిస్తున్న రోడ్లు

# ముంచెత్తిన వరదలు

>> చేసినట్లు తెలిపారు. హరిద్వార్‌కు 78 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. డెహ్రాడూన్‌కు 33.2 ఉత్తరాకాశీకి 27.7 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణశాఖప్రకటించింది. అలాగే ఈదురుగాలులు కూడా 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీస్తున్నట్లు తేలింది. డెహ్రాడూన్, ఉత్తరకాశీ, నైనిటాల్, తేహ్రి, బాగేశ్వర్, పితోర్‌ఘర్‌ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసినట్లు తేలింది.

**ఒకేసారి ఢిల్లీముంబయిల్లో నైరుతి పలకరింపు**

కొంత ఆలస్యం అయినప్పటికీ రుతుపవనాలు దేశమంతటా క్రమేపీ విస్తరిస్తున్నాయి. దేశరాజధాని ఢిల్లీ, ఆర్థికరాజధాని ముంబయిలో ముందురోజు రాత్రినుంచి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఈ రెండునగరాలను రుతుపవనాలు ఏకకాలంలో తాకడం అరుదుగా జరుగుతుంది. షెడ్యూలుకంటే రెండురోజులముందు ఢిల్లీని రెండువారాల ఆలశ్యంగా ముంబయిని నైరుతి రుతుపవనాలు తాకాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ఆరుదశాబ్దాల కిందట ఇలా జరిగిందని, చివరిసారిగా 1961 జూన్ 21న ఢిల్లీ, ముంబయి నగరాల్లో ఒకేరోజు రుతుపవనాలు ప్రవేశించాయని వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు చురుకుగా ఉనానయని, ముంబయి సహా మహారాష్ట్ర మొత్తం విస్తరించాయి. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీతోపాటు హరియానా, గుజరాత్; రాజస్థాన్, పంజాబ్, జమ్ములోని కొన్ని ముఖ్యప్రాంతాలకు నైరుతి విస్తరించింది. వచ్చేరెండురోజుల్లో మరింత ముందుకు కదిలి మిగిలినప్రాంతాలకు చేరతాయని ఐఎండి డైరెక్టర్ మృత్యుంజయ మహాపాత్ర అన్నారు.

ఢిల్లీపరిసర ప్రాంతాల్లో ఎండవేడిమినుంచి వర్షం ఉపశమనం కలిగించినప్పటికీ గురుగ్రామ్‌లోని పలు ప్రాంతాల్లోవర్షం నీరునిలిచిపోయింది. గడచిన 24 గంటల్లో ముంబయి, చుట్టుపక్కల ఏకధాటిగా కురిసిన వర్షాలకు పలుప్రాంతాల్లో వర్షపునీటిలో చికుకకున్నాయి. రహదారులపైకి నీరుచేరడంతోట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

సోమవారం ఉదయం వరకూ భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ఐఎండి అంచనావేసింది. భారీ వర్షాలకు అంధేరి, మలద్, దాషిర్‌ప్రాంతాలు ముంపుబారినపడ్డాయి. వీటికి సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహారాష్ట్రలోని రాయ్‌గడ్, రత్నగిరి జిల్లాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. అలాగే పాల్‌ఘర్, ముంబయి, థానే సింధుదుర్గ్‌లకు ఎల్లో అలర్ట్‌ప్రకటించింది.

# నేటి నుంచి 'రైతుబంధు'

>> ఎకరాలకు పెట్టుబడి సాయాన్ని అందిస్తామని తెలిపారు. గతంలో కన్నా ఈ సారి 300 కోట్ల రూపాయలు అదనంగా రైతుల ఖాతాలో జమ అవుతాయన్నారు. అన్నదాతలకు పెట్టుబడి సాయంగా ఏటా ఎకరానికి రూ.10వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. ఇప్పటి వరకు పది విడతల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. ఈ 11వ విడతతో రైతు బంధు కింద మొత్తం 72,910 కోట్ల రూపాయలుకు చేరుతుందని మంత్రి పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని చెప్పారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:25/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 766622
2nd Prize Rs.7000/- 44631
3rd Prize Rs.3500/-
07102 14707 21545 34729 44789
46339 53571 64348 80141 80830
4th Prize Rs.200/-
0021 2336 2384 3086 3338 4889 6393
7174 7614 8087
5th Prize Rs.100/-
1246 1501 2212 3452 3805 4676 5657
5962 7859 9466
6th Prize Rs.50/-
0074 1520 3557 4476 5470 7160 9059
0086 1824 3583 4619 5761 7586 9090
0132 1903 3657 4684 5819 7672 9139
0186 2428 3733 4720 5966 7677 9293
0249 2594 3762 4741 6267 7732 9392
0310 2689 3973 4753 6348 7899 9421
0470 2699 4002 4784 6374 7931 9463
0505 2723 4024 4790 6424 7951 9624
0595 2771 4034 4847 6585 8082 9636
0756 2898 4071 4915 6619 8106 9869
0955 2951 4147 5166 6663 8320
1186 2967 4152 5255 6715 8545
1276 3031 4168 5375 6748 8681
1448 3413 4239 5403 6787 8776
1473 3421 4436 5464 7061 8847

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 835689
2nd Prize Rs.7000/- 18010
3rd Prize Rs.3500/-
09666 15107 20354 23340 39875
48405 72355 74915 80729 95328
4th Prize Rs.200/-
0006 0898 2187 2253 2397 6746 8073
9175 9286 9343
5th Prize Rs.100/-
0030 2763 2911 5431 6089 6311 6933
7352 7603 8833
6th Prize Rs.50/-
0019 2188 3685 5087 6142 7169 8502
0049 2207 3821 5247 6253 7229 8549
0080 2214 3905 5364 6417 7366 8557
0088 2233 4090 5370 6444 7379 8623
0184 2514 4140 5373 6507 7495 8940
0324 2585 4206 5392 6747 7690 9276
0537 2611 4337 5521 6761 7751 9294
0552 2941 4372 5534 6792 7916 9407
0738 2984 4460 5560 6822 7928 9648
0819 3055 4568 5600 6865 8055 9814
1071 3070 4634 5720 6907 8061
1269 3277 4655 5763 6921 8257
1562 3408 4852 5832 6939 8259
1977 3644 5032 5870 6969 8416
2040 3650 5037 5963 6973 8429

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:25/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 349826
2nd Prize Rs.7000/- 77689
3rd Prize Rs.3500/-
06861 12318 12739 36786 37932
37974 44085 69391 72749 99202
4th Prize Rs.200/-
0480 0675 0845 0940 1301 2193 6210
6729 9754 9910
5th Prize Rs.100/-
0570 0891 1854 3064 3136 3535 4158
6665 8235 9144
6th Prize Rs.50/-
0173 1455 2790 5029 6526 7942 9290
0340 1493 2891 5077 6539 8163 9307
0469 1508 3027 5208 6577 8239 9331
0583 1546 3100 5211 6696 8373 9360
0648 1691 3213 5341 6761 8729 9407
0752 1705 3325 5610 6869 8785 9515
0832 2049 3377 5641 7017 8790 9748
0859 2260 3737 5732 7199 8869 9871
0877 2344 3747 5756 7329 8899 9888
0922 2435 3919 5887 7401 8926 9940
1015 2489 4338 5893 7425 8953
1108 2576 4419 5911 7529 8979
1170 2588 4496 5997 7609 8996
1290 2590 4618 6174 7839 9083
1432 2662 5007 6403 7890 9172

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 764138
2nd Prize Rs.7000/- 28009
3rd Prize Rs.3500/-
12571 59419 61976 65945 76408
79674 80937 84123 86727 97764
4th Prize Rs.200/-
1612 1798 1899 2449 3768 4889 4940
5829 8438 9466
5th Prize Rs.100/-
0407 1674 1729 4045 4174 5488 7401
8874 9384 9912
6th Prize Rs.50/-
0091 1412 2872 4042 5715 6642 7910
0159 1454 2913 4266 5723 6668 8228
0216 1501 3050 4304 5738 6733 8269
0448 1536 3142 4405 5759 6737 8272
0491 1588 3315 4409 5865 6767 8293
0533 1594 3323 4433 5910 6797 8341
0546 1775 3429 4484 5931 7060 8918
0734 2043 3434 4676 5966 7087 9191
0783 2117 3490 4692 6060 7152 9788
0852 2125 3504 4993 6260 7581 9990
0855 2191 3618 5025 6456 7589
0979 2245 3776 5244 6471 7597
1179 2291 3778 5465 6497 7610
1237 2486 3818 5533 6551 7798
1287 2626 3819 5604 6552 7883

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:25/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 228597
2nd Prize Rs.7000/- 49847
3rd Prize Rs.3500/-
02931 04888 12104 13793 36793
60972 69149 83473 91972 93687
4th Prize Rs.200/-
0616 3583 4667 5066 5141 5771 8132
8182 8340 9252
5th Prize Rs.100/-
0643 1197 2433 4887 5094 6211 7230
7873 9815 9830
6th Prize Rs.50/-
0022 2169 4585 5898 7375 8321 9335
0377 2467 4611 5913 7490 8387 9536
0437 2981 4779 5961 7562 8494 9538
0559 3009 4874 6047 7616 8714 9627
0805 3021 4904 6175 7630 8738 9702
0951 3169 4954 6342 7640 8760 9774
1074 3233 5084 6406 7912 8785 9802
1202 3291 5303 6431 7979 8871 9817
1517 3434 5415 6710 8048 8986 9864
1730 3790 5472 7013 8058 9021 9924
1919 3946 5503 7060 8060 9026
1922 4244 5687 7208 8096 9139
1942 4332 5698 7217 8162 9185
2107 4408 5748 7310 8190 9223
2164 4476 5883 7363 8303 9303

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 173245
2nd Prize Rs.7000/- 86567
3rd Prize Rs.3500/-
04244 18068 22042 28338 29931
37255 40357 43856 55595 98202
4th Prize Rs.200/-
0010 2925 3128 4373 4579 5763 6030
6762 7717 9320
5th Prize Rs.100/-
1306 1339 1541 2327 3260 3825 4050
4067 5888 6106
6th Prize Rs.50/-
0026 1758 3058 5356 6754 8499 9367
0060 1824 3141 5373 6863 8533 9389
0138 1882 3234 5599 6989 8573 9419
0201 1967 3357 5692 7005 8617 9468
0413 1989 3480 5786 7303 8628 9489
0484 2084 3505 5801 7478 8640 9568
0555 2262 3774 5816 7709 8739 9590
0602 2359 3932 5827 7770 8877 9662
0985 2391 4398 5887 7860 8894 9681
1078 2483 4411 5962 7916 9004 9876
1103 2563 4444 6057 7936 9115
1396 2634 4967 6327 7991 9173
1438 2759 5095 6404 8110 9240
1524 2867 5240 6503 8145 9316
1581 2910 5327 6607 8478 9358

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:25/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 563309
2nd Prize Rs.7000/- 64622
3rd Prize Rs.3500/-
01196 06161 13817 26782 45745
47841 50851 54601 64433 74662
4th Prize Rs.200/-
1933 2458 3170 3354 3823 4686 5235
6833 7155 7279
5th Prize Rs.100/-
1982 3246 3995 4823 5711 6958 7115
7294 8800 9041
6th Prize Rs.50/-
0000 1431 2976 3868 5431 7453 9053
0003 1676 3023 3875 5504 7566 9415
0004 1784 3138 4123 5550 7761 9532
0102 1817 3150 4288 5632 7771 9643
0184 1859 3176 4353 5766 7983 9655
0217 1871 3240 4478 5790 8350 9689
0390 1941 3242 4624 5923 8365 9745
0545 2100 3360 4658 6140 8379 9803
0572 2253 3424 4878 6251 8518 9856
0658 2260 3535 5049 6331 8595 9967
0666 2522 3567 5103 6643 8681
0869 2635 3607 5196 6817 8718
1025 2810 3674 5260 6822 8725
1222 2861 3737 5262 7120 8782
1256 2876 3866 5372 7133 9036

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 396746
2nd Prize Rs.7000/- 38063
3rd Prize Rs.3500/-
03844 17158 21522 42315 62795
83158 83573 86520 90678 93352
4th Prize Rs.200/-
1367 2558 3234 3244 4317 5492 6179
6344 7146 8536
5th Prize Rs.100/-
0082 1967 2717 3333 3774 4938 6245
8266 8436 9772
6th Prize Rs.50/-
0065 1443 2367 4777 6153 8043 9288
0190 1581 2427 4812 6263 8097 9381
0368 1607 2503 4816 6633 8212 9435
0385 1703 2713 4897 6979 8228 9440
0595 1716 2760 4939 7249 8390 9571
0656 1834 2844 5010 7338 8427 9599
0679 1979 2872 5123 7405 8484 9668
0827 2023 2939 5146 7410 8687 9787
0973 2071 2948 5242 7500 8696 9844
1036 2174 3181 5355 7706 8834 9990
1196 2221 3512 5597 7716 8890
1236 2273 3674 5640 7813 8910
1341 2294 3936 5652 7835 9170
1369 2316 4103 5833 7917 9196
1416 2341 4267 5918 7934 9254

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:25/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 763635
2nd Prize Rs.7000/- 57824
3rd Prize Rs.3500/-
26763 30328 32786 33484 46891
53832 69288 81757 88366 91342
4th Prize Rs.200/-
0262 0964 1635 2309 3454 5728 5898
6387 8950 9698
5th Prize Rs.100/-
0427 0568 2682 2911 4035 4420 4779
7383 8012 8062
6th Prize Rs.50/-
0088 1849 3190 5072 6031 7664 9322
0227 1993 3267 5112 6114 7690 9333
0332 2003 3455 5113 6146 7905 9451
0403 2135 3557 5232 6209 7916 9467
0713 2198 3739 5249 6241 8045 9637
0785 2270 3826 5260 6279 8135 9679
0792 2452 4037 5310 6370 8226 9728
0861 2503 4041 5479 6425 8593 9788
0889 2611 4132 5569 6786 8647 9813
1280 2708 4705 5587 6842 8686 9932
1320 2851 4714 5710 6908 9031
1400 2941 4774 5786 7029 9109
1482 3101 4785 5830 7087 9129
1611 3132 4809 5980 7553 9178
1748 3151 4820 5995 7614 9294

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 135333
2nd Prize Rs.7000/- 72501
3rd Prize Rs.3500/-
26513 28890 36784 50408 50507
76984 84727 94367 94959 95826
4th Prize Rs.200/-
0018 0509 1952 2228 2257 4314 5219
6613 7299 8413
5th Prize Rs.100/-
0390 1205 1287 7533 8363 8639 9087
9283 9678 9930
6th Prize Rs.50/-
0048 2644 3634 5302 6636 7902 9258
0251 2669 3728 5334 7032 7906 9340
0563 2756 3839 5335 7241 7923 9372
0574 2757 4155 5427 7355 8165 9431
0577 2792 4329 5625 7399 8189 9481
0684 2809 4476 5701 7432 8258 9498
0792 2841 4487 5744 7498 8637 9584
0901 2853 4521 5857 7611 8656 9737
0960 2982 4683 5886 7637 8717 9955
0981 3110 4789 5970 7660 8808 9966
1314 3375 4815 5995 7809 8858
1344 3467 5030 6029 7832 9063
1448 3485 5041 6099 7833 9156
1499 3526 5234 6392 7859 9178
2125 3543 5292 6565 7882 9181

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:25/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 262541
2nd Prize Rs.7000/- 84321
3rd Prize Rs.3500/-
16815 27314 38662 49413 49940
51733 62212 73161 84802 95366
4th Prize Rs.200/-
1773 3130 3162 3224 3428 3898 6055
9011 9616 9898
5th Prize Rs.100/-
1468 2408 3575 3677 4455 5479 6257
7671 8272 9623
6th Prize Rs.50/-
0054 1416 3026 4778 6608 7685 9226
0177 1435 3123 4846 6610 7694 9262
0212 1517 3142 4913 6638 7781 9269
0378 1542 3265 4930 6659 8130 9322
0530 1567 3267 4958 6717 8157 9480
0558 1734 3302 5054 6728 8183 9547
0585 1849 3361 5230 6851 8263 9663
0690 1916 3463 5308 7107 8429 9824
0823 1928 4049 5620 7129 8491 9871
0833 1979 4199 5866 7139 8638 9941
0941 2226 4272 5923 7192 8839
0960 2375 4487 6140 7290 8878
1103 2380 4620 6270 7372 9004
1332 2721 4643 6452 7505 9121
1333 2799 4665 6515 7563 9167

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 948977
2nd Prize Rs.7000/- 83217
3rd Prize Rs.3500/-
15278 26822 37612 48223 59312
59992 61805 72597 83738 94705
4th Prize Rs.200/-
1514 2468 3752 4718 5344 5601 5913
5956 7274 8549
5th Prize Rs.100/-
0289 0827 1163 3167 3820 5743 8194
8469 9121 9573
6th Prize Rs.50/-
0217 1599 3238 4894 6610 7633 8875
0362 1862 3328 4922 6733 7705 9061
0471 1956 3551 4927 6752 7822 9305
0500 2301 3661 4998 6789 7831 9394
0642 2469 3851 5102 6965 7957 9656
0707 2571 3873 5232 7044 7959 9806
0734 2625 3883 5681 7100 8147 9881
0967 2630 3982 5800 7187 8165 9892
0969 2672 4149 5834 7371 8234 9967
1069 2677 4264 5863 7383 8324 9993
1275 2704 4282 5926 7400 8391
1349 2714 4348 6063 7484 8612
1389 2844 4498 6335 7485 8683
1433 2976 4516 6405 7529 8698
1452 3091 4824 6429 7623 8744

## వారం - వర్జ్యం

**26-6-2023 సోమవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
అష్టమి రా.09-32; ఉత్తర ఉ.09-27
వర్జ్యం సా.06-24 ల 08-06
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ధన ప్రాప్తి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** మనస్పర్థలకు ఆస్కారం. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు లాభదాయకం.కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** ప్రయాణం లాభిస్తుంది. ఉద్యోగులకు పనిఒత్తిడి ఉంటుంది.

**కన్య:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్యం కుదుట పడుతుంది. శ్రమ అధికం.

**తుల:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు.

**మకరం:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. అధిక రుణాలు చేస్తారు.

**కుంభం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** రుణాలు లభిస్తాయి. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కాంగ్రెస్ కీలక నేతలకు అధిష్ఠానం పిలుపు

>> బిఆర్‌ఎస్,బిజెపి నుంచి మరికొంత మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరడానికి ఆసక్తిగా ఉన్నారని సమాచారం. జూలై 2న ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించి... రాహుల్‌గాంధీ సమక్షంలో పొంగులేటిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించనుంది. ఇప్పటికే సభా వేదికను సిద్ధం చేస్తున్నారు. ఇందుకు తగిన భారీ జన సమీకరణ.... నియోజకవర్గాల వారీగా సన్నాహాలను చేస్తున్నారు. ఆ తర్వాత మహబూబ్‌నగర్‌లో సభ నిర్వహించి... జూపల్లిని కూడా పార్టీలోకి ఆహ్వానించనున్నారు.

## ఐటి దాడుల వల్లే కెటిఆర్ ఢిల్లీ యాత్ర

>> ఆస్తుల వివరాలు దొరికాయన్నారు. పత్రికల్లో, మీడియాలో రాకుండా కెటిఆర్ మేనేజ్ చేశారన్నారు. ఐటి దాడుల్లో పట్టుకున్న ఆస్తులను విడిపించుకోవడానికి కెటిఆర్ మోడికి లొంగిపోయారన్నారు. ఢిల్లీ చుట్టూ ఎన్ని ప్రదక్షిణలు చేసినా తెలంగాణ గల్లీల్లో కెసిఆర్‌ను ఎవరూ నమ్మరు అన్నారు. పదేళ్లు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారు. 100 కోట్ల లిక్కర్ స్కాంలో క్రేజీవాల్‌పై విచారణ జరిపిస్తున్న మోడి, లక్ష కోట్లు దోచుకున్న కెసిఆర్‌ను ఎందుకు విచారణ చేయడంలేదన్నారు. శనివారం వెళ్లి నడ్డాను, అమిత్‌షాను కలిసి వచ్చిన బిజెపి నాయకుల ఇంకా భ్రమలు పెట్టుకోవద్దన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌ది మీరు అనుకుంటే తెగిపోయే బంధం కాదన్నారు. బిఆర్‌ఎస్, బిజెపిది ఫెవికాల్ బంధం అన్నారు. మీరు ఎంత కంఠశోష పెట్టుకున్న మీ మాట ఎవరూ వినరు అన్నారు. తెలంగాణకు పట్టిన చీడ వదలాలంటే ఏకైన ప్రత్యామ్యాయం కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ వేదికగానే కెసిఆర్ పాలన నుంచి తెలంగాణకు విముక్తి అన్నారు. మీరు ఢిల్లీలో ఎన్ని ప్రదక్షిణలు చేసినా మీరు జవాబురాదన్నారు. తెలంగాణ గల్లీల్లో పర్యటించి కెసిఆర్ పాలన నుంచి తెలంగాణ విముక్తి కల్పిద్దాం. మీరందరూ కూడా కలిసిరండి అన్నారు. మీ ఢిల్లీ బిజెపి నేతలు, కెసిఆర్ ఒక్కటే అన్నారు. తెలంగాణ, చివరకు రోడ్లు అమ్ముకునే పరిస్థితి కెసిఆర్ తీసుకొచ్చారన్నారు. కెసిఆర్‌కు ఇష్టమైన ప్రాంతం దుబాయ్, దోచుకున్న సొమ్మెతో అక్కడికే పారిపోతారన్నారు.

**రేవంత్‌రెడ్డి సమక్షంలో పలువురు చేరికలు**

బిఆర్‌ఎస్, బిజెపి నుంచి పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. మహేశ్వరం నియోజకవర్గంలోకి మహేశ్వరం మండలానికి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ తీర్థం తీసుకున్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరారు.

# రాష్ట్రంలోని అన్ని కాలేజీల్లో యాంటీడ్రగ్స్ కమిటీలు

## నగర కొత్వాల్ ఆనంద్ వెల్లడి

## మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలంటూ విద్యార్థులకు పిలుపు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చేందుకు సర్కారు చేస్తున్న కృషికి యాంటి నార్కోటిక్ బ్యూరో శక్తి వంచన లేకుండా పనిచేస్తుందని ఈ విభాగం డైరెక్టర్, సిటీ కొత్వాల్ ఆనంద్ తెలిపారు. ప్రస్తుతం జంట నగరాలలో వున్నట్లుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కాలేజీలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా వుంచేందుకు యాంటి నార్కోటిక్ బ్యూరో నగరంలో నిర్వహిస్తున్న మూడు రో జుల ప్రచార కార్యక్రమం ఆదివారం రెండవ రోజు జూబ్లీహిల్స్‌లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో జరిగింది. మొదటి రోజు శనివారం నాడు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులతో పరివర్తన పేరిట మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కార్యక్రమం జరగడం తెలిసిందే. ఇందులో సినీ నటులు నిఃల్, ప్రియదర్శి సహా పలువురు పాల్గొనడం విదితమే. ఇక రెండవ రోజు ఆదివారం నాడు యాంటి నార్కోటిక్ బ్యూరో అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ వద్ద మరో రకం కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా అక్కడ గోడపై విద్యార్థులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా వేసిన బొమ్మలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కొత్వాల్ ఆ నంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి అక్కడికి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలని కోరారు. డ్రగ్స్ కారణంగా ఎంతో మంది తమ జీవితాలను కోల్పోయారని, ఇందులో విద్యార్థులు కూడా వున్నారని ఆయన అన్నారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం డ్రగ్స్ కు దూరంగా వుండాలని ఆయన కోరారు. కాలేజీలను కొందరు డ్రగ్స్ స్మగ్లర్లు టార్గెట్ చేస్తున్నారని, ఈ విషయమై పోలీసులతో పాటు ఇతర సర్కారీ విభాగాలు కఠినం గా వ్యవహరిస్తున్నా విద్యార్థుల సహకారం వుంటేనే స్మగ్లర్ల భరతం పట్టగలమని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా 11.50 కోట్ల మంది మాదకద్రవ్యాలకు బానిసలుగా మారారని, ఇది చాలా తీవ్రమైన విషయంగా ఆయన అభివర్ణించారు. ఇక మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిన వారిలో అబ్బాయిలకంటే అమ్మాయిలు ఎక్కువగా వుండడం ఆందోళన కలిగించే అంశంగా ఆయన చెప్పారు.

మాదకద్రవ్యాలకు బానిస లుగా మారిన అమ్మాయిలకు పోలీసుల తరపున కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు వైద్య సహాయం అందిస్తున్నామని ఆనంద్ తెలిపారు. ఇలాంటి వారు తిరిగి మామూలు జీవి తం గడిపేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. భారత్‌లోకి ఆ ఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌ల నుంచి అనేక మార్గాలలో మాదకద్రవ్యాల సరఫరా అవుతుందని ఆయన తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అక్కడకు హాజరైన విద్యార్థులకు ఆనంద్ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వర్శిటీ అధికా రులతోపాటు డిసిపిలు గుమ్మి చక్రవర్తి, సునీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ ఓపెన్ వర్శిటీ వద్ద జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి పాల్గొన్న సిటీ కొత్వాల్ ఆనంద్



ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్ వద్దనున్న కట్ట మైసమ్మ ఆలయానికి కుండలతో బోనాలు సమర్పించిన కురుమ సంఘం మహిళలు

# కమీషన్ల కక్కుర్తితో బడా కంపెనీలకు వేల కోట్లు

## సిఎంపై బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ధ్వజం

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 25 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు రాష్ట్రప్రజలు అధికారం కట్టబెడితే రాష్ట్ర సంపదను దోచుకొని ప్రత్యేక విమానాలు కొనుగోలుచేసి దోపిడీ చేయడమే కాకుండా కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తిపడి మెగా లాంటి బడా కంపెనీలకు వేల కోట్లు దోచి పెడుతున్నాడని ఆదివారం అంబర్‌పేట పోచమ్మబస్తీలో బీఎస్పీ కార్యాలయ



సభలో ప్రసంగిస్తున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, బిఎస్పీ నాయకులు

ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.ఎస్.పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ పార్టీ జెండాను ఎగురవేసి కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సభలో ప్రసంగిస్తూ విమర్శించారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక విమానంలో వందకోట్ల రూపాయలు ఢిల్లీకి తరలించినట్లు ఈడీ కేసునమోదు చేసినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నిస్తూ పోటీ పరీక్షల కోసం లక్షలాదిమంది నిరుద్యోగులు కష్టపడి చదువుతుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలకు గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అముకున్నారని, ఆ పరీక్షలను రద్దుచేయాలని బిఎస్పీ ఆధ్వర్యంలో టీఎస్పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తే పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. డా. బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగం రాసినందువల్లనే బహుజన వర్గాలకు ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం లభించిందన్నారు. వందలాది మంది విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అమరుల ఆశయాలు నెరవేర్చడంలో కెసిఆర్ పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. త్యాగాలు ఒకరివైతే భోగాలు మాత్రం కల్వకుంట్ల కుటుంబానివని ధ్వజమెత్తారు. అధికార పార్టీ నాయకులు ఓట్లకోసమే పేదల వద్దకు వస్తారని,వారి సమస్యల పట్టింపేలేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్‌ను గుణపాఠం చెప్పి బిఎస్పీని గెలిపించాలని కోరారు.



డిజిపి కార్యాలయలో ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్

# డిజిపి కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** డిజిపి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల కోసం విరించి ఆసుపత్రులు, లాథమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈఎన్‌టి, మధుమేహం, థైరాయిడ్ సమస్యలకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటయ్యింది. పోలీసు సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్ దీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎంత ఒత్తిడితో వున్నా ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలని కోరారు. పోలీసుల ఆరోగ్యం కోసం స ర్కారు ఆరోగ్య భద్రతతో పాటు అనేక పథకాలు అమలు చేస్తోందని, వీటిని అందరు వినియోగించుకోవాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మొత్తం 177 మంది ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించగా ఇందులో 30 మందికి తదుపరి పరీక్షలకు విరించి ఆసుపత్రులకు రావాలని కోరగా మిగతా వారికి స్థానికంగానే మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లాథమ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ కొంపెల్ల మాధవిలతతో పాటు విరించి ఆసుపత్రులకు చెందిన సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.

# కేంద్ర సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చాలి

## ● బిజెపి శ్రేణులకు కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా హితవు



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలా

**మెదక్ రూరల్, జూన్ 25, ప్రభాతవార్త:** కేంద్ర మత్స్య, పశుసంర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్‌లు ఆదివారం మెదక్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాచవరం గ్రామంలో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతు మురహరిరావు ఇంట్లో అల్పాహారం తీసుకోవడం జరిగింది. అనంతరం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని సదర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆ తరువాత మెదక్ బీజేపీ జిల్లా కార్యాలయంలో మెదక్ నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా కేంద్ర మత్స్య, పశుసంర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్తలు కృషి చేయాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ వైఫల్యాలను ప్రతి వ్యక్తికి తెలియ జేసి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఆ తరువారం మెదక్ పట్టణంలోని స్టేడియాన్ని సందర్శించారు. సింథటిక్ ట్రాక్ నిర్మాణంలో ఉన్నప్పుడు ఇక్కడ ఉన్నటువంటి సెంటర్‌ను తాత్కాలికంగా హైదరాబాద్‌కు తరలించడం జరిగిందని, పనులు పూర్తయినప్పటికీ కూడా ఇంకా అథ్లెటిక్ సెంటర్ మెదక్‌కు రాలేదని బీజేపీ నాయకులు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, పీఈటీలు తెలుపగా, ఈ అథ్లెట్ సెంటర్‌ను మెదక్‌కు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు. తదనంతరం హవేళిఘనపూర్‌లో ఇంటింటి క్యాంపెనింగ్ చేయడం జరిగింది. ఆ తరువాత మెదక్‌లోని ప్రముఖ డాక్టర్లను కలిసి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో సాధించిన విజయాలను వివరించారు. వారితో కలిసి భోజనం చేసి హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కార్యదర్శి పార్లమెంట్ ప్రభారి జయశ్రీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్, కరణం పరిణితి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ మధు, జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొ.నాగేశ్వర్, ఆనందశంకర్‌తో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా భేటీ

## ప్రధాని తొమ్మిదేళ్ల ప్రగతిపై వివరణ

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** సంపర్క్ సే సంవర్ధన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ నాగేశ్వర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత, నృత్యకారిణి ఆనంద శంకర్ జయంత్‌తో విడివిడిగా భేటి అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల ప్రగతిని జెపి నడ్డా వారికి వివరించారు. తెలంగాణ పర్యటనలో భాగంగా మహబూబ్‌నగర్ బహిరంగ సభకు వెళ్లే క్రమంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చిన నడ్డా,అక్కడి నుంచి ప్రొ.నాగేశ్వర్‌రావు, జయంత్‌లతో నడ్డా భేటి అయ్యారు. మొదట ప్రొ.నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా వెళ్లారు. నడ్డా వెంట కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపి లక్ష్మణ్‌లు ఉన్నారు జెపి నడ్డాతో భేటి అనంతరం ప్రొ.నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల పాలన గురించి నడ్డా వివరించారన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలు జరపడం మంచి సాంప్రదాయం అన్నారు. తాము పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నామని, అనేక అంశాలపై మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. ఈ సంద ర్భంగా జెపి నడ్డా, కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌లకు ప్రొ.నాగేశ్వరరావు దన్యవాదాలు తెలిపారు. అనంతరం జెపి నడ్డా ఫిల్మ్‌నగర్‌లోని పద్మశ్రీ గ్రహిత ఆనంద శంకర జయంత్‌లను కలిసారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి పాలన విజయాలను వివరించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిపై పుస్తకాలను ఆమెకు అందించారు. ఇటీవల మన్ కీ బాత్‌లో ఆనంద శంకర పేరును ప్రధాని మోడి ప్రస్తావించారు. తమలాంటి సామాన్యుల ఇంటికి జెపి నడ్డా,కిషన్‌రెడ్డి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆనంద శంకర్ జయంత్ తెలిపారు. ఈక్రమంలో వారు తమ బృందం చేసిన నృత్యాన్ని వీక్షించారన్నారు. క్లాసికల్ డ్యాన్స్‌కు సంబంధించిన పలు పుస్తకాలను జెపికి నడ్డాకు అందించడం జరిగిందన్నారు. ఈ భేటి అనంతరం జెపి నడ్డా మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నాగర్‌కర్నూల్‌లో నిర్వహించే సభలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు.

# రైతుకు అందుబాటులో లేని విత్తన ధరలు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** తెలంగాణలో వర్షాలు కురుస్తుండటతో రైతాంగం వానాకాలం వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. అయితే విత్తన ధరలు రైతులను ఠారెత్తిస్తున్నాయి. విత్తన రేట్లు భారీగా పెరగడంతో ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు. కేంద్రం నిర్ధారించిన ధరలకన్నా మించి అమ్ముతున్నారు. ప్రధానంగా తెలంగాణలో సాగు విస్తీర్ణంలో అత్యధికంగా పత్తితే అగ్రస్థానం. అంతర్జాతీయంగా మార్కెట్‌లో పత్తికి రికార్డు స్థాయిలో ధరలు పలుకుతుండడంతో ఈసారి రైతాంగం ఈ పంటను సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.60 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో 60 లక్షల ఎకరాల విస్తీర్ణం వరకూ పత్తి సాగు చేయనున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బీటీ పత్తి విత్తనాలను 450 గ్రాముల చొప్పున ప్యాకెట్లను 853 రూపాయలకు విక్రయించాల్సి ఉంది. కానీ పలు కంపెనీలు తక్కువ ధరకే అంటూ విడిగా కిలోల చొప్పున అధిక ధరలకు పత్తి విత్తనాలను విక్రయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మరి కొందరు 450 గ్రాముల ప్యాకెట్‌ను 1,200 రూపాయల చొప్పున భారీగా పెంచి అమ్ముతున్నారు. అలాగే పత్తి తరువాత దాదాపు 50 లక్షల ఎకరాలకు పైగా సాగయ్యే వరి విషయానికి వస్తే వానాకాలం సీజనుకు 15 రకాల వరి వంగడాలను అందుబాటులోకి తెస్తోంది. వీటిని రైతులకు 25 కిలోల ప్యాకింగ్‌తో విత్తన బస్తాలను అందిస్తోంది. వీటి ధరలు వరి బిపిటి-5204 రకం క్వింటాలు విత్తనం ధర 3,550 రూపాయలు, ఆర్ఎన్ఆర్-15048 రకం 3,650 రూపాయలు, పీవీకే-హెచ్ఎంటీ రకం 3,650 రూపాయలు, యూఎంఏ వరి రకం విత్తనాలు క్వింటాలు 3,498

### ఎమ్మార్పీ కంటే మించిన రేట్లు
### అదనంగా రూ.300 నుండి
### 1,200 వరకూ వసూలు

రూపాయలుగా ధరలు నిర్ణయించింది. అయితే వీటి విత్తనాల గరిష్ట ధర క్వింటాకు 4.400 రూపాయలకు పైగా భారీగా పెంచి అమ్ముతున్నట్లు చెబుతున్నారు. తెలంగాణ సోనా, సాంబ మసూరి, వరంగల్ సన్నాలు, సిద్ధి, సుగంధ సాంబ వంటి రకాలు క్వింటాలు 4,500 రూపాయల నుండి 4,800 రూపాయల వరకూ ధర పలుకుతోంది. విత్తన పంట సాగు ఖర్చులు బాగా పెరిగినందున ధరలు పెంచుతున్నట్లు ప్రైవేటు కంపెనీలు చెబుతున్నాయి. అలాగే మొక్కజొన్న, సోయాచిక్కుడు వంటి పంటల విత్తనాల ధరలు రైతులను బెంబేలెత్తిస్తున్నాయి. మొక్కజొన్న పంటలో మాధురి, బీపీసీహెచ్-6 అనే పేరుగల వంగడాలు అయితే క్వింటాలు ధర ఏకంగా 35 వేల రూపాయలకు పైబడి పలుకుతోంది. ఈ మొక్కజొన్న వంగడాలు ఎకరానికి 8 కిలోల వరకూ పడుతుందని రైతులు చెబుతున్నారు. అయితే కేంద్రం మొక్కజొన్నలో డిహెచ్ఎం-117 రకం హైబ్రిడ్ విత్తనాలకు 12 వేల రూపాయలుగా ధర నిర్ణయించింది. కానీ మార్కెట్‌లో మాత్రం భారీగా పెంచి విక్రయిస్తున్నారు. వీటితోపాటు, కంది క్వింటాలు ప్రభుత్వ ధర 11,300 రూపాయలు ఉండగా, 15 వేల రూపాయల నుండి 18 వేల రూపాయలు, సోయాలో బాసర రకానికి 15 వేల రూపాయలు పైబడి, వేరుశెనగకు 9,550 రూపాయలు ఉన్న ధరను 14 వేల రూపాయల నుండి 16 వేల రూపాయల వరకూ పలుకుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మరో మూడు బ్యాంకులకు భారీగా పెనాల్టీ

## నిబంధనలు ఉల్లంఘనపై షాక్ ఇచ్చిన రిజర్వ్‌బ్యాంక్

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** మార్గదర్శకాలు, నిబంధనలు ఉల్లంఘించిన మరో మూడు బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ షాక్ ఇచ్చింది. వీటికి భారీగా పెనాల్టీ విధిస్తూ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రిజర్వ్ బ్యాంక్ నిబంధనలు అతిక్రమించినందుకు గాను యాక్సిస్ బ్యాంక్‌కు ఏకంగా 30 లక్షల రూపాయల చొప్పున జరిమానా విధించింది. ఇన్‌కమ్ రికగ్నిషన్, అసెట్ క్లాసిఫికేషన్, క్రెడిట్ కార్డు ఖాతాలు వంట వాటికి సంబంధించి రిజర్బ్ బ్యాంక్ నిర్దేశించిన రూల్స్‌ను బ్యాంక్ ఉల్లంఘించింది. థర్డ్ పార్టీ ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఖాతాదారులు డ్యూ డేట్ లోపు క్రెడిట్ కార్డు బిల్లు చెల్లించినా కూడా యాక్సిస్ బ్యాంక్ వారి నుండి చార్జీలు వసూలు చేసిందని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. ఎందుకు పెనాల్టీ విధించకూడదో తెలియచేయాలని రిజర్వ్ బ్యాంక్ యాక్సిస్ బ్యాంకుకు నోటీసులు జారీ చేసింది. బ్యాంక్ నుండి వచ్చిన వివరణ ఆధారంగా పెనాల్టీపై రిజర్వ్ బ్యాంక్ తుది నిర్ణయం తీసుకోనుంది. అలాగే బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు సంబంధించి ఏకంగా రూ. 1 కోటి 45 లక్షల మేర జరిమానా విధించింది. రుణాల మంజూరులో బ్యాంక్ రూల్స్‌ను అధిగమిం చిందని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. అంతేకాకుండా ఏటీఎం నిబంధనలు కూడా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రేక్ చేసిందని పేర్కొంది. ఏటీఎం టర్మినల్స్, పీసీ, ఏటీఎం స్విచ్ మధ్య ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ నిబంధనలను బ్యాంక్ అతి క్రమిం చి నట్లు తెలిపింది. అలాగే జమ్మూకశ్మీర్ బ్యాంకులకు నిబంధనలు ఉల్లంఘించినందున 2.5 కోట్ల రూపాయల మేర పెనార్టీ విధించింది. రుణాల మంజూరుకు సంబంధించిన నిబంధనలను బ్యాంక్ అమలు చేయలేదని తెలిపింది.

# కరుడుగట్టిన హంతకులు, నేరగాళ్లపై కొరవడిన పోలీసు నిఘా

## మొన్న సైకో కిల్లర్ రాములు, హాజీపూర్ సైకో కిల్లర్ శ్రీనివాస్‌రెడ్డి,

## నిన్న మహబూబ్‌గర్ సీరియల్ కిల్లర్ ఎరుకల శ్రీను, నేడు బేగరి ప్రవీణ్

## జైళ్ల శాఖ అతి మంచితనంతో మొదటికే మోసం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** కరుడుగట్టిన హంతకులతో పాటు హత్యలు, అత్యాచారాలతో కూడిన దోపిడీల వంటి తీవ్రమైన కేసుల్లో నేరగాళ్లుగా వున్న వారిపై పోలీసుల నిఘా పూర్తిగా కొరవడిందని మరోసారి తేలింది. శివార్లలోని మైలార్‌దేవుపల్లిలో వరుసగా మూడు హత్యలకు పాల్పడిన బేగరి ప్రవీణ్ ఉదంతం ఇందుకు ఉదాహరణగా చెప్పాలి. ఒక్క ప్రవీణ్ మాత్రమే కాదు అంతకు ముందు 2003 నుంచి 18 మంది మహిళలను హత్య చేసిన సైకో కిల్లర్ రాములు, తెలుగు రాష్ట్రాల్లో సం చలనం రేపి న హాజీపూర్ సైకో కిల్లర్ శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లాలో 17 హత్య కేసుల్లో నిందితుడుగా వున్న ఎరుకల శ్రీనుల విషయంలోనూ పోలీసు శాఖ ఉదాసీ నంగా వుండగా జైళ్ల శాఖ అతి మంచితనంవల్ల అనేక మంది హత్యలకు గురయ్యారు. ఇంతకు ముందు కూడా ఇటువంటి నేరగాళ్ల అనేక మంది ఒట్టి పు ణ్యానికి అ మాయకులను దారుణంగా చంపి ఏళ్ల తరబడి పోలీసులకు చిక్కకుండా తప్పించుకున్న ఉదంతాలున్నా టెక్నాలజి వాడకంలో దేశంలోనే మొదటి స్థానంలో వున్న తెలంగాణ పోలీసు శాఖ మారిన పరిస్థితుల్లోనూ ఇటువంటి నేరగాళ్లను ముందుగానే పట్టుకుని జైళ్ల నుంచి బయటకు రాకుండా చూడలేక పోవడంపై విమర్శలు రాసాగాయి.

హత్యలతోపాటు హత్యలతో కూడిన దోపిడీల వంటి కేసులను పోలీసు పరిభాషలో తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తారు. ఈ తరహా కేసుల్లో నిందితులు లేదా శిక్షలు పడ్డ నేరగాళ్లను పోలీసులు నిరంతరం ఓ కంట కనిపెడుతూనే వుంటారు. ఒకవేళ వీరు జైలు శిక్షలు పూర్తి చేసుకుని బయటకు వచ్చినా ఏం చేస్తున్నారనే దానిపై నిఘా వుంటుంది. ఇదే సమయంలో ఈ తరహా కేసుల్లో నిందితులు లేదా నేరగాళ్లుగా వున్న వారు కనిపించకుండా పోతే వారి కోసం నిరంతరం గాలింపు వుంటుంది. ఎక్కడైనా తీవ్రమైన నేరం జరిగితే ఘటనా స్థలంలో లభించే వేలిముద్రలు, ఇతర ఆధారాలను ఈ నేరగాళ్లతో పోల్చిచూసి అవి సరిపోతే గాలింపు ముమ్మరంచేసి ఎలాగైనా పట్టుకుని జైలుకు తరలిస్తారు. బేగరి ప్రవీణ్ (34) ఇప్పటి వరకు ఐదు హత్యలతో పాటు ఒక అత్యాచారం కేసు, ఇంకొన్ని దోపిడీ కేసుల్లో నిందితుడు. ఇతనికి 2014 జూన్‌లో జీవిత ఖైదు శిక్ష పడింది. 2022 అక్టోబర్ 29వ తేదీన జైళ్ల శాఖ క్షమాభిక్ష ప్రసాదించింది. ఐదు హత్యలతో పాటు అత్యాచారం, పలు దోపిడీ కేసుల్లో నిందితుడుగా వున్న నేరగాడికి ఎనిమిదేళ్లకే ఏలా క్షమాభిక్ష లభించిందనే దానిపై జైళ్ల శాఖ సమాధానం చెప్పాలి. ఇక ఇతను జైలు నుంచి విడుదలయ్యాక పోలీసులు నిఘా వుంచలేదనడానికి ఇతను వరుసగా నేరాలు చేయడం, హత్యలకు పాల్పడడం నిదర్శనంగా చెప్పాలి. అయితే మూడు హత్యల తరువాత ఇతను దొరికిపోవడం గమనార్హం. ప్రవీణ్‌ను జైలుకు తరలించారు. అంతకుముందు హైదరాబాద్ పోలీసులకు పట్టుబడ్డ మైనా రాములు ఉదంతం మరో సంచలన ఘటనగా చెప్పాలి. మైనా రాములు వాస్తవానికి మొదట్లో నేరచరిత్ర లేకున్నా తన భార్య మరో యువకుడితో లేచిపోవడం, దీని తరువాత రెండవ భార్య కూడా గొడవపడి వెళ్లిపోవడంతో మహిళలపై అతను కక్ష పెంచుకుని 2003 నుంచి 2021 వరకు వరుసగా 18 మంది మహిళలను దారుణంగా చంపాడు. అతను పోలీసులకు పట్టుబడి జైళ్లకు వెళ్లినా కూడా అతనిపై నిఘా కరువయ్యింది. ఒక కేసులో ఏకంగా జీవిత ఖైదు శిక్ష పడగా జైలు నుంచి తప్పించుకునేందుకు పిచ్చిపట్టిన వాడిగా నటించి ఎర్రగడ్డ ఆసుపత్రిలో చేరి అక్కడి నుంచి పారిపోయాడు. చివరకు 2021 జనవరిలో ఎలాగోలా పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఇతన్ని ముందుగానే అరెస్టు చేసివుంటే మిగతా వారి ప్రాణాలు దక్కి వుండేవని బాధితుల కుటుంబీకులు అంటున్నారు. రాములు మొదట కల్లు కాంపౌండ్ వద్ద కల్లు తాగేందుకు వచ్చే ఒంటరి మహిళలను ట్రాప్‌చేసి వారిని మాయమాటలలో లోబరుచుకుని, తన వాంఛ తీర్చుకుని, ఆనక హత్యచేసి ఒంటిపై నగలతో ఉడాయించేవాడు. 2019 డిసెంబర్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసులకు పట్టుబడ్డ సీరియల్ కిల్లర్ ఎరుకల శ్రీను దారుణాలు మరింత ఘోరంగా వున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం గుండేడ్ గ్రామానికి చెందిన ఎరుకల శ్రీను 2007 నుంచి హత్యలు చేయడమే పనిగా పెట్టుకున్నా పోలీసులు సకాలంలో గుర్తించక పోవడంతో అనేక మంది ఒంటరి మహిళలు దారుణంగా హత్యకు గురయ్యారు. 2007లో తన సోదరుడు, అత్త లక్ష్మమ్మను కొన్ని గంటల వ్యవధిలో దారుణంగా హత్య చేసిన శ్రీనుకు జీవిత ఖైదు శిక్ష పడింది.

### హాజీపూర్ దారుణంలో సమిధలైన పసిమొగ్గలు

ఈ దారుణాలు ఇలావుంటే రాచకొండ పరిధిలోని హాజీపూర్ దారుణంలో సైకో కిల్లర్ శ్రీనివాస్ రెడ్డి విషయంలోనూ పోలీసులు పూర్తిగా విఫలమయ్యారు. ఏడాది కాలంలో ఏకంగా ముగ్గురు మైనర్ బాలికలపై అత్యాచారం చేసి వారిని దారుణంగా హత్య చేసి శవాలను పాడుపడిన బావిలో పూడ్చేసిన శ్రీనివాస్ రెడ్డి చివరకు స్థాని కుల ఆందోళన, మీడియా చొరవతో పోలీసులకు చిక్కగా దీనిపై ఇతగాడికి యావజీవ కారాగార శిక్ష పడింది. హాజీపూర్ సైకోకిల్లర్ ఉదంతానికి ముందు ఏళ్ల తరబడి వరుస హత్యలకు పాల్పడి పోలీసులకు చిక్కకుండా వున్న నేరగాళ్ల చాలా మంది వున్నారు. ఇందులో ఏపిలోని తూర్పు గోదావరి జిల్లాలో పట్టుబడ్డ సైనేడ్ హంతకుడి గురించి ముందుగా చెప్పాలి. దోపిడీల కోసం ప్రసాదంలో సైనేడ్ కలిపి తనకు పరిచయం వున్న వారిని దారుణంగా హత్యచేసి వీటిని సాధారణ మరణంగా అందరు నమ్మేలా చేసిన ఈ హంతకుడు ఏకంగా 14 మందిని ఏడాదిన్నర కాలంలో చంపాడు.


**తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి**

ప్రాంతీయ కార్యాలయం, రామచంద్రాపురం, 25-35/11, తులసిరెడ్డి కాంప్లెక్స్, 2వ అంతస్తు, మండల్ ఆఫీస్ దగ్గర, రామచంద్రాపురం, సంగారెడ్డి జిల్లా, ఫోన్ నెం.08455-280200

**పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన**

పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము, వారిచే జారీ చేయబడిన తేదీ 14 సెప్టెంబర్, 2006 నాటి EIA నోటిఫికేషన్ S.O.1533 నెంబరుకు అనుగుణంగా మరియు దాని యొక్క సవరణలు అనుసరించి ప్రకటించునదేమనగా మెస్సర్స్ శివమ్ శంకరం, సర్వే నం.389/1, వెల్దుర్తి మండలం రామంతాపూర్ గ్రామం, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, 7.0 హెక్టార్ల విస్తీర్ణంలో, రఫ్ స్టోన్ మరియు రోడ్ మెటల్ ఉత్పత్తి సామర్థ్యం- 2,16,000 M3/సంవత్సరానికి మైనింగ్ ప్రాజెక్ట్ కొరకు ప్రతిపాదించినది మరియు సదరు ప్రాజెక్టు కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడుతున్నది.
సదరు ప్రాజెక్ట్ యొక్క వివరాలు, దిగువన ఇవ్వబడ్డాయి.

| | | |
|---|---|---|
| 1. | కంపెనీ పేరు టెలిఫోన్ నెంబరుతో రిజిస్టర్డ్ ఆఫీస్ యొక్క చిరునామా | మెస్సర్స్ శివమ్ శంకరం, శ్రీ ఐ.రామకృష్ణ, సాయి వంశీ రెసిడెన్సీ, యూనిట్-1, ప్లాట్ నం.125, రోడ్ నం.11, జూబ్లీహిల్స్, ఎస్‌బిఐ బ్యాంకు దగ్గర, హైదరాబాద్, తెలంగాణ, మొబైల్:9701266966. |
| 2. | ప్రాజెక్టు స్థానం | 389/1, వెల్దుర్తి మండలం, రామంతాపూర్ గ్రామం, మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. |
| 3. | చిరునామా మరియు ఫోన్ నెంబరుతో సంప్రదించాల్సిన అధీకృత వ్యక్తి పేరు | శ్రీ పి.పూర్ణానంద శర్మ, మేనేజర్ మొబైల్: 9701266966 |
| 4. | ప్రాజెక్ట్ కన్సల్టెంట్/ఎన్విరాన మెంటల్ కన్సల్టెంట్ యొక్క పేరు | మెస్సర్స్ రైట్‌సోర్స్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.203, ఇంటి నం.5-36/203, ప్రశాంతినగర్, కూకట్‌పల్లి, ఐ డి ఏ, హైదరాబాద్-500072, తెలంగాణ రాష్ట్రం. ఇ-మెయిల్: info@rightsource.co.in ఫోన్ నెంబర్: 9849391244 |
| 5. | ప్రాజెక్టు మూలధన వ్యయం | రూ: 70 లక్షలు. |
| 6. | కార్యకలాపాల స్వభావం/ప్రాజెక్ట్ యొక్క ఉత్పత్తి సామర్థ్యం | రఫ్ స్టోన్ మరియు రోడ్ మెటల్ ఉత్పత్తి సామర్థ్యం-2,16,000M3/ సంవత్సరానికి |
| 7. | పబ్లిక్ హియరింగ్ తేదీ/సమయం/వేదిక | తేది: 27.07.2023, (గురువారము) రోజున ఉ.11.00 గంటలకు. వేదిక :ప్రతిపాదిత ప్రాజెక్ట్ స్థలం ఉన్న ఖాళీ ప్రదేశంలో |

ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క కార్యనిర్వహణ సారాంశం (తెలుగు & ఇంగ్లీష్) మరియు ముసాయిదా EMP, EIA నివేదికను ప్రజల కోసం అందుబాటులో ఉంచు ప్రభుత్వ కార్యాలయాలు.

1. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, కార్యాలయం మెదక్ కలెక్టరేట్, మెదక్ జిల్లా.
2. ముఖ్య కార్యనిర్వహణాధికారి, కార్యాలయం జిల్లా పరిషత్, మెదక్ జిల్లా.
3. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతికశాఖ, తెలంగాణ సచివాలయం, హైదరాబాద్.
4. సభ్యకార్యదర్శి, వారి కార్యాలయం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ భవన్, ఏ3-ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్.500018.
5. పర్యావరణ, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ,(CC&MoEF) ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయకార్యాలయం, హైదరాబాద్, 3వ అంతస్తు, అరణ్యభవన్, ఎదురుగా RBI, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణ.500004.
6. అదనపు కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్, కార్యాలయం మెదక్ కలెక్టరేట్, మెదక్ జిల్లా.
7. సంయుక్త ముఖ్య పర్యావరణ ఇంజనీర్, వారి కార్యాలయం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణమండలి, జోనల్ కార్యాలయం, ఆర్.సి.పురం 25-35/11, తులసిరెడ్డి కాంప్లెక్స్, 2వ అంతస్తు, మండల కార్యాలయం దగ్గర, ఆర్.సి.పురం, సంగారెడ్డి జిల్లా.
8. తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రాంతీయ కార్యాలయం, ఆర్.సి.పురం, 25-35/11, తులసిరెడ్డి కాంప్లెక్, 2వ అంతస్తు, మండల కార్యాలయం దగ్గర, ఆర్.సి.పురం, సంగారెడ్డి జిల్లా.
9. జిల్లా పరిశ్రమల కేంద్రం, జనరల్ మేనేజర్, వారి కార్యాలయం, మెదక్ జిల్లా.
10. రెవెన్యూ డివిజినల్ అధికరి వారి కార్యాలయం, తూప్రాన్ డివిజన్, మెదక్ జిల్లా.
11. తాశీల్దార్ వారి కార్యాలయం, వెల్దుర్తి మండలం, మెదక్ జిల్లా.
12. గ్రామపంచాయతీ కార్యాలయం, రామంతాపూర్ గ్రామం, వెల్దుర్తి మండలం, మెదక్ జిల్లా.

ప్రాజెక్ట్ స్థలం నిర్వాసిత స్థలాలు ప్రభావితమవడానికి అవకాశం ఉండే స్థలాల వద్ద గుర్తింపుగల నివాసితులు పర్యావరణ బృందాలు ఇతరులతోసహా వ్యక్తులందరి నుండి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 30 రోజుల్లోపు పైన పేర్కొన్న ప్రాజెక్ట్ సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఇతరుల నుంచి పర్యావరణ సమస్యలపై ప్రజలయొక్క సూచనలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు, ఆహ్వానించబడతాయి. ప్రచురితమైన తేదీ నుంచి వ్యక్తులు అందరూ కూడా తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి యొక్క దిగువ సంతకం చేయబడ్డ లిఖితపూర్వక సూచనలను కూడా సమర్పించవచ్చు. ఆసక్తిగల వ్యక్తులు పైన పేర్కొన్న తేదీ మరియు వేదికపై ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనవచ్చు.

స్థలం: రామచంద్రాపురం సం/- పర్యావరణ ఇంజనీర్,
తేది: 26.06.2023

DIPR.No.3582-PP/CL/Advt/1/2022-23 తేదీ: 25.06.2023

వార్త

మరణం కన్నా,
మరణించబోతున్నామన్న భావన
భయంకరమైనది.

-హెన్రీ ఫీల్డింగ్

# మాదకద్రవ్యాల రుగ్మతను అరికట్టలేమా?

*జాతీయ కార్యాచరణ ప్రణాళిక, ఎన్.ఎపిడిడిఆర్ పథకం కింద యువత, మహిళల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగ సమస్యను అరికట్టడానికి నిరంతర సమన్వయ చర్యలు తీసుకుంటుంది. మాదకద్రవ్యాల బాధితులకు చికిత్స అందించడమే కాకుండా, నివారణ కొరకు అవగాహన పెంపొందించడం, వ్యసనం నుండి బయటపడేందుకు పునరావాస కేంద్రాలు, డి అడిక్షన్ కేంద్రాలు నెలకొల్పింది. అలాగే యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో నషాముక్త్ భారత్ అభియాన్‌ని 272 జిల్లాల్లో ప్రారంభించింది. అంతేకాకుండా మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్న వారిని ఉక్కుపాదంతో అణచి వేస్తుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత అవశ్యకం. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ మాదక ద్రవ్యాలు తీసుకొనే అలవాటు నుండి తప్పించలేవు. బాధ్యతగల పౌరులుగా ప్రజలందరూ సహకరించాలి.*

డి.జె.మోహనరావు

ముంబై కోట్ల విలువైన 3.32 కిలోల బ్లాక్ కొకైన్ అహ్మదాబాద్ విమానాశ్రయంలో స్వాధీనం, మేఘాలయలో 15 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత, కొకైన్‌తో సినీ నిర్మాత అరెస్ట్, హిందూ మహాసముద్రంలో 25వేల కోట్ల విలువైన భారీ డ్రగ్స్ స్వాధీనం, ఇటువంటి వార్తలు ఈమధ్యన తరుచుగా వింటున్నాం. అంటే వీటి విలువ ఎంత ఉంటుందో ఇట్టే ఊహించుకోవచ్చు. ఇవ్వన్నీ అక్రమ మార్గాలలో తరలిస్తున్న మాదకద్రవ్యాలే. గంజాయి, నల్లమందు, కొకైన్, మార్ఫిన్, హెరాయిన్, ఎల్ఎస్‌డి (లైసెర్జిక్ యాసిడ్ డైఈథాలమైడ్), బ్రౌన్‌షుగర్, ఎండిఎంఏ (మిథైల్ ఎనడయాక్సీ-మెథాంఫెటామైన్) వంటి వాటిని మాదకద్రవ్యాలు అంటారు. ఇవి సేవించడం వలన ఆరోగ్యపరంగా ఎన్నో అనర్థాలు, ఉండడం వలన ప్రపంచవ్యాప్తంగా నిషేధించారు. వీటిలో కొన్నింటిని వాసన చూడడం ద్వారా, మాత్రల రూపంలో కొన్ని, ఇంజెక్షన్ మార్గంలో మరికొన్ని తీసుకుంటారు. ఎక్కువ శాతం సంపన్నవర్గాల యువత వీటిని తీసుకుంటారు. ఎందుకంటే ఇవి అత్యంత ఖరీదైనవి. పేర్లు ఏవైనా ఇవన్నీ మెదడుపైన, కేంద్రనాడీ వ్యవస్థపైన ఉద్దీపన కలిగించి తక్షణ ప్రభావం చూపించి కొద్దిసేపు మత్తులో తెలియాడిస్తాయి. ఈ మత్తులో వీరు ఏమి చేస్తారోవారికే తెలియదు. ఇవి సేవించి వాహనాలు నడిపితే ప్రమాదానికి గురవుతారు. వారితోపాటుగా ఎదురుగా వస్తున్న వాహనాలకు కానీ లేదా పాదచారులకు కూడా ప్రమాదం కలిగించవచ్చు. మత్తులో అత్యాచారాలు చేయడానికి కూడా వెనుకాడరు. మొదట్లో సరదాగా తీసుకున్నవారు కొంత మందైతే కుటుంబ సంబంధ సమస్యలు, ఆర్థిక సమస్యలు, ఒంటరితనం వల్ల తీసుకుంటారు. కొంత మంది జన్యుపరమైన సమస్యల వలనకూడా వీటికి అలవాటుపడతారు. కొన్ని రోజుల తరువాత ఇవి లేకపోతే జీవించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆత్మహత్యలు చేసుకొంటారు. ఇంకో కోణంలో విశ్లేషిస్తే ఇవి చాలా ఖరీదు. కొనడానికి తగినంత సొమ్ము లేకపోవడం వలన ఇంట్లో దొంగతనానికి పాల్పడతారు. లేదా ఇతర అరాచక పనులు చేసే వీలుంది. రౌడీలుగా, గూండాలుగా మారే అవకాశం ఉంది. ఈ మత్తుపదార్థాలు తీసుకునేవారిలో విపరీతమైన ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ఊపిరితిత్తులు, కాలేయం,గుండె, మెదడు, పనితీరులో మార్పువస్తుంది. జ్ఞాపకశక్తి కోల్పోతాడు. చేసే పని మీద ఏకాగ్రత కోల్పోయే ప్రమాదం ఉంది. ఐక్యరాజ్యసమితి విభాగం ఈ మధ్యన వరల్డ్ డ్రగ్‌రిపోర్ట్ (ప్రపంచ మాదకద్రవ్యాల నివేదిక) 2022ని విడుదల చేసింది. దీనిలో నివేదించిన వివరాల ప్రకారం పెద్దల కంటే యువకులే ఎక్కువ వాడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వీటిని వినియోగించే యువకుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. స్త్రీల కంటే పురుషులే ఎక్కువ తీసుకుంటున్నా కొన్ని రకాల మాదకద్రవ్యాల వినియోగంలో స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉండడం గమనార్హం. ఓపియాయిడ్స్,కొకైన్, గంజాయి



తీసుకుంటున్న వారిలో పురుషుల వాటా వరుసగా 85 శాతం, 73 శాతం, 70శాతం ఉండగా మిగిలిన వాటా స్త్రీలు తీసుకుంటున్నారు. 2020లో ప్రపంచవ్యాప్తంగా 15-64 ఏళ్ల వయస్సుగల 284 మిలియన్ల మంది డ్రగ్స్‌ను ఉపయోగించారు. ఇది గత దశాబ్దంలో 26శాతం పెరిగింది. యువత ఎక్కువగా డ్రగ్స్ వాడుతున్నారు. చాలా దేశాల్లో మునుపటి తరాలతో పోలిస్తే వినియోగ స్థాయి ఎక్కువగా ఉంది. అంతర్జాతీయ గణాంకాలు సాధారణంగా నాలుగు రకాల అక్రమ మాదకద్రవ్యాల సమూహాలపై దృష్టిపెడతాయి. 2020 సంవత్సరం మొత్తం జనాభాలో నాలుగు శాతం (209 మిలియన్లు) మంది గంజాయిని, 1.2శాతం (61 మిలియన్లు) ఓపియాయిడ్లను,0.4 శాతం (21.5 మిలియన్లు) కొకైన్‌ని, 0.7 శాతం (34 మిలియన్లు) ఎ.టి.యస్ డ్రగ్‌ని తీసుకున్నట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికలో మనదేశంలో ఎంత మంది వీటికి లోనవుతున్నారో పొందుపరచకపోయినప్పటికీ 2020 సంవత్సరంలో 5.2టన్నుల ఓపియం, 0.7 టన్నుల మార్ఫిన్‌ని మన దేశానికి అక్రమంగా తరలిస్తున్నవారి నుండి అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఇంకా 3.8 టన్నుల హెరాయిన్‌ని సీజ్ చేసినట్లు పేర్కొంది.భారతదేశం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా తీవ్రమైన సవాలును ఎదుర్కొంటోంది. ఇది మిలియన్ల మంది ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు, భద్రతను ప్రభావితం చేస్తుంది. దీనికి కారణం భారతదేశం రెండు ప్రధాన మాదకద్రవ్యాలను ఉత్పత్తి చేసే ప్రాంతాలైన గోల్డెన్ క్రెసెంట్ (ఇరాన్-అఫ్ఘానిస్థాన్-పాకిస్థాన్) గోల్డెన్ ట్రయాంగిల్ (థాయ్‌లాండ్-లావోస్, మయన్మార్) మధ్యఉంది. అయితే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ప్రకారం గత మూడు సంవత్సరాలలో నల్లమందు, గంజాయి సాగు విస్తీర్ణంలో 89వేల ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో నాశనం చేయబడింది. ఇవి అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మణిపూర్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, గుజరాత్, మహారాష్ట్ర,ఒడిశా, త్రిపురలో ఉన్నాయి. కోటి రూపాయలకుపైగా విలువైన 6.7లక్షల కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్‌సిబి తెలిపింది. గడిచిన మూడేళ్లలో స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌లో 3000కోట్ల హెరాయిన్, ఓపియం, గంజాయి, కొకైన్, మెథాంపిటమైన్, ఎండిఎంఎ, కెటామైన్ మొదలైనవి ఉన్నాయి. ఈ మధ్య ఢిల్లీలో జరిగిన మాదకద్రవ్యాల వ్యాప్తి నిరోధానికి రాష్ట్ర, కేంద్రపాలిత స్థాయిలో టాస్క్‌ఫోర్స్ అధిపతుల మొదటి సమావేశంలో అమిత్‌షా గారు 2047 సంవత్సరంనాటికి మాదకద్రవ్యరహిత దేశంగా భారత్ ఉండబోతుందని తెలిపారు. సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వశాఖ యువత,మహిళలో మాదకద్రవ్యాలు దుర్వినియోగాన్ని నిరోధించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తుంది. అందులో భాగంగా జాతీయ కార్యాచరణ ప్రణాళిక, ఎన్.ఎపిడిడిఆర్ పథకం కింద యువత, మహిళల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగ సమస్యను అరికట్టడానికి నిరంతర సమన్వయ చర్యలు తీసుకుంటుంది. మాదకద్రవ్యాల బాధితులకు చికిత్స అందించడమే కాకుండా, నివారణ కొరకు అవగాహన పెంపొందించడం, వ్యసనం నుండి బయటపడేందుకు పునరావాస కేంద్రాలు, డి అడిక్షన్ కేంద్రాలు నెలకొల్పింది. అలాగే యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో నషాముక్త్ భారత్ అభియాన్‌ని 272 జిల్లాల్లో ప్రారంభించింది. అంతేకాకుండా మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా చేస్తున్న వారిని ఉక్కుపాదంతో అణచి వేస్తుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం అత్యంత అవశ్యకం. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ మాదక ద్రవ్యాలు తీసుకొనే అలవాటు నుండి తప్పించలేవు. బాధ్యతగల పౌరులుగా ప్రజలందరూ సహకరించాలి. ●

## తప్పిన ముప్పు!

ఉక్రెయిన్‌పై ఏడాదిన్నరగా దండయాత్ర కొనసాగిస్తున్న రష్యా అధ్యక్షుడికి ఇపుడు స్వదేశంలోనే తిరుగుబాటు ఎదురయింది. ఇంతకాలం తనకు విధేయుడుగా ఉంటూ వచ్చిన ప్రైవేటు సైన్యం అధిపతే ఇపుడు కొరకరాని కొయ్యగా మారాడు. హఠాత్తుగా రష్యా మిలిటరీపై తిరుగుబాటు ప్రకటించిన ప్రైవేటు సైన్యం వాగ్నార్ రష్యా మిలిటరీ కేంద్ర స్థావరాలున్న రోస్తోవ్ నగరంలోకి ప్రవేశించడంతోపాటు మొత్తం మిలిటరీ స్థావరాలు తమ అదుపులో ఉన్నాయని ప్రకటించారు. వెంటనే రక్షణమంత్రి సెర్గెయిషోయిగు, మిలిటరీ చీఫ్ వలేరి గెరాసి మోవ్‌లు వెంటనే తమ వద్దకు రావాలని లేనిపక్షంలో తాము మాస్కో నగరాన్ని కూడా స్వాధీనంచేసుకుంటా మన్న హెచ్చరికలు జారీచేసాడు. పుతిన్ చెఫ్‌గా పేరు పొందిన ఒకనాటి రష్యా అధ్యక్షుడి విధేయుడు ఇపుడు రష్యాకు కొరకరాని కొయ్యగా మారిపోయాడు. ఉక్రెయిన్ పై దండయాత్రల కాలంనుంచి కూడా రష్యా రక్షణ శాఖకు, వాగ్నార్ చీఫ్‌కు వైషమ్యాలు పెరిగిపోయాయి. తమకు సరిపడా ఆయుధాలు అందించడంలేదని, నిధులు ఆహారం, సామగ్రి అందకపోవడంతో తాము తమ దళా లను ఉపసంహరించుకుంటామని ప్రకటించారు కూడా. అవే అంతరాలు ఇప్పటికీ కొనసాగుతూ చివరకు వాగ్నార్ చీఫ్ ప్రిగోజిన్ ఆకస్మిక తిరుగుబాటుకు దారితీసింది. దాదాపు 24 గంటలకుపైగా సాగిన ఈ తిరుగుబాటు ప్రక్రియ బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో మధ్యవర్తిత్వంతో ముగిసింది. ఇరువైపులా చర్చలుజరిపి రష్యాలో పొంచి ఉన్న అంతర్యుద్ధం ముప్పును తొల గించారు. అయితే ఈ తిరుగుబాటు ఎందుకు జరిగింది. అత్యంత విధేయుడైన ప్రిగోజిన్ ఎందుకిలా చేసారు? నాటో కూటమి ప్రలోభాలు ఉన్నాయా? అమెరికా నిఘా వేగులు వాగ్నార్ చీఫ్‌ను తమవైపు తిప్పుకుని తిరుగు బాటుకు రెచ్చగొట్టారా అన్నది ఇపుడు పుతిన్‌ను వేధి స్తున్న ప్రశ్నలు. చర్చల్లో భాగంగా వాగ్నార్ చీఫ్, ఇతర సేనలపై పెట్టిన కేసులన్నింటినీ ఉపసంహరించుకోవడంతోపాటు, రష్యావైపు కదిలిరాని సేనలకు అమెరికా రక్షణ కాంట్రాక్టుల్లో పాలుపంచుకునేందుకు అవకాశం కల్పిస్తారన్న ప్రతిపాదనలతో వాగ్నార్‌చీఫ్ కొంత మెత్తబడ్డారు. తమ సాయుధ తిరుగుబాటును ఉపసంహరించుకుంటు న్నట్లు ప్రకటించి మాస్కోవైపు వెళుతున్న తమ సేనల న్నింటినీ మళ్లీ ఉక్రెయిన్‌వైపు నడిపిస్తు న్నట్లు స్పష్టం చేయడంతో ప్రస్తుతానికి రష్యాకు ఎదురయిన ముప్పు తొలగినట్లే ఉంది. ఆపత్సమయంలో పుతిన్ ఆప్త మిత్రుడి జోక్యం ఫలించడంతో రష్యాప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. వాస్తవానికి ఈనెల మధ్యస్తం నుంచే వాగ్నార్ తిరుగుబా టుకు ప్రణాళికలు వేసినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం అమెరికా సిఐఎ ముందే పసిగట్టి పెంటగాన్‌కు నివేదికలు కూడా అందించింది. అణ్వాయుధ నిల్వలు దండిగా ఉన్న రష్యాకు ఈ తిరుగుబాటు మరింత ముప్పు తెస్తుందని సిఐఎ నివేదించింది. అటు రష్యా అధ్యక్షుడు, ఇటు వాగ్నార్ చీఫ్ ఇపుడు ఎక్కడ ఉన్నారన్న సమాచారం కూడా ఎవ్వరికీ తెలియడంలేదు. స్వాధీనం చేసుకున్న రోస్తోవ్, ఒరెనెజ్ నగరాలను వీడి వెళ్లినా ఈ బెలారస్ ప్రతిపాదనలపై రష్యా అధ్యక్షుడిపరంగా ఎలాంటిప్రకటన రాలేదు. బెలారస్ అధ్యక్షభవనం నుంచి వెలువడిన ప్రకటనను చూస్తే రష్యాలో రక్తపాతం నివారించేందుకు రష్యా సార్వభౌమత్వం పరిరక్షణకు ప్రిగోజిన్ కట్టుబడి ఉన్నారని, అందువల్లనే తిరుగుబాటు ప్రక్రియ విరమించేందుకు అంగీకరించారని ఆ ప్రకటన సారాంశం. అయితే అధికారికంగా రష్యావైపునుంచి రావాల్సిన ఈ ప్రకటన అటుగా రాకపోవడంతో ఇపుడు మళ్లీ మరోముప్పు ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు మద్దతుగా నిలిచిన వాగ్నార్‌లో ఎక్కువ మంది జైళ్లలో ఉన్న ఖైదీలే. యుద్ధతంత్రంలో నైపుణ్యం ఉన్న రష్యా రక్షణరంగ మాజీలు కూడా వాగ్నార్‌లో చేరారు. లొంగిపోవాలని, దేశద్రోహులను క్షమించ బోమని, కఠినాతి కఠినంగా శిక్షిస్తామని పుతిన్ టివిలో ప్రసంగిస్తూ హెచ్చరికలు జారీచేసినా తాము లొంగిపోయే పరిస్థితి రాదని, రష్యాకు కొత్త అధ్యక్షుడు వస్తారని చెపుతూ తమ దాడులు మాస్కోవైపు ఉంటాయని స్పష్టంచేసిన వాగ్నార్‌చీఫ్ హెచ్చరికలు ఇపుడు పుతిన్‌కు అంతర్గత సంక్షోభాన్ని తెచ్చిపెట్టాయి. ఉక్రెయిన్ నగరాలపై బాంబులు కురిపించిన రష్యా ఇపుడు సొంత నగరాలపైనా దాడులుచేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వాగ్నార్‌సేనలను కట్టడిచేసేందుకు వొరొనెజ్‌లోని ఆయిల్ రిఫైనరీ, డిపోపై బాంబు దాడులుచేయాల్సివచ్చింది. ఉక్రెయిన్ సరిహద్దు నగరాలనుంచి రష్యావైపు దూసు కువచ్చిన వాగ్నార్‌సేనలు ఏకంగా రాజధాని మాస్కోవైపే ఫోకస్ పెంచాయి. ఇది సైనిక తిరుగుబాటు కాదని, న్యాయంకోసం చేస్తున్న మార్చ్ అని పేర్కొంటూ ప్రిగోజిన్ పుతిన్‌పై తన లక్ష్యాలను సాధించే దిశగా దూసుకు వచ్చాడు. ఇక రష్యాను కట్టడిచేయడానికి విధేయులనే ప్రయోగించాలన్న వ్యూహం ఎవరిది? అగ్రరాజ్యాలు, అభి వృద్ధి చెందిన దేశాల హస్తం ఉందా? నాటో పరోక్ష మద్దతు ఉందా? అన్నదే ఇపుడు తేలాల్సి ఉంది. రెండు దశాబ్దాలనుంచి పుతిన్‌కు వీరవిధేయుడిగా ఉన్న వాగ్నార్ చీఫ్ ఇపుడు హఠాత్తుగా రష్యా అధ్యక్షుడిపైనే తిరుగు బాటు ప్రకటించారంటే పుతిన్‌పై నెలకొన్న అసమ్మతి ప్రభావమా లేక ఉక్రెయిన్‌లో తమ సేనలపై రష్యా మిలి టరీ ప్రయోగించిన క్షిపణిదాడులకు ప్రతీకారమా అన్నది తేలాల్సి ఉంది. అమెరికా ఆంక్షలు కూడా ఉన్న ప్రిగోజిన్ కు ఇవేమీ అసలుపట్టవు. అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌కు అనుకూలంగా ప్రచారంచేయించింది కూడా ప్రిగోజిన్ అన్న ప్రచారం ఉంది. అమెరికా ఉక్రెయిన్ పై రష్యా ప్రకటించిన యుద్ధంలో పాల్గొన్న వాగ్నార్‌సేనలకు యుద్ధసామగ్రి ఇవ్వకపోవడం వల్లనే తమ సైనికులు చనిపోతున్నారని ధ్వజమెత్తారు. రష్యా రక్షణశాఖ తమ సైన్యంపైనే క్షిపణి దాడులుచేస్తోందని ప్రతీకారం తప్పదని చేసిన హెచ్చరికలే ఇపుడు తిరుగుబాటు రూపంలో కార్యరూపంలోకి వచ్చాయి. ఇదే ఇపుడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు తన వీరవిధేయుడినుంచే ముప్పు తెచ్చిపెట్టింది. ఎట్టకేలకు బెలారస్ జోక్యంతో రష్యా ఇపుడు అతిపెద్ద సాయుధ తిరుగుబాటు ముప్పును అధిగమించినట్లయింది.

పావురం కోసం డేగ పొంచివున్నట్లు
మృత్యువు మనకోసం పొంచి ఉంది.
కనుక ఇప్పుడు, ఈ క్షణంలో
చేయవలసిన మంచిపని చెయ్యి.
వాయిదా వేయకు.



కబీర్

కోకిలమ్మ చేసుకున్న పుణ్యమేమి, కాకి
చేసుకున్న ఖర్మమేమి? మధురభాష
వల్లనే మర్యాద వస్తుంది.



కరుణశ్రీ

## ప్రజావాక్కు

### ప్రబలుతున్న వ్యాధులు!

రాష్ట్రవ్యాప్తంగా అతిసార, జ్వరం, జలుబు, దగ్గు, ఊపిరితిత్తుల వ్యాధులతో ప్రజలు ఆస్పత్రులకు పోటెత్తుతున్నారు. పారిశుధ్యలోపంతో పరిస్థితి రోజురోజుకి తీవ్రమవుతోంది. డ్రైన్లు, మురికినీటి కాలువలు వ్యర్థాలతో పూర్తిగా నిండిపోయాయి. వర్షాలు పడుతుండటంతో ఎక్కడినీరు అక్కడేనిలిచి దుర్గంధం వెదజల్లుతున్నాయి. మరోవైపు నాసిరకం మద్యం సేవించి దినసరికూలీలు, రెక్కాడితేకానీ డొక్కాడని అభాగ్యులు కాలేయ జబ్బులతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగినంతమంది వైద్యులు, మందులు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వంయుద్ధప్రాతిపదికన ఆస్పత్రుల్లో లోపాలను గుర్తించి పేద ప్రజలకు అవసరమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సంపూర్ణ సంక్షేమ దీక్ష- జగనన్న సురక్ష

నేడు ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించిన రాష్ట్రవ్యాప్త కార్యక్రమం జగనన్నసురక్ష రూపుదాల్చిన ఒకఉత్తమమైన ఆలోచన. ప్రజలకు సంక్షేమం అందించడంలో నెలకొల్పిన కొత్త ఒరవడి. సంక్షేమఫలాలు అర్హులందరికీ అందేలా చూడడం గొప్ప ప్రయత్నం. అనర్హులకు పథకాలు అందినా పర్వాలేదు. కానీ ఒక్కఅర్హుడికి కూడా ఏపథకమూ దూరం కారాదన్నది మానవీయ ఆలోచన. అనర్హులకు పథకాలు చేరితే డబ్బు నష్టమే కానీ అర్హుడికి పథకందూరమైతే ఆ పథకానికిఅర్థం లేకుండాపోతుంది. సాధారణంగా ఏపథకాలైనా ఒక డెబ్భైశాతం విజయవంతం అయితే పూర్తి విజయంగా లెక్కలు వేస్తారు. మిగతా ముప్పైశాతం వైఫల్యాన్ని కప్పి పుచ్చేస్తారు. దానివల్ల పేరుగొప్ప పథకాలు కూడా వాస్తవానికి పూర్తిగా న్యాయం చేయకుండాపోతాయి. జగన్ ఈ విషయంలో లబ్ధిదారులవైపు నుంచి ఆలోచించబట్టే ఇంత మంచి కార్యక్రమం వాస్తవ రూపం దాల్చబోతోంది. జగన్ ఈ విషయంలో లబ్ధిదారులవైపునుంచి ఆలోచించబట్టేఇంత మంచి కార్యక్రమం వాస్తవ రూపం దాల్చబోతోంది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు సత్వరమే ప్రవేశపెట్టాలి. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ అత్యంత అవశ్యకత. రాష్ట్రపతిగా ఉన్నతస్థానంలో ద్రౌపది ముర్ము ఉంది. కేంద్రప్రభుత్వం ఈ బిల్లును ఉభయ సభల్లో ప్రవేశపెట్టి రాష్ట్రపతితో ఆమోదముద్ర వేయించడం మంచిది. అన్ని రాజకీయ పార్టీలు దీనికి సహకరించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### కౌన్సెలింగ్ తేదీ ప్రకటించాలి

ఈఎపిసెట్ ఫలితాలు జూన్14న విడుదలైనప్పటికీ కౌన్సెలింగ్ తేదీపై స్పష్టత రాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. కౌన్సెలింగ్‌లో మంచి కళాశాల రాదేమో అనే ఉద్దేశంతో కొంతమంది ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్లు తీసుకున్నారు. అక్కడ జులైనెలలో తరగతులు ప్రారంభం కానున్నాయి. తరగతులు ప్రారంభం అయ్యేలోపు కౌన్సెలింగ్ ప్రక్రియ ముగిస్తే బాగుంటుంది. గత యేడాదికంటే 28 రోజులు ముందే ఫలితాలు వచ్చాయి. కొవిడ్ మూలంగా గత మూడేళ్లుగా విద్యాసంవత్సరం ఆలస్యంగా నడుస్తోంది. ఈ సారైనా సకాలంలో పూర్తి చేయాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి అన్ని రాష్ట్రాలకు సూచించింది. కానీ మన రాష్ట్ర ఎంసెట్ విషయంలో మాత్రం అధికారులు నిర్లిప్తంగా ఉండటం విద్యార్థులు, తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది.

-మణిదీప్ పద్మనాభుని, ఊటుకూరు

### సుమోటోగా స్వీకరించాలి

సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, అక్రమాలు, ప్రజాధనం వృధాలు, వివక్షత, సామాజిక నష్టం, హింస, మోసపూరితం, నమ్మకద్రోహం, ఆధిపత్యం వంటి అంశాలలో సంబంధిత బాధితులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోని సందర్భంలో న్యాయస్థానాలు సుమోటో కేసుగా తమ దృష్టికి వచ్చిన అంశాలు పరిగణించి బాధితులకు బాసటగా నిలవాలని పేద ప్రజలు కోరుకుంటున్నారు. కొన్నిసార్లు బాధితులు ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సివస్తున్నది. కనుక బాధితులకు న్యాయం జరిగేలా ఫిర్యాదు అందిన వెంటనే ఆ కేసును సుమోటోగా స్వీకరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ప్రజలు గుణపాఠం చెప్పేనా!

తండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బుల కోసం, ఆస్తుల కోసం పిల్లలు ఎగబడతారు. నావంటె నావని కొట్టుకు చస్తారు. ఈ పిల్లల కన్నా తెలంగాణలో బిఆర్ఎస్, బిజెపిల తీరు చాలా కష్టంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ సంపాదించి ఇచ్చిన తెలంగాణ మాదంటే మావని ఆ రెండు పార్టీలు తన్నుకు చస్తున్నాయి. అధికారం నిలుపుకొనడం కోసం ఒకరు అధికారం పొందడం కోసం మరొకరు. అయితే బిజెపికి తెలంగాణలో అధికారం పొందే అర్హత ఏమాత్రం లేదు.

-మిథునం, హైదరాబాద్

# రాజకీయ క్షేత్రాన్ని ప్రక్షాళన చేయాలి

డాక్టర్ వేదాంతం హరికుమార్

గత దశాబ్దికాలంగా దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితులను గమనించినప్పుడు ముఖ్యంగా ఎన్నికల సందర్భంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకోవడాన్ని గమనించవచ్చు.1990 దశకంలో ఎన్నికల ప్రధానాధికారిగా టిఎన్ శేషన్ పనిచేసిన కాలంలో ఉన్న చట్టాలు అధికారాలతోనే ఎన్నికల నిర్వహణకు జవసత్వాలను నింపి రాజకీయ పార్టీలకు సవాలు విసిరినటువంటి చరిత్ర భారతదేశంలో ఉంది. చదివే విద్యార్థి ప్రతిభను బట్టి ఏ పాఠశాలలో చదివినా మంచి మార్కులు వచ్చినట్లు, ప్రతిభావంతుడైన ఉపాధ్యాయుడు కుగ్రామంలో పని చేసినా తన సేవలు విద్యారంగానికి దోహదపడినట్లు, అధికారంలో కొనసాగిన ఒక అధికారి సమర్థవంతుడైతే విధి నిర్వహణతోపాటు అదనపు సేవలను ప్రజలకు అందించినట్లు ఎన్నికల నిర్వహణ అధికారి సమర్థుడు నిబద్ధత కలవాడు,రాజకీయ పార్టీలకు లొంగనివాడు అవసరమైతే పదవిని తృణప్రాయంగా వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే ఎన్నికల క్షేత్రంలో సంస్కరణలు సాధ్యమవుతాయి. రాజకీయ రంగంలో అవినీతినిఅంతం చేయడానికి ఆస్కారం ఉంటుంది. కానీ దానికి భిన్నంగా గత పది సంవత్సరాలుగా భారతదేశ వ్యాప్తంగా మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఎన్నికలంటే డబ్బు, ఎన్నికలంటే మద్యం, ఎన్నికలంటే కులసమీకరణాలు, ఎన్నికలంటే ఓటర్లకు తాయిలాలు, ప్రలోభాలు వాగ్దానాలు, నగదు బదలీలు, మద్యం పంపిణీలు అనే దుస్సాంప్రదాయం బలపడడానికి కారణం నేటి పాలకుల తప్పిదమే అని చెప్పకతప్పదు. రాజకీయ అధికారాన్ని శాశ్వతం చేసుకునే క్రమంలో రాజ్యాంగబద్ధ సంస్థలను బలహీనపరచడం ఎప్పుడైతే ప్రారంభమైందో అప్పటి నుంచి ఆస్థానంలో ఉన్న అధికారులు కూడా ప్రభుత్వాలకు తలవంచే వాళ్లు, లొంగిపోయే వాళ్లు కావడం చివరికి ప్రజలను లంచాలు తీసుకునే అవినీతిపరులుగా ముద్రించడానికి కారణమైనది. తమ గెలుపు కోసం పోటీ ప్రపంచంలో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి, ప్రత్యామ్నాయం లేని పరిస్థితిలో తమ మేనిఫెస్టోలో పని విధానంలో ప్రతిభను చూపకుండా కేవలండబ్బుతో ఓట్లను కొనుగోలు చేయాలనే అత్యాశ నేడు ప్రజలను బిచ్చగాళ్లు, బానిసలుగా మార్చిన విషయం గమనించాల్సిన అవసరం అందరిపైన ఉన్నది. ఓటు హక్కు విషయంలో మాత్రమే అందరికీ సమానం అని ఆర్థిక అంతరాలు అసమానతలు వివక్షత విషయంలో భిన్నత్వం కొనసాగడాన్ని సహించని అంబేద్కర్ అవినీతి, అక్రమాలు, పేదరికం, నిరుద్యోగం, అసమానతలను అదుపు చేయడానికి సామాన్య ప్రజలకు ఓటుహక్కును ఆయుధంగా ఇవ్వడంతోపాటు కొన్ని జాగ్రత్తలు కూడా తెలియచేయడం జరిగింది. ఓటు హక్కు ద్వారా పోరాడి రాజకీయ పార్టీలను ఓడించి నచ్చిన ప్రభుత్వాన్ని తెచ్చుకోవడం ద్వారా శాసనకర్తలుగా, యజమానులుగా ప్రభువులుగా మిగిలిపోవాలి. కానీ ఇచ్చిన ఓటును అమ్ముకొని శాశ్వతంగా బంధీలుగా మారి యాచకులు బానిసలుగా మిగిలిపోతే దేశంలో నెలకొన్న అవినీతి కారకులు మీరే అవుతారు అని ప్రజలను హెచ్చరించడం నేటి సమకాలీన పరిస్థితులకు దర్పణం పడుతున్నది. తమ ఓటు హక్కు ద్వారా నచ్చిన పాలకులను ఎన్నుకున్నప్పుడు వారు నిబద్ధతగా, కాపలాదారులుగా, సేవకులుగా మిగిలిపోతారని అది చరిత్రలో నిలిచిపోవలసిన అవసరం అని మనం పై హెచ్చరిక ద్వారా గుర్తించవలసిన అవసరం ఉన్నది. ప్రజాధనాన్ని రోజురోజుకు కర్పూరంలా కరిగిస్తూ అప్పులను పెంచుతూ తలసరి అప్పును పెంచి కట్టబెడుతున్న పాలకుల తీరును ఏనాడైనా విచారించడం జరిగిందా? ఏ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పును ఆ ప్రభుత్వమే తీర్చాలనే వాదన ఇటీవలబలంగా వస్తున్నది. ఆ డిమాండ్‌ను అమలు చేసి తీరాల్సిన బాధ్యత అప్పుచేసిన వాళ్లపైన ఉన్నది అని గ్రహిస్తే మంచిది. అక్రమంగా సంపాదించిన డబ్బును రాజకీయ పార్టీలు ఓట్ల సందర్భంలో ఓటర్లకు ఇచ్చి బలవంతం చేసి నీతిపరులమని చెప్పుకునే విషయం అందరికి తెలుసుకదా! పాలకులపైన ప్రజల నిఘా నిరంతరం అవసరం. ●

# సంక్షేమానికి స్వర్ణ యుగమేనా?

డాక్టర్ తిరునహరి శేషు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 21రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రం సంపన్న రాష్ట్రంగా ఎదిగిందని ఇక్కడ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని తెలంగాణ రాష్ట్రం సంక్షేమానికి స్వర్ణయుగమని తెలంగాణ ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తుందని పదే పదే చెబుతున్న ప్రభుత్వ పెద్దల మాటలలో నిజం ఎంత వాస్తవంగా తెలంగాణ రాష్ట్రం అంత అద్భుతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందా? పక్క రాష్ట్రాల ప్రజలు కూడా తెలంగాణ రాష్ట్రంలోకి రావాలనుకునే అంతగా అద్భుతమైన పథకాలు ఏమీ ఉన్నాయనే సందేహం కలగక మానదు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ సామాజిక భద్రతాపథకాలు ప్రారంభం ఘనంగానే ఉన్నాయి. కానీ ఆయాపథకాల అమలులో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనపడుతూనే ఉన్నది. 2023-24 బడ్జెట్‌లో సంక్షేమానికి 35వేల కోట్లరూపాయలు కేటాయిస్తే ఇదే ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా 40వేల కోట్ల రూపాయలు ఆర్జించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ప్రభుత్వ ఉద్దేశ్యాలను అర్థం చేసుకోవచ్చు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో నిధులు నీళ్లు నియామకాల విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయం ఉద్యమానికి తోవ చూపింది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్రంలోని పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ ప్రధానమైన అవసరాలుగా మారిపోయాయి. ఉద్యమకాలంలో ఉద్యమనాయకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పేదల ఆత్మగౌరవం నిలబెట్టే విధంగా వారికి ప్రభుత్వమే పూర్తి ఖర్చులతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తామనే హామీ ఇచ్చింది. పేదలు వాళ్ల తిండి వాళ్ల తింటున్నారు. వాళ్ల గుడ్డ వాళ్ల కట్టుకుంటున్నారు. కానీ ఒక్క గూడు విషయంలోనే ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత 28లక్షలమంది ఇళ్లు లేని పేదలు తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కావాలని ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకుంటే ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లు కేవలం 2,72,763 మాత్రమే వీటిలో ప్రభుత్వ లెక్కల ప్రకారంగా పూర్తి చేసినవి 1,28,920 ఇళ్లు మాత్రమే ఈ పూర్తయిన ఇళ్లు కూడా పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందచేయలేదు. సిద్ధిపేట గజ్వేల్ సిరిసిల్లతోపాటు మంత్రుల నియోజకవర్గాలలో కొద్దిమంది పేదలకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల పథకంద్వారా లబ్ధిపొందారు. గత నాలుగు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లలో 48వేల కోట్ల రూపాయలను డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి కేటాయించారు. కానీ ఖర్చు చేయలేదనేది వాస్తవం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం వైఫల్యమైందనే అభిప్రాయం నుండి ప్రభుత్వ బయటపడటానికి పథకంలో మార్పులు చేస్తూ సొంత ఇంటిస్థలం ఉన్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షలరూపాయలు ఇస్తామనే ఎన్నికల హామీని విస్మరిస్తూ గృహలక్ష్మి అనే కొత్త పేరుని తీసుకొస్తూ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు మాత్రమే ఇస్తామని 2023-24 బడ్జెట్‌లో 12వేల కోట్ల రూపాయలు కేటాయిస్తూ నియోజకవర్గానికి మూడు వేల ఇళ్ల మంజూరు చేస్తామనే హామీ ఎన్నికల ఎత్తుగడగానే కనిపిస్తుంది. కానీ నిజంగా పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసే విధంగా లేదు. ఒక్కొక్క డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి 7 లక్షల 90వేల రూపాయల ఖర్చువుతుందనేది నిర్మాణరంగ నిపుణులు చెబుతున్న మాట. కానీ ఇప్పుడు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి ప్రతి యూనిట్‌కి మూడులక్షల రూపాయలు మాత్రమే ఇస్తే పేదవాడి సొంత ఇంటి కల ఏవిధంగా సహకారం అవుతుందో ప్రభుత్వమే చెప్పాలి. ఇందుకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకి 32లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టింది. తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులతోపాటు వివిధ వర్గాలకు ఇస్తున్న ఆసరా పెన్షన్ల విషయంలో కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం స్పష్టం అవుతుంది. రాష్ట్రంలో 44లక్షల 82వేల మందికి 2016 రూపాయల పెన్షన్ ఇస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికల నేపథ్యంలో కొత్త పెన్షన్లు కార్డులు ఇస్తామని చెప్పింది. కానీ గత నాలుగు సంవత్సరాలుగా కొత్తరేషన్ కార్డులు గాని కొత్త పెన్షన్లు కానీ ప్రభుత్వం మంజూరు చేయలేదు. పెన్షన్ లబ్ధిదారుల అర్హత వయసును తగ్గిస్తూ 57 సంవత్సరాలు నిండిన వారికి కూడా పెన్షన్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం పెన్షన్లకు బడ్జెట్లో నిధులు ఎందుకు పెంచలేదు. 14 లక్షల మంది కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా ఎలాంటి సమగ్ర సమాచారం లేకుండా 19 లక్షల ఆహార భద్రత కార్డులను తొలగిస్తే హైకోర్టు జోక్యం చేసుకొని కార్డులు తొలగించడానికి వీలులేదని ఆర్డర్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో అర్హత ఉన్న ప్రతివారికి 2024 జనవరి నుండి 3000 రూపాయల పెన్షన్ ఇవ్వబోతున్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పెన్షన్ పెంచకపోగా భార్యకు పెన్షన్ ఇస్తే భర్తకు ఇవ్వరు అలాగే భర్తకి ఇస్తే భార్యకి ఇవ్వరు. ఇటీవల ముఖ్యమంత్రి వికలాంగులకు ఇచ్చే పెన్షన్‌ని వెయ్యి రూపాయలు పెంచారు కానీ వృద్ధులకు ఇచ్చే పెన్షన్ 3000 రూపాయలకు ఎందుకు పెంచలేదు. పేద ప్రజల సామాజిక భద్రతకు ఇచ్చే పెన్షన్లపైన కార్డులపైన ఆంక్షలు పెడతారు కానీ రైతుబంధు పథకం ద్వారా భూస్వాములకు సాగులో లేని భూమికి కూడా లక్షల రూపాయల రైతుబంధును ఎలాంటి ఆంక్షలులేకుండా ఇస్తారు. పేదలకు ఇస్తున్న పెన్షన్ కూడా సకాలంలో అందించరు. సూర్యాపేట జిల్లాకు చెందిన ఓ పేదవాడు తన పెన్షన్ పొందడానికి మూడు కిలోమీటర్లదూరం నడిచి వెళ్లి వడదెబ్బ కొట్టి మరణించిన సంఘటన ఇటీవలనే జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 52శాతం బల హీనవర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా వారికోసం ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకాలకు కూడా సరిపడా నిధులు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. 2023-24లో 2,90,396 కోట్ల రూపాయల బడ్జెట్‌లో బిసి సంక్షేమానికి ప్రభుత్వం కేటాయించింది. కేవలం 6229 కోట్ల రూపాయలు మాత్రమే అంటే మొత్తం బడ్జెట్‌లో 2.1శాతం నిధులను మాత్రమే బిసి సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రవేశపెట్టిన అన్ని బడ్జెట్‌లలో బిసి సంక్షేమానికి మూడు శాతం కంటే తక్కువ నిధులనే కేటాయించి బిసి సంక్షేమాన్ని విస్మరించారు. బిసి కార్పొరేషన్‌కి ఎంబిసి కార్పొరేషన్‌కి ప్రతి బడ్జెట్లో నిధులను తగ్గించడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న 12 కుల ఫెడరేషన్లకి బడ్జెట్‌లో నామమాత్రంగానే నిధులు కేటాయిస్తున్నారు. బిసి వృత్తిదారులకు ఇచ్చే వ్యక్తిగత సబ్సిడీ రుణాలను రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత అటకెక్కించారు. అలాగే బిసి విద్యార్థులకు ఇచ్చే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులపై అనేక ఆంక్షలు పెట్టి బిసి విద్యార్థుల ఉన్నత చదువులపై ఆర్థికభారం మోపారు. గతంలో హామీ ఇచ్చిన బిసిసబ్‌ప్లాన్‌నీ కూడా అటకెక్కించడమే కాదు గొల్ల కురుమలను లక్షాధికారులను చేస్తామనే హామీ ఇచ్చి రెండో విడత గొర్రెల పంపిణీకి ప్రభుత్వానికి ఐదు సంవత్సరాల కాలంపట్టింది. అంటే బిసిల సంక్షేమంపట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ బిసి కులవృత్తిదారులకు లక్ష రూపాయలు ఇస్తామనే కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని 17 లక్షల 50 వేల దళిత కుటుంబాల సాధికారత కోసం ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయల నగదు ఇచ్చే అతిపెద్ద నగదు బదలీ పథకాన్ని ప్రవేశపెట్టామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేకనే ఈ పథకం ప్రవేశపెట్టిన విషయం మర్చిపోకూడదు. ఈ పథకం ప్రవేశపెట్టి రెండు సంవత్సరాలు అయిన ఇప్పటి వరకు ఈ పథకం కింద లబ్ధిపొందింది కేవలం 38వేల దళిత కుటుంబాలు మాత్రమే. ఇదే రీతిగా అమలు చేస్తే రాష్ట్రంలో ఉన్న అన్ని దళిత కుటుంబాలకు లబ్ధి చేకూరడానికి మరొక మూడు దశాబ్దాలు పడుతుంది. పేద ప్రజల మెరుగైన జీవన లక్ష్యంతో సంక్షేమ పథకాలు అమలు జరిగినప్పుడే తెలంగాణ ఒక అత్యున్నతమైన రాష్ట్రంగా నిలబడుతుంది. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## దేశంలో కరోనా తాజా కేసులు-80

**ప్రజాతంత్ర ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 80 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,952కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,379 మంది కోలుకోగా 1670 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,756కి చేరగా,80,21,100 మంది వరకు కోలుకున్నారు.1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,06,942కి చేరింది.అందులో 68,33,921 మంది కోలుకున్నారు.71,940మంది మరణించారు.



## మణిపూర్ ముఖ్యమంత్రిని తక్షణమే తొలగించాలి

### అఖిలపక్ష సమావేశంలో విపక్ష నేతల డిమాండ్

**న్యూఢిల్లీ,జూన్ 25:** మణిపూర్ అల్లర్లకు సగం కారణం ముఖ్యమంత్రి బీరేన్ సింగేనని తక్షణమే ఆయన్ను మార్చాలని అఖిలపక్ష సమావేశంలో స్పష్టం చేశామని కేంద్రం ఆదేశాలతో మణిపూర్‌ముఖ్యమంత్రి హోంమంత్రి అమిత్‌షాను కలిశారు. ముందురోజు జరిగిన అఖిలపక్ష సమావేశంలో మెజార్టీ విపక్ష పార్టీలు ముఖ్యమంత్రిని తొలగించాలని ఈ సమస్యకు సగం కారణం ఆయనేనని చెప్పారు. అలాగే సమయపాలనలో కూడిన ప్రణాళికను అమలుచేయాలని, శాంతిస్థాపనకు కేంద్రం బాధ్యతలు తీసుకోవాలనికోరారు. 36వేల మంది సెక్యూరిటీ సిబ్బంది నియమించారని 40మంది ఐపిఎస్ అధికారులు నిత్యం మణిపూర్ సమస్యను పర్యవేక్షిస్తున్నట్లు హోంమంత్రి ఈసందర్భంగా చెప్పారు. అయితే రాజకీయకోణం కూడా సంతరించుకోవడంతో అఖిలపక్ష సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, మంత్రులు ప్రహ్లద్‌జోషీ, మరో ఇద్దరు సహాయ మంత్రులు నిత్యానంద్‌రాయ్, అజయ్‌కుమార్ తేనీలు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇప్పటివరకూ 131 మందిచనిపోయారని, 419 మందికి గాయాలుకాగా 5036 సంఘటనలు చోటుచేసుకున్నాయి. 5889 ఎఫ్‌ఐఆర్‌లు దాఖలుచేసినా సమస్య పరిష్కారం కాలేదని, ముందు మూలకారణం ముఖ్యమంత్రేనని, తక్షణమే ఆయన్ను మార్చాలని విపక్షాలు డిమాండ్‌చేసాయి. ఈ సందర్భంగానే సిఎం బీరేన్‌సింగ్‌కు పిలుపురావడంతో వెంటనేఆయన ఢిల్లీకివచ్చి హోంమంత్రిని కలిసి ప్రస్తుత పరిస్థితులను వివరించారు. కేంద్రప్రభుత్వం అవసరమైనన్ని బలగాలను సాయం అందిస్తుందని హోంమంత్రి హామీ ఇచ్చారని బీరేన్‌సింగ్‌చెప్పారు. హోంమంత్రి కార్యాలయం మరింతకఠినంగా అమలుచేయాలని శాంతిస్థాపనకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారన్నారు.అఖిలపక్ష సమావేశంలో మొత్తం 18రాజకీయ పార్టీలు,ఈశాన్యంలోని నలుగురుఎంపిలు, ఇద్దరుముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు.

# బెలారస్ రాయబారంతో తప్పిన తిరుగుబాటు ముప్పు

## ప్రిగోజిన్‌పై కేసుల ఎత్తివేత, ఆంక్షలు తొలగింపు, సరిహద్దు స్థావరాల్లోకి వాగ్నార్ ప్రైవేటు సైన్యం

**మాస్కో, జూన్ 25:** ఉక్రెయిన్‌పై దండయాత్ర కొనసాగించిన రష్యా అధినేతకు ఎదురయిన ఊహించని తిరుగుబాటు పరిణామం ఎట్టకేలకు బెలారస్ జోక్యంతో సద్దుమణిగింది. ముందురోజు రష్యాలోని రెండు కీలక నగరాలను స్వాధీనం చేసుకున్న వాగ్నార్ ప్రైవేటు సైన్యం రాత్రిపొద్దు పోయేంత వరకూ మాస్కో వైపునకు దూసుకువచ్చేవిధంగా మిలిటరీ కాన్వాయ్‌లు తరలివెళ్లాయి. భద్రతా పరంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ రహస్య స్థావరంలోనికి విమానంలో వెళ్లిపోయినా రష్యా బలగాలు మాత్రం స్వదేశంలోని కీలక నగరాల్లో గస్తీతిరిగాయి. రోస్తోవ్,వోరెజెన్‌నగరాలను స్వాధీనం చేసుకున్న రష్యా ప్రైవేటు సైన్యం వాగ్నార్ మాస్కోవైపు కదులుతున్న సమయంలోనే బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో వాగ్నార్ చీఫ్‌తో చర్చలు జరిపారు. రష్యాలో రక్తపాతం నివారించాలని, రష్యాప్రజల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని విధించిన షరతులతోపాటు ప్రైవేటు సైన్యంపై విధించిన ఆంక్షలు అన్నీ ఎత్తివేయడం, కేసులతో సహా అన్నింటిని ఉపసంహరించుకోవడం వంటి షరతులతో కూడిన ఒప్పందంతో వాగ్నార్ చీఫ్ తిరుగుబాటుప్రక్రియ విరమిస్తున్నట్లు తెలిపారు.

అంతేకాకుండా తిరిగి తమసేనలు ఉక్రెయిన్ భూభాగంలోకి వెళుతున్నట్లు కూడా ప్రకటించడంతో ప్రస్తుతానికి రష్యాకు పెనుముప్పు తప్పినట్లయింది. క్రెమ్లిన్‌తో ఒప్పందం కుదిరిందని, ప్రిగో జిన్‌పై ఉన్న అన్ని ఆరోపణలు ఎత్తివేయడానికి పుతిన్ అంగీకరించారని ధృవీకరించింది. బెలారస్ అధ్యక్షుడు తనకు అందుబాటులో ఉన్న మార్గాలతో పరిస్థితులు చక్క దిద్దారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ సమన్వయంతో వాగ్నార్‌గ్రూప్ చీఫ్ ప్రిగోజిన్‌తో చర్చలుజరిపారని బెలారస్ అధ్యక్షభవనం ప్రకటన విడుదలచేసింది. రోజంతా చర్చలు సాగడంతో రష్యా భూభాగంలో రక్తపాతం నివారించేందుకు ఒక ఒప్పందానికి వచ్చామని రష్యాపై వాగ్నార్ సాయుధ తిరుగుబాటును ఆపేందుకు ఉద్రిక్తతలు తగ్గించడానికి తదు పరి చర్యలుతీసుకోవాలన్న అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో చేసినప్రతిపాదనకు వాగ్నార్‌చీఫ్ అంగీకరిం చారని బెలారస్ అధ్యక్షభవనం పేర్కొంది. అంతకుముందే అవినీతిపరులు, అసమర్థులైన రష్యన్ కమాండర్లను తొలగించేందుకు తాము మాస్కోదిశగా మార్చ్‌చేపట్టామని ప్రిగోజిన్‌ప్రకటించిన సంగతి తెలిసిందే. బెలారస్ అధ్యక్షుడు జోక్యంతో ఇపుడు వాగ్నార్‌చీఫ్ మెత్తడినట్లు తెలుస్తోంది.

**బెలారస్‌కువెళ్లిన ప్రిగోజిన్:** మొత్తంగా బెలారస్ రాయబారంతో రోస్తోవన్‌నగరంలో ఉన్న వాగ్నార్‌చీఫ్ బెలారస్‌కు వెళ్లినట్లు వేగులు సమాచారం అందించారు. ఆతడి గ్రూపులోని కిరాయి సైన్యం మొత్తం ఆక్రమించుకున్న నగరాలను వీడి సరిహద్దుల్లోని స్థావరాలకు వెళ్లినట్లు ఆప్రాంత గవర్నర్ వెల్లడించారు. రోస్తోవ్ నగరం వీడే సమయంలో వాగ్నార్ దళాలు గాల్లోకి కాల్పులు జరిపి సంబరాలు చేసుకున్నాయి. బెలారస్ రాయబారంతోనే వాగ్నార్ చీఫ్ వెనక్కి తగ్గారు. రష్యాలోని కీలక రహదారులపై విధించిన ఆంక్షలు తొలగించారు. దక్షిణ రష్యానుంచి రాజధాని మాస్కోవైపు ఉన్న మార్గాలన్నింటినీ మూసివేసారు. రోస్తోవ్, వోరెనెజ్, లిప్‌స్టెక్‌ప్రాంతాల్లోని రోడ్లను ప్రభావితంచేసాయి. మాస్కోకు సమీపంలో ఉన్న రోడ్లపైనే ఈ ఆంక్షలు విధించారు.



**చెచెన్‌నేత కదిరోవ్ ఆగ్రహం:** వాగ్నార్ చీఫ్ ప్రిగోజిన్‌కు గర్వం పెరిగిపోయిందని ఇది ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని చెచెన్ నాయకుడు రంజాన్ కదిరోవ్ స్పందించారు. వరుసగా వ్యాపారాల్లో నష్టాలను చవిచూడటంతో ఆగ్రహం అదుపు తప్పి ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు. ప్రిగోజిన్‌తో తాను మాట్లాడానని, వ్యాపార లక్ష్యాలను వదిలి పెట్టాలనికోరానని, జాతీయ ప్రాముఖ్యం ఉన్న అంశాల్లో వాటిని కలపకూడదని సూచించినట్లు చెప్పారు. ఆతడు తన మాట విన్నాడని భావించానని, కానీ కోపం ఆతడిని అదుపు తప్పేలాచేసిందని, కిరాయి సైనికుల నిర్ణయాలు హుందాగా ఉండాలని, లేకుంటే వినాశనానికి దారితీస్తాయని కదిరోవ్ హెచ్చరించారు.

## బెంగాల్‌లో రెండురైళ్లు ఢీ: పట్టాలు తప్పిన 12 బోగీలు



**కోల్‌కత్తా, జూన్ 25:** పశ్చిమబెంగాల్‌లోని బంకురాలో రెండు గూడ్స్‌రైళ్లు ఢీకొన్నాయి. ఈ ఘటనలో 12 బోగీలు పట్టాలు తప్పాయి. ఆదివారం తెల్లవారు ఝామున నాలుగు గంటలప్రాంతంలోజరిగిన ఈసంఘటనలో 12 బోగీలు ట్రాక్ తప్పాయి. వందా స్టేషన్‌లో ఓరైలును మరో రైలు వెనకనుంచి ఢీకొట్టడంతో ఈఘటన జరిగింది. ఈ ఘటనలో ఓ గూడ్సురైలు డ్రైవరుకు స్వల్పంగా గాయాలయ్యాయి. ప్రమాదసమయంలో గూడ్సురైళ్లు ఖాళీగా ఉన్నాయి. అయితే రైళ్లు రెండూ ఒకే ట్రాక్‌పైకి ఎలా వచ్చాయన్న విషయంలో ఇప్పటికీ స్పష్టత రాలేదు. ప్రమాదంలో అడ్రా డివిజన్‌లోరైళ్లరాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పట్టాలు తప్పిన బోగీలను తొలగించి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించే పనులుచేపట్టారు. కాగా ఈనెల 2న ఒడిశాలోమూడు రైళ్లు ఢీకొన్న ఘటనలో దాదాపు 292 మందిప్రాణాలుకోల్పోయారు. వందలాదిమందిప్రాణాలు కోల్పోయారు. దేశంలోని అతిపెద్ద రైలుప్రమాదాల్లో ఒకటిగా మిగిలిపోయింది.

## యెల్లోనదిపై వంతెన కూలి నదిలోపడిన రైలు



**కొలంబస్, జూన్ 25:** మోంటానాలోని ఎల్లోస్టోన్ నదవిపై నిర్మించిన వంతెన కుప్పకూలడంతో రవాణా సామగ్రితో వెళుతున్న గూడ్స్‌రైలు నదిలోకి పడిపోయింది. ఈ రైలులో ప్రమాదకర రసాయనాలు ఉండటంతో కొన్నిబోగీలు మొత్తం నదిలోపడిపోయాయి. మోల్టెన్ సల్ఫర్; ఆస్ఫాల్ట్‌వంటి రసాయనాలను ఈ గూడ్సు రైలులో రవాణాచేస్తున్నారు. ఈ ప్రమాదంతో ఈనదినుంచి మంచినీటిని తీసుకెళ్లకుండా అధికారులు నిలిపివేసారు. ఉదయం ఆరు గంటలకు జరిగిన ఈప్రమాదం వల్ల ఎలాంటి హాని జరగలేదు. నదిలోకూలిపోయిన ట్రైన్ బోగీలనుంచి పసుపురంగులో ఉన్న ద్రవం లీక్ అవుతున్నట్లు గుర్తించారు. ఈప్రమాదం వల్ల రైలు సిబ్బందికి కూడా ఎలాంటి ప్రాణహాని లేదని కొంత ప్రమాదకర రసాయనం నదిలో కలిసిందని మొత్తం మూడు బోగీల్లో ఆల్ఫాల్ట్, మరో నాలుగింటిలో సల్ఫర్ రవాణా అవుతోంది. ఇవన్నీ కూడా నదిలో కూలిపోయాయి. ఈ వంతెన కూలిపోవడం వల్లఫైబర్ అప్టిక్ కేబుల్‌కూడా దెబ్బతిన్నది. ఈ కేబుల్‌ద్వారానే ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగింది. గ్లోబల్‌నెట్‌కు సంబంధించిన కేబుల్ దెబ్బతిన్నట్లు సంస్థ ప్రకటించింది. మోంటానామీదుగా ఇదే అత్యంత పొడవైన ఇంటర్నెట్‌కేబుల్ అని గ్లోబల్‌నెట్ కస్టమర్లు అందరికీ నెట్ అంతరాయం కలుగుతుందని వివరించారు. వంతెన కూలిపోవడానికి కలకారణాలను అన్వేషిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గత ఏడాది యెల్లోస్టోన్ నదికి వచ్చిన వరదలకారణంగా పరిసరాల్లోని ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. యెల్లోస్టోన్ నేషనల్‌పార్క్‌న పరిసరాల్లోని మోంటానా పట్టణాలన్నింటిపైనా వరద ప్రభావం పడింది.

## ధాన్యం కొనుగోలు వ్యవహారంపై

# కాంగ్రెస్ డిమాండ్‌ను తిరస్కరించిన ఎఫ్‌సిఐ

### ఇది కేంద్రం కక్షపూరిత చర్య: ఎంపి జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ, జూన్ 25:** ఓపెన్ మార్కెట్ సేల్ స్కీం (ఒఎంఎస్ఎస్) ద్వారా బియ్యం కొనుగోలుపై విధించిన పరిమితి నిర్ణయంపై పునరాలోచన చేయాలన్న ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల డిమాండ్‌ను ఎఫ్‌సిఐ తిరస్కరించిందని ఆదివారం ఇక్కడ కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నది. ఈ చర్య ప్రధానమంత్రి నరేంద్రమోడీ కర్ణాటకకు కల్పించిన దుర్భాగ్యమని వ్యాఖ్యానించింది. కేంద్ర ప్రభుత్వం కర్ణాటక రాష్ట్రం అమలు చేస్తున్న అన్నభాగ్య 2.0 పథకాన్ని నీరుగారుస్తున్నది. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకంలోని లబ్ధిదారులకే మళ్లీ రాష్ట్రాల పథకాలు లబ్ధి చేకూర్చాలనుకుంటున్నాయని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఎఫ్‌సిఐలో అన్ని రాష్ట్రాల నుంచి సేకరించిన బియ్యంలో 95 శాతాన్ని క్వింటాల్‌కు రూ. 3,400 చొప్పున ఈ యేడాది జనవరి 1 నుంచి మే 24 వరకు కర్ణాటకలోని బిజెపి ప్రభుత్వం ఎత్తేసిందని, దీని వెనక బహుశా ప్రధాని మోడీజీ ఆశ్వీరాదం ఉందేమోనని కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి, ఎంపి జైరామ్‌రమేశ్ అన్నారు. ఎప్పుడైతే కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయిందో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా బెదిరించినట్టే ఆశీర్వాద్ పథకాన్ని తక్షణమే ఉపసంహరించుకున్నారని ఆయన దుయ్యబట్టారు. అలాగే రాష్ట్రాలకు ఉద్దేశించిన ఒఎంఎస్ఎస్‌ను కొనసాగించరాదన్న నిర్ణయాన్ని కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొనే తీసుకున్నట్లు ఉన్నదని జైరామ్‌రమేశ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు కర్ణాటకలో అన్న భాగ్య 2.0 పథకాన్ని అమలుచేస్తున్నదని, ఆ పథకానికి కేంద్రం అడ్డంకులు కల్పిస్తున్నదని ఆయన విమర్శించారు. కర్ణాటకలోని ఎఫ్‌సిఐ జనరల్ మేనేజర్ బియ్యం అమ్మకం ముందస్తు ఆర్డర్‌ను ఈ నెల 12న ఉపసంహరించుకున్నారని ఆ తర్వాత రెండు రోజులకే ఈ నెల 14



జైరాంరమేశ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఎఫ్‌సిఐ సిఎండి ఈ నెల 23న మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు వ్యాపారులు మరో రాష్ట్రంలో బియ్యం విక్రయించకూడదని షరతులు విధించారు. ఇదంతా గమనిస్తే బిజెపియేతర ప్రభుత్వాలను, ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు తమ పథకాలను అమలుచేయకుండా నిరోధించడానికేనని స్పష్టమవుతున్నదని జైరామ్‌రమేష్ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అదనపు ఐదు కిలోల ఉచిత బియ్యం పథకాన్ని దెబ్బ కొట్టడానికే కేంద్ర ప్రభుత్వం ఇట్వుంటి దుందుడుకు చర్యలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు. నిజం చెప్పాలంటే ఎఫ్‌సిఐ వద్ద కర్ణాటక సర్కారు అవసరాలకు మించి బియ్యం నిల్వలు ఉన్నప్పటికీ. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఉన్న అన్ని మార్గాలను మూసేయడానికే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యత్నిస్తున్నదని ఎంపి జైరామ్ రమేష్ దుయ్యబట్టారు.



## సైన్యాన్ని అడ్డుకున్న 1200 మంది మహిళలు

### మిలిటెంట్లను వదిలిపెట్టిన అధికారులు

**ఇంఫాల్, జూన్ 25:** మణిపూర్‌లో జాతులమధ్య రగులుతున్న వైరం మరింత తీవ్ర స్థాయికి చేరుతోంది.కంగ్లీయావోల్ కన్నలుప్ మైతీ మిలిటెంట్‌గ్రూప్‌సభ్యులు దాక్కున్న ఇంఫాల్ ఈస్ట్‌లోని ఇథమ్‌గ్రామాన్ని భద్రతా బలగాలుచుట్టుముట్టాయి. ఈసమయంలో మహిళల నేతృత్వంలోని అల్లరిమూక సైన్యానికి అడ్డుగా నిలిచింది. దీనితో పౌరుల ప్రాణాలను పణంగా పెట్టకుండా సైన్యం ఆయుధాలు స్వాధీనం చేసుకున్న మందుగుండు సామగ్రిని స్వాధీనంచేసుకున్న సైన్యం మిలిటెంట్లను వదిలిపెట్టింది. మైతీ మిలిటెంట్‌గ్రూప్ 2015లో ఆరు డోగ్రా యూనిట్‌పై దాడి సహా అనేక దాడుల్లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఇథమ్‌లోప్రతిష్టంభన రోజంతా కొనసాగింది. గ్రామంలో దాక్కున్నవారిలో డోగ్రా మెరుపుదాడికి ప్రధాని సూత్రదారి మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది మెయిరంగ్థెం తంబ అలియాస్ ఉత్తమ్‌కూడా ఉన్నట్లు వారన్నారు. మొత్తం 1500మందికిపైగా గుంపు సైన్యాన్ని చుట్టుముట్టి ముందుకువెళ్లకుండా అడ్డుకుందని చట్టప్రకారం భద్రతాదలాలు ఆపరేషన్ కొనసాగించేందుకు వెళ్లనీయాలని పదేపదే విజ్ఞప్తిచేసినా వారు కదలిపోలేదని అందువల్లనే వెనక్కుతగ్గాల్సి వచ్చిందన్నారు. మణిపూర్ కల్లోల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరక్కూడదన్న నిర్ణయంతోనే సైన్యం వెనక్కితగ్గాలని నిర్ణయించిందని అధికారులు వెల్లడించారు. మైతీ,కుకీలమధ్య జరుగుతున్న తెగలపోరులో ఇప్పటి వరకూ 115 మందివరకూ చనిపోయారు. మూడువేలమం దికిపైగా గాయపడ్డారు. నాలుగువేల ఇళ్లు ధ్వంసం కాగా 40 వేలమందికిపైగా ఇళ్లను వదిలిపెట్టి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లిపోయారు.



## టేకాఫ్‌కుముందు విమానం టైరుకు మంటలు!

**హాంకాంగ్, జూన్ 25:** చైనా స్వయంప్రతిపత్తి ప్రాంతం హాంకాంగ్ ఎయిర్‌పోర్టులో పెనుప్రమాదం తప్పింది. లాస్‌ఏంజెల్స్‌కు బయలుదేరిన కాథే పసిఫిక్ విమానంలో సాంకేతిక లోపం గుర్తించిన వెంటనే పైలట్ టేకాఫ్‌ప్రక్రియను మధ్యలోనే ముగించాడు. తర్వాత విమానంనుంచి ప్రయాణీకులను అత్యవసరంగా కిందకు దించేసమయంలో 11మంది గాయపడ్డారు. స్లైడ్స్‌పై జారుతూ కిందకు దిగే ప్రయత్నంలో గాయపడ్డారు. వీరికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటి వరకూ తొమ్మిది మంది డిశ్చార్జి అయ్యారు. విమానం టైరు మంటల్లో చిక్కుకోవడం తాముచూసామని కొందరు వెల్లడించారు.ప్రమాదసమయంలో విమానంలో మొత్తం 17మంది సిబ్బంది, 293 మందిప్రయాణీకులున్నారు. మా అందరికీ భయం వేసిందని, విమానం దిగిపోవాలని పైలట్‌చెప్పడంతో విమానంలో ఒక్కసారిగా కలకలంరేగిందని, కొందరు భయంతో కేకలువేసారని, మేమంతా తీవ్ర ఆందోళనకు లోనయినట్లు ప్రయాణీకులు తెలిపారు. నాకు వెన్నులోంచి వణుకు ఉట్టిందని, ఎమర్జెనీ తలుపులు తెరుచుకున్నాక మేం స్లైడ్స్‌పై జారుతూ కిందకు దిగేశామని ఒక ప్రయాణీకురాలు వివరించింది. అయితే ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

# తోడేళ్లు గుంపుగా వచ్చినా సింహం సింగిల్ ఫైటే!

### విపక్ష కూటమి సమావేశంపై కేంద్ర మంత్రి స్మృతి జోకులు

**ఇండోర్, జూన్ 25:** ప్రతిపక్షాల మహాకూటమి సమావేశంపై కేంద్ర మంత్రి స్మృతి ఇరాని జోకులు పేల్చారు. తోడేళ్లే గుంపుగా వస్తాయని ఎద్దేవాచేసారు. ప్రతిపక్షాల సమావేశం లక్ష్యం ప్రధాని నరేంద్రమోడీ కాదని దేశ ప్రజల ఖజానా అని ఆరోపించారు.మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోజరిగిన కార్యక్రమంలో స్మృతి ఇరాని మాట్లాడుతూ తోడేళ్లు వేటకు వెళ్లినపుడు గుంపులుగా బయటకు వెళతాయని, కానీ తోడేళ్లు సింహాన్ని వేటాడటం అసాధ్యం. తల్లులు, అక్కచెల్లెళ్ల ఆశీర్వాదం ఉన్న సింహాన్ని తోడేళ్లు ఎలా వేటాడతాయని అన్నారు. పాట్నాలో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్‌పార్టీలమధ్య పొత్తుకనిపించింద.ఇ కానీ కేరళలో మాత్రం కాంగ్రెస్ అధ్యక్షుడిని కమ్యూనిస్టు పార్టీ జైలులో పెట్టింది. అలాగే బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ లాలూప్రసాద్‌యాదవ్ పాదాలను తాకారు.



కానీ ఇదే మమత గతంలో పార్లమెంటు లోనలే లాలూ అవినీతిపరుడని అన్నారని మండిపడ్డారు. పాట్నాలోజరిగిన సమావేశంలో మొత్తం 17 ప్రతిపక్ష పార్టీలుపాల్గొన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి ఐక్యంగా పోరాడాలని తమ విభేదాలను పక్కనపెట్టి పనిచేయాలని తీర్మానిం చాయి. ఈ కూటమికి పిడిఎగా పేరు పెట్టారు. జులైనెలలో సిమ్లాలో జరిగే సమావేశంలో అధికారికంగా ఈపేరుప్రకటిస్తామని ప్రతిపక్షాలు చెపుతున్నాయి.

## ప్రజాసామ్యచరిత్రలో చీకటిరోజులు

### 48 యేళ్లనాటి ఎమర్జెన్సీ కాలంపై ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూన్ 25:** ప్రజాస్వామ్య భారత్‌లో 48 ఏళ్లనాటి అత్యవసరపరిస్థితి చీకటిరోజులను ఎన్నటికీ మరిచిపోలేమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఆనాటి చీకటిరోజులు ప్రతిఘటించి అమరులైన పౌరులకు నివాళి ఘటిస్తూ ప్రజాస్వామ్య చరిత్రలో జూన్ 25వ తేదీని దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే అత్యంత అంధకారమైన రోజు అని ఆయన వర్ణించారు. ఆదివారం 25వ తేదీ అత్యవసరపరిస్థితి విధించిన రోజు కావడంతో నేటికి సరిగ్గా 48 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాటిప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 1975 జూన్ 25వ తేదీ దేశంలో అత్యవసరపరిస్థితిని విధించిన సంగతి తెలిసిందే. ఎమర్జెన్సీడేను పురస్క రించుకుని ప్రధాని తన ట్విట్టర్‌లో వ్యాఖ్యలు చేసారు. ఇదొక మరిచిపోలేని దుర్ఘటన అని దేశ చరిత్రంలోనే అత్యంత దుర్దినమని, రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించిన రోజని అన్నారు. ఆనాటి పోరాటంలో ఈ అత్యవసరపరిస్థితులను ఎదుర్కొని ప్రతిఘటించిన వీరులందరికీ ఆయన నివాళి అర్పించారు. అలాగే ప్రజాస్వామ్య స్ఫూర్తితో పోరాడి అమరులైన వారిని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసారు. 1975 జూన్ 25నుంచి 1977 మార్చి 21వ తేదీవరకూ దేశంలో అత్యవసర పరిస్థితి కొనసాగింది. స్వతంత్ర భారత చరిత్రలో ఇదొక వివాదాస్పద సమయంగా మారిపోయింది. దేశంలో అంతర్గత అల జడి పెరిగిందన్న కారణంతో ఆనాడు ప్రధాని ఇందిరగాంధీ దేశంలో అత్యవసరపరిస్థితిని ప్రకటించారు. సుమారు రెండేళ్లపాటుసాగిన ఈ కాలంలో అనేకమంది ప్రతిపక్ష నాయకులను అరెస్టులుచేసారు. పౌరహక్కులపై అణిచివేత, పత్రికలపై సెన్సార్‌షిప్ యథేచ్ఛగా కొనసాగింది.

## తన ఛాంబర్‌లో దక్షిణద్వారం తెరిపించిన సిఎం సిద్ధరామయ్య



**బెంగళూరు,జూన్ 25:** అసెంబ్లీఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత పాలనపగ్గాలుచేపట్టిన సిద్ధరామయ్య సాహసనిర్ణయం తీసుకున్నారు. సుదీర్ఘకాలంగా మూసివేసిన సిఎం ఛాంబర్ ద్వారాలను తెరిపించారు. వాస్తునిపుణులను సంప్రదించి వారిసూచనలమేరకు విధానసౌదలోని తన ఛాంబర్‌లో మార్పులుచేర్పులుచేయించారు. ఛాంబర్‌లో అడుగుపెట్టడానికి ఇప్పటివరకూ అందుబాటులో ఉన్న ద్వారాన్ని మూసివేసారు. దానికి బదులు దక్షిణద్వారాన్ని వినియోగంలోకి తెచ్చారు. ఐదేళ్లుగా మూతపడి ఉన్న ఈ ద్వారం వాస్తుపూజలునిర్వహించిన అనంతరం తెరిచారు. సిద్ధరామయ్యఈ ద్వారంనుంచే తన ఛాంబర్‌లోకి ప్రవేశించారు. ప్రజల సంక్షేమం పట్ల శ్రద్ధపరిపాలనలో నిజాయితీ కర్తవ్యం పట్ల విధేయత మనలో ఉంటే వాస్తుకూడా చిన్నబోతుందని సిఎం సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. వాస్తుదోషాలకారనంగా ఐదుసంవత్సరాలుమూతపడిన విధానసౌధలోని ముఖ్యమంత్రి కార్యాలయం దక్షిణద్వారాన్ని ఈరోజు తెరిచామని ఆయన తెలిపారు. గతంలోని ముఖ్యమంత్రులు పలు వాస్తుదోషాలుచూపించి ఈ ద్వారాన్ని మూసివేసారు. అలాగే పడమటివైపు ఉన్న ద్వారాన్ని కూడా పలు సంవత్సరాలుగా మూసి ఉంచారు. మాజీ సిఎం యెడియూరప్ప అయితే తన పేరులో అదనపు అక్షరం మార్చుకుని వాస్తుదోషం లేకుండాచేసుకున్నట్లుప్రకటించారు.

## కిడ్నాప్ అనుకుని ఉబెర్ డ్రైవర్‌పై కాల్పులు



**టెక్సాస్,జూన్ 25:** కిడ్నాప్ అయ్యాననుకుని అపోహపడిన ఒక మహిళ ఉబెర్ డ్రైవర్‌పై కాల్పులు జరిపింది. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన మహిళ ఫోబే కోపాస్ ఉబెర్ ట్యాక్సీలో ప్రయాణిస్తుండగా తాను కిడ్నాప్ అయ్యానేమోనన్న అను మానం కలిగింది. తనను మెక్సికో తీసుకెళ్లిపోతున్నాడని భ్రమపడింది. ఆ వెంటనే మరేం ఆలోచించకుండా తుపాకీతో కాల్పులు జరిపింది. పోలీసులు ఆమెపై నేరపూ రిత దాడికి పాల్పడిన అభియోగాలు నమోదుచేసారు. 1.5 మిలియన్ డాలర్ల బాం డ్‌పై విడుదల చేసారు. కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డ్రైవర్‌కు బుధవారం లైఫ్ సపోర్టు తొలగించినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు. పోలీసుల వివ రాలప్రకారం కెంటకీకి చెందిన నిందితురాలు కోపాస్ టెక్సాస్‌లో తన బాయ్ ఫ్రెండ్‌ను కలిసేందుకు వచ్చింది. స్థానిక కేసినో వద్ద ఉన్న తన బాయ్‌ఫ్రెండ్‌ను కలిసేందుకు ఉబెర్ ట్యాక్సీ ఎక్కినట్లు దర్యాప్తులో తెలిపింది.

## విద్యుత్‌షాక్‌కు గురై రైల్వేస్టేషన్‌లో యువతి మృతి

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశరాజధాని రైల్వేస్టేషన్‌లో ఒక మహిళకు విద్యుత్‌షాక్ తగిలి మృతిచెందింది. అకాల భారీ వర్షాలతో రైల్వేస్టేషన్‌లో పేరుకున్న భారీ వర్షాలకు ఆమెకు విద్యాదాఘాతం తగిలింది. తూర్పుఢిల్లీలోని ప్రీత్‌విహార్‌కు చెందిన సాక్షి అహూజా ఉదయం 5.30 గంటలకు మరో ఇద్దరుమహిళలు, ముగ్గురుచిన్నారులతో కలిసి రైల్వేస్టేషన్‌కు వచ్చింది. నడిచేందుకు పక్కనే ఉన్న ఒక విద్యుత్ స్తంభాన్ని ఆసరాచేసుకోవడంతో ఆమకు వెంటనే షాక్ తగిలి అక్కడికక్కడే కుప్పకూలింది. అక్కడే ఉన్న పలువురు ప్రయాణీకులు ఆమెను వెంటనే ఒక ఆసుపత్రికి తీసుకునివెళ్లారు. చికిత్స పొందుతూ ఆమె మృతిచెందిందని వైద్యులు తెలిపారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ ఎగ్జిట్ నంబర్‌వన్ వద్ద ఈసంఘటన జరిగింది. తామక్కడికి చేరుకునేసరికి ఆమహిళ స్పృహతప్పి పడి ఉందని పోలీసులు తెలిపారు. సాక్షి అహూజా సోదరి మాధవి చోప్రా ఆమెను ఎల్‌హెచ్ఎంసి ఆసుపత్రికి తీసుకెళ్లిందని అక్కడకు వెళ్లేసరికే ఆమె చనిపోయిందని వైద్యులు తెలిపినట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంపై సాక్షి సోదరి ఫిర్యాదులుచేసింది. దీనిపై కూడా కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. సాక్షి తండ్రి లోకేష్ కుమార్ చోప్రా కూడా అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. మేం చండీఘర్‌కువెళుతున్నామని, తాను పార్కింగ్



ప్రాంతంలో ఉన్నానని, ఆసమయంలోనే తన కుమార్తె సాక్షి అహూజా విద్యుత్‌షాక్‌కు దురయి మృతిచెందిందన్న సమాచారం అందిందని ఇదంతా కేవలం రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్‌స్తంభం దిగువభాగంలో పడి ఉన్న విద్యుత్ వైర్లనుంచే ఆ ప్రమాదం సంభవించిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.



ప్రహరిగోడను కూల్చుతున్న ఎమ్మెల్యే కూతురు తుల్జాభవానిరెడ్డి తదితరులు

## జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి కబ్జాకు ఆయన కూతురు క్షమాపణ

### ప్రహరీని కూల్చేసిన తుల్జాభవానిరెడ్డి

### మళ్లీ చేర్యాల మున్సిపాలిటీకి ఇస్తానంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**చేర్యాల, జూన్ 25, ప్రభాతవార్త:** చేర్యాల పెద్దచెరువు మత్తడి స్థలాన్ని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన కూతురు తుల్జాభవానిరెడ్డికి తెలియ కుండానే అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపిస్తూ ఆదివారం స్థలం చుట్టూ ఉన్న ప్రహరి గోడను స్వయంగా ఎమ్మెల్యే కూతురు తుల్జాభవానిరెడ్డితోపాటు చేర్యాల పట్టణ అఖిపక్షాల నాయకుల, స్థానికులతో కలిసి కూల్చేశారు. అనంతరం తుల్జా భవానిరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేర్యాల పెద్దచెరువు మత్తడిస్థలాన్ని కబ్జాచేసి తనకు తెలియకుండానే తనపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారన్నారు. అందుకు ఈ ప్రాంత ప్రజలను క్షమాపణ కోరుతున్నట్లు తెలిపారు. అలాగే ఈ స్థలానికి సంబంధించిన పత్రాలను కోర్టు ద్వారా ఇస్తానని ఇకముందు కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టరుకు అందజేస్తానని తెలిపారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి 70 యేళ్ల వయస్సుకొచ్చారు, తనకు వెయ్యి కోట్ల ఆస్తి ఉంది, కాని ఇలాంటి పనులు చేయడం సరైంది కాదన్నారు.

## దగాపడిన మున్నూరుకాపులకు న్యాయం చేయాలి

### రాష్ట్ర బలహీన వర్గాల సమితి అధ్యక్షుడు ఉగ్గే శ్రీనివాస్‌పటేల్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దశాబ్దాలుగా దగాపడ్డ మున్నూరుకాపు కులానికి ఇప్పటికైనా న్యాయం చేయాలని తెలంగాణ బలహీన వర్గాల సమితి అధ్యక్షులు ఉగ్గే శ్రీనివాస్‌పటేల్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ బలహీన వర్గాల సమితి ఆధ్వర్యంలో మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి శ్రీనివాస్‌పటేల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎందరో మున్నూరుకాపు సోదరులు ప్రాణాలకు తెగించి పోరాడారని గుర్తు చేశారు. బీసీలలో సగం శాతం ఉన్న మున్నూరుకాపు ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో పేరు చివర రెడ్డి అని పెట్టుకోవటం వల్ల సమగ్రకుటుంబసర్వేలో ఓసీ అని రాయటం జరిగిందని, దీనివల్ల ఇతర బీసీ కులాలకు అందుతున్న సంక్షేమ పథకాలు మున్నూరుకాపుకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 9 మంది ఎంఎల్ఏలు, నలుగురు ఎంపీలు, ఒక మంత్రి ఉన్నప్పటికీ మున్నూరుకాపు కార్పోరేషన్ గురించి ఎక్కడా ప్రస్తావించటం లేదని వాపోయారు. మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని, మున్నూరుకాపు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, భీమా చేయాలని, తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ డీలో ఉన్న మున్నూరుకాపును బీసీ ఏ లోకి మార్చాలని, లేదా మున్నూరుకాపుల కోసం ప్రత్యేకంగా పదిశాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. మహాధర్నా కార్యక్రమంలో కార్పోరేటర్‌లు రాజ్యలక్ష్మి, లక్ష్మీనారాయణ, నాయకులు వేల్పూరి శ్రీనివాసరావు, మామిళ్ల శ్రీనివాస్, కంటె సాయన్న, కటికం మహేష్, బిళ్లకంటి శ్రీనివాస్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.




ఆదివారం బిజెపి నగర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపి కె.లక్ష్మణ్

## ఎమర్జెన్సీతో దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రాలు మృగ్యం

### రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 25, ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితి ద్వారా దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రాలు నశించాయని బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం బిజెపి నగర కార్యాలయంలో నాటి అమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలుపాలైన వారిని సన్మానించి ప్రసంగించారు. ఎమెర్జెన్సీ ఎంతో మంది జీవితాలను నాశనం చేసిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమర్జెనీ కాలంలో ప్రజలు భయంకరమైన పరిస్థితులు అనుభవించారని అన్నారు. బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు మాట్లాడుతూ నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ భారతీయ ప్రజాస్వామ్యానికి చీకటి రోజనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ఎంపి భారతీభేన్ షియాల్, గద్వాల్ జిల్లా పార్టీ ఇంచార్జ్ వెంకటరెడ్డి, సికింద్రాబాద్ జిల్లా ఇంచార్జ్ నాగూరావు నామాజీ, సూర్యప్రకాశ్ సింగ్, కార్పోరేటర్లు వై.అమృత, ఉమా రమేశ్‌యాదవ్, అనంతలక్ష్మి, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆర్టీసి టి-9 టికెట్లు

### సంస్థ యాజమాన్యం కసరత్తు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసీ)లో ఇటీవల ప్రవేశ పెట్టిన టీ-9 టికెట్ ఆఫర్‌ను అన్ని వర్గాల ప్రయాణీకులకు విస్తరించేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నెల 18వ తేదీ నుండి తెలంగాణలోని పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, వృద్ధుల కోసం సంస్థ యాజమాన్యం ప్రత్యేకంగా టీ-9 టికెట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 60 కిలోమీటర్ల లోపు ప్రయాణించే అవకాశం ఉన్న ఈ టీ-9 టికెట్ ధర 100 రూపాయలు కాగా, ఇది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ చెల్లుబాటు అవుతాయి. ఈ టికెట్‌తో బస్సులలో ప్రయాణికులకు ఒక్కో టికెట్‌పై 20 రూపాయల నుండి 40 రూపాయల వరకూ ఆదా అవుతోందని ఆర్టీసీ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా టీ-9 టికెట్‌లకు మంచి స్పందన వస్తున్నట్లు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా అన్ని విభాగాల్లోని బస్సు ప్రయాణీకుల నుండి ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసించే వారి నుంచి భారీ స్పందన వస్తోంది. ఈ ఆఫర్‌ను పురుషులకు కూడా పొడిగించాలని, అంతేకాకుండా ప్రస్తుతం అమలు చేస్తున్న 15 గంటల సమయాన్ని పెంచాలని వివిధ వర్గాల నుండి విజ్ఞప్తులు వస్తున్నట్లు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల వారికి అమలు చేసే దిశగా సంస్థ అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## ఆత్మీయ భవనాలకు ఎంతో విలువైన భూములు

### స్వరాష్ట్రంలో గౌడ్ల సంక్షేమానికి పెద్దపీట: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (నార్సింగి), జూన్ 25, ప్రభాతవార్త :** బడుగుల ఆత్మీయ భవన నిర్మాణాల కోసం సిఎం కెసిఆర్ రూ.10.వేల కోట్ల విలువచేసే భూములను కేటాయించి ఆదుకుంటున్నారని క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గండి పేట మండలం కోకాపేట్‌లో గౌడ్ల ఆత్మీయ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గౌడ్లపై సవతితల్లి ప్రేమను ఒలకబోశాయని, కల్లును హైదరా బాద్‌లో నిషేధించాయన్నారు. స్వరాష్ట్రంలో కల్లు దుకాణాలపై ఎక్సైజ్ వేధింపులు ఆపా మని, వైన్‌షాపులలో 15 శాతం రిజర్వేషన్‌ను కల్పించామన్నారు. నీరా పాల సీని తీసుకువచ్చి గౌడ్ల ఆదాయాన్ని పెంచేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వ హిస్తున్నామని, ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతు న్నామన్నారు. తాటిచెట్టుపై గీత కార్మికులు చనిపోతే రూ.5 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే పొట్టి తాటిచెట్లను నాటబోతున్నామని, చెట్ల పైకి సులువుగా ఎక్కే మిషన్లను కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కల్లును గౌడ్లు కల్తీ చేయబోరని, కల్లుబార్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు తెలంగాణలో రూ.1200 కోట్లను పెన్షన్‌గా గౌడ్లకు ఇచ్చామని గుర్తు చేశారు. మన కోసం ఇంతచేస్తున్న బిఆర్ఎస్ సర్కారుకు మనమంతా అండగా నిలువాల్సిన అవసరం ఉందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.



ఆదివారం కోకాపేటలో గౌడ్ల ఆత్మీయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్ తదితరులు

## బొగ్గుగని కార్మికుల వేతనాల పెంపు

### బేసిక్‌లో కనీసం 10 శాతం, అలవెన్సుల్లో 25 శాతం పెరుగుదల

### కార్మిక సంఘాలతో కుదిరిన ఒప్పందానికి కేంద్రం ఆమోదం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** బొగ్గు గని కార్మికులకు వేతనాలు భారీగా పెరగనున్నాయి. కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ సంస్థల పరిధిలోని నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల జీతాల సవరణపై కార్మిక సంఘాలతో కుదిరిన ఒప్పందానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదాన్ని తెలిపింది. ఈ పెరిగిన వేతనాలు 2021 జూలై నెల నుండి వర్తించేలా వేతన సవరణ అమలు కానుంది. ఈ మేరకు ఈ విషయాన్ని కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ ప్రకటించింది. పెంచిన వేతనాల నిమిత్తం 21 నెలల కాలానికి అంటే 2021 జూలై 1 నుండి 2023 మార్చి 31 వ తేదీ వరకూ మొత్తం 9,252.24 కోట్ల రూపాయలను ఇప్పటికే కోల్ ఇండియా ప్రత్యేకంగా కేటాయించింది. బేసిక్, వేరియబుల్ డియర్‌నెస్ అవెన్స్ (వీడీఏ), స్పెషల్ డియర్‌నెస్ అలవెన్స్ (ఎస్‌డీఏ)లో కనీసం 19 శాతం పెరుగుదల ఉండేలా కనీస గ్యారెంటెడ్ బెనిఫిట్ సౌకర్యాన్ని కల్పించారు. ఇతర అలవెన్సుల్లో 25 శాతం పెరుగుదల ఉండనుంది. ఈ మేరకు మే నెలలో కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ యజమాన్యాలు, ఐదు కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య ఒప్పందం జరిగింది. ఈ కారణంగా దేశ వ్యాప్తంగా మొత్తం 2.81 లక్షల మంది బొగ్గు గని కార్మికులకు లబ్ది చేకూరనుంది.

## అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాధనం దుర్వినియోగం

### ● టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పాలనలో ప్రజాప్రతినిధులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారని ..అమర వీరుల త్యాగాలతో ఏర్పాడిన తెలంగాణలో కెసిఆర్ కుటుంబం భోగం అనుభవిస్తుందని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ సమాఖ్య అధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వ హించారు. దీనికి ప్రొఫెసర్ కోదండరాంతోపాటు రిటైర్డ్ ఐపిఎస్ అకునూరి మురళి, జస్టిస్ చంద్రకుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భం గా కోదండరాం మాట్లాడుతూ దేశంలో కెసిఆర్ లాంటి అరాచక పాలన ఎక్కడా లేదని ఆయన విమర్శించారు. ప్రజల భూమిని 50లక్షలకు కొనుగోలు చేసిన బిఆర్ఎస్ నేతలు అధికారాన్ని అడ్డు పెట్టుకుని 8కోట్లకు అమ్ముకుం టున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అడ్డుగోలుగా దోచుకున్నారని విమర్శిం చారు. మిషన్‌భగీరథ పథకంలో ..పాలను పిండినట్లు పేద ప్రజల పైసలు పిండుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఐపిఎస్ అకునూరి మురళి మాట్లాడుతూ కెసిఆర్ సిఎం కుర్చీలో కూర్చున్న 7నెలల్లోనే ప్రగతిభవన్‌ను కట్టించారని .. అలాంటిది ఎందరో మహనీయులు మేధావులు కొట్లాడి ఉద్యమంలో పాల్గొని వారి ప్రాణాలను త్యాగం చేస్తే వచ్చిన తెలంగాణలో వారికి అమరవీరుల స్థూపం కట్టడానికి తొమ్మిది సంవత్సరాలు పట్టిందన్నారు. శిలాఫలకంలో కనీసం అమరులైన వారి పేర్లు పెట్టకపోవడం విచారకరమన్నారు. మాజీ హైకోర్టు న్యామూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుందని కానీ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యమకారులపై పెట్టిన కేసులకు ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని వారిపై ఉన్న కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సుప్రీంకోర్టు న్యాయవాది నిరుప్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు విఠల్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోదండరాం, అకునూరి మురళి తదితరులు

## రామగుండం ఎన్టీపిసికి గోల్డెన్ పీకాక్ అవార్డు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** తెలంగాణలోని రామగుండం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ)కి గోల్డెన్ పికాక్ అవార్డ్-2023 లభించింది. ఎన్టీపీసీ ఎనర్జీ ఎఫీషియెన్సీ విభాగంలో ఈ అవార్డును గెలుచుకుంది. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఒడీ) సంస్థచే బెంగుళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు ఈ అవార్డ్‌ను అందచేసినట్లు ఎన్టీపీసీ అధికవర్గాలు ఆదివారం తెలిపాయి. దేశంలోనే అతి పెద్ద 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ స్థాపన, వియావాకి ఫారెస్ట్‌ను పెంపొందించడం, ఇంధన సామర్థ్యం, గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించడం, సీఓటూ ఉద్గారాలను తగ్గించడంలో ఎన్టీపీసీ చేస్తున్న కృషికిగాను ఈ అవార్డుకు ఎంపికైంది. గత నాలుగేళ్లలో ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు మూడు సార్లు గోల్డెన్ పికాక్ అవార్డును గెలుచుకోవడం సంస్థ పనితీరుకు అద్దం పడుతోందని అధికారవర్గాలు వెల్లడించాయి.

## పిఎం కిసాన్‌కు ఫేస్ అథెంటికేషన్

### ఈ కెవైసి ప్రక్రియ మరింత సులభతరం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి కేంద్ర ప్రభుత్వం ఫేస్ అథెంటికేషన్ ఫీచర్‌ను అందు బాటులోకి తెచ్చింది. దీంతో ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీని వినియోగిస్తున్న మొదటి కేంద్ర సంక్షేమ కార్యక్రమంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిలిచింది. పంట పెట్టుబడి సహాయం కోసం దేశంలోని రైతు కుంటుంబాలకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని కేంద్రం అమలు చేస్తోంది. అయితే ఈ పథకం ద్వారా అర్హులందరికీ సులభతరంగా లబ్ది అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తాజాగా పీఎం కిసాన్ యాప్‌లో ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీని వినియోగించాలని నిర్ణయించింది. పీఎం కిసాన్ లబ్దిదారులైన రైతులు తమ మొబైల్ డివైజ్‌లలో ముఖాలను స్కాన్ చేయడం ద్వారా సులభంగా ఈ కేవైసీ ప్రాసెస్‌ను పూర్తి చేయవచ్చని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా వృద్ధులకు ఈ కేవైసీ ప్రక్రియను సులభతరం చేసే లక్ష్యంతో ఫేస్ అథెంటికేషన్ ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఇందువల్ల రైతులు తమ మొబైల్ డివైజలలో ఫేషియల్ స్కానింగ్ సాయంతో ఈ కేవైసీ ప్రక్రియను చేసేందుకు వీలు కలుతుంది. ఇకపై ఫింగర్ ప్రింట్‌లు, వన్ టైమ్ పాస్‌వర్డ్‌ల వంటి ట్రెడిషనల్ అథెంటికేషన్ పద్ధతులు అవసరం లేదని స్పష్టం చేసింది.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

## దేశంలో బిజెపి మతవిద్వేష రాజకీయాలు

### సిపిఐ జాతీయకార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** దేశంలో భారతీయ జనతా పార్టీ మత విద్వే షాలను రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తూ విపక్షాల గొంతు నులిమేందుకు ఉప చట్టాన్ని తెచ్చి హింసిస్తోందని సిపిఐ జాతీయకార్యవర్గసభ్యులు,మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండ లాలకు చెందిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్‌లకు ధారా దత్తం చేస్తూ అమ్ముకు తింటున్నాడని తీవ్రంగా మోడీ విధానాలను ఎండగట్టారు. పేద ప్రజలపై ఆర్థిక భారం మోపేలా దేశంలోని ప్రభుత్వం పాలన ఉందని దుయ్యబట్టారు. మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు కార్యకర్తలు సన్న ద్ధం కావాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దీంతోపాటు హుస్నాబాద్ నియోజక వర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకు నేందుకు అన్ని గ్రామాల్లో సిపిఐ పర్యటించి ప్రజలను కలుసుకుంటుందని చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. రాబోయే ఎన్నికలలో సిపిఐ విజయానికి పార్టీ క్యాడర్ సైనికుల్లా పనిచేయాలని సిపిఐ కేడర్‌కు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంద పవన్,రాష్ట్రకౌన్సిల్‌సభ్యులు గడిపె మల్లేష్, నాయకులు జాగీరు సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిస్కంల బకాయిలు రూ.1,19,510 కోట్లు

### రుణం తీసుకునే వెసులుబాటు కల్పించిన విద్యుత్ శాఖ

### ఆర్థిక క్రమశిక్షణకై కేంద్రం కార్యాచరణ అమలు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి దేశ వ్యాప్తంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో సహా వివిధ రాష్ట్రాల పంపిణీ సంస్థల నుండి విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు మొత్తం 1,19,510 కోట్ల రూపాయల మేర బకాయిలు రావాల్సి ఉంది. ఇందులో ఇప్పటికే 28,449 కోట్ల రూపాయల మేర వాయిదా మీరిన బకాయిలు ఉన్నాయి. గత నెల మొదటి వారానికి ఉన్న ఈ మొత్తం బకాయిల్లో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు 5,855 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా, వీటిలో 1,325 కోట్ల రూపాయలు వాయిదా మీరినవి ఉన్నాయి. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) నుండి 1,703 కోట్ల రూపాయల బకాయిల్లో 249 కోట్ల రూపాయలు, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) నుండి 4,152 కోట్ల రూపాయలకు గాను 1,076 కోట్ల రూపాయల మేర వాయిదా మీరిన బాకాయిలు ఉన్నాయి.

అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, పవర్ పర్చేజ్ కో ఆర్డినేషన్ కమిటీ నుండి మొత్తం 5,868 కోట్ల రూపాయలు బకాయిలు పడగా, ఇందులో 1,484 కోట్ల రూపాయలు వాయిదా మీరినవి ఉన్నాయి. వీటితో పాటు, చత్తీస్‌ఘడ్ విద్యుత్ పంపిణీ సంస్థల నుండి 3,330 కోట్ల రూపాయలు, జమ్మూ కశ్మీర్ నుండి 8,721 కోట్ల రూపాయలు, జార్ఖండ్ నుండి 3,894 కోట్ల రూపాయలు, కర్నాటక నుండి 11,094 కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్ నుండి 6,800 కోట్ల రూపాయలు, మహారాష్ట్ర నుండి 14,174 కోట్ల రూపాయలు, రాజస్థాన్ నుండి 11,513 రూపయలు, తమిళనాడు 14,024 కోట్ల రూపాయలు, ఉత్తరప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు 5,410 రూపాయలు విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన బకాయిలను చెల్లించాల్సి ఉంది.

నెలవారీ సర్ చార్జ్‌కు లోబడి ప్రస్తుత వాయిదా మీరిన బకాయిలను ఆయా రాష్ట్రాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ బకాయిలను తీర్చడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ నుండి రుణాలు పొందే వెసులు బాటును కేంద్రం కల్పించింది. కాగా విద్యుత్ పంపిణీ సంస్థల్లో ఆర్థిక క్రమశిక్షణు తీసుకువచ్చేందుకు కేంద్రం కార్యాచరణను రూపొందించి వాటిని అమలు చేస్తోంది. ఇదే సమయంలో పంపిణీలో జరుగుతున్న నష్టాలను తగ్గించడం, ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాలను పొందడానికి, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను మిషన్ మోడ్‌లో ఏర్పాటు, ఇంధన ప్రవాహాల ఆటోమేటిక్ కొలత, శక్తి అకౌంటింగ్, మానవ ప్రమేయం లేకుండా ఆడిటింగ్ చేయడం వంటి కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటరింగ్, అనుబంధ అడ్వాన్స్‌డ్ మీటరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుతో పాటు, ఫీడర్, పంపిణీ ట్రాన్స్ ఫార్మర్ స్థాయి వద్ద ఏర్పాటు చేసే వ్యవస్థ, అధిక నష్టాన్ని గుర్తించే కార్యక్రమాలను అమలు చేస్తోంది.

అదేవిధంగా ఆర్థికభద్రత, సుస్థిరత విద్యుత్ రంగం కలిగి ఉండాలనే లక్ష్యంతో పంపిణీ సంస్థల పనితీరు ఆధారంగా, ఫలితాల ఆధారిత పథకాలను అమలు చేస్తోంది. విద్యుత్ మంత్రిత్వ శాఖ చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో నవీకరించిన పంపిణీ రంగ పథకం, విద్యుత్ (లేట్ పేమెంట్ సర్ చార్జ్, సంబంధిత వ్యవహారాలు) నిబంధనలు, విద్యుత్ సంస్కరణలు, కార్పొరేట్ గవర్నెన్స్ మార్గదర్శకాలు, విద్యుత్ ఫైనాన్స్ కార్పొరేషన్, గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ, ప్రధానమంత్రి కుసుమ్ ఆధారిత రుణ సదుపాయాలను కల్పించింది.

## నేటి నుంచి ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 25:** రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు సోమవారం నుంచి కౌన్సిలింగ్ ప్రారంభం కానుంది. ఆగస్టు 9 వరకు మూడు విడతల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కౌన్సిలింగ్ జరగనుంది. మొదట విడత కౌన్సిలింగ్‌లో భాగంగా ఈనెల 26 నుంచి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ ప్రారంభవుతుంది. వచ్చే నెల 23 నుంచి 30 వరకు మొదటి సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించున్నారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈనెల 28 నుంచి జూలై 8 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. జూలై 12వ తేదీన మొదటి విడత సీట్లు కేటాయించనున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు వచ్చే నెల 12 నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. రెండో విడత కౌన్సెలింగ్ జూలై 21 నుంచి మొదలవుతుంది. జూలై 21 నుంచి 24 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. 28న రెండో విడత ఇంజనీరింగ్ సీట్ల కేటయించనున్నారు. ఆగస్టు 2 నుంచి తుది విడత ఇంజనీరింగ్ ప్రవేశాల ప్రక్రియ మొదలు పెడతారు. ఆగస్టు 2 నుంచి 4 వరకు తుదివిడత వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునే అవకాశం కల్పించి, ఆగస్టు 7న ఇంజనీరింగ్ తుది విడత సీట్లు కేటాయిస్తారు. ఆగస్టు 7 నుంచి 9 వరకు కాలేజీల్లో చేరేందుకు అవకాశం కల్పిస్తారు. ఆగస్టు8న స్పాట్‌అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు.

## తెలంగాణ పాలిసెట్ తొలివిడత సీట్ల కేటాయింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 25:** తెలంగాణలో ఇంజనీరింగ్,నాన్ ఇంజనీరింగ్,అగ్రికల్చర్ డిప్లొమా కోర్సుల్లో(పాలిటెక్నిక్) ప్రవేశాలకు సంబంధించి పాలిసెట్ కౌన్సెలింగ్ ఇటీవల నిర్వహించిన విషయం తెలిసిందే. తొలి విడతకు సంబంధించిన పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశాలకు సీట్లను సాంకేతిక విద్యాశాఖ ఆదివారం కేటాయించింది. తెలంగాణ వ్యాప్తంగా 116 కాలేజీల్లో 21,367 సీట్లు భర్తీ అయ్యాయి. 56 ప్రభుత్వ సంస్థల్లో 13,321 సీట్లకు గాను.... 11,648 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 1,673 సీట్లు ఖాళీగా ఉన్నాయి. అలాగే 60 ప్రైవేటు విద్యాసంస్థల్లో 16,075 సీట్లకుగాను 9,719 సీట్లు భర్తీ కాగా... ఇంకా 6,356 సీట్లు భర్తీ కావాల్సి ఉంది. మొత్తం తొలి విడుతలో 8,029 పాలిటెక్నిక్ సీట్లు భర్తీ కావాల్సి ఉంది.అయితే, పాలిటెక్నికల్ చాలా మంది విద్యార్థులు కంప్యూటర్ కోర్సుల వైపే మొగ్గ చూపారు. ఇక సీట్ల అలాట్‌మెంట్ జరిగిన విద్యార్థులు ఈనెల 29 వరకు సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ వాకాటి కరుణ సూచించారు. జూలై 1 నుంచి తుది విడుత కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## ఐటిసి చేతికి కమలాపురం బిల్ట్

### ● కార్మికులకు సెటిల్‌మెంట్ పూర్తి

**మంగపేట, జూన్ 25, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురంలో ఉన్న బిల్ట్‌ను ఐటీసీ కంపెనీ కొనుగోలు చేసినట్లు సమాచారం. గత 10రోజుల క్రితం బిల్ట్ కార్మికులకు సెటిల్‌మెంట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఫిన్ క్విస్ట్ ఫైనాన్స్ సంస్థ బిల్ట్‌ను టేకోవర్ చేసుకుంది. ఎన్‌సీఎల్‌టీ కోర్టు ధ్వారా సెటిల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేశారు. సుమారు 50మంది కార్మికులకు సెటిల్‌మెంట్ చేయలేదని సమాచారం. ఈ పరిణామాలతో కమలాపురం గ్రామానికి పూర్వ వైభవం రానుంది. గత 7 సంవత్సరాల కార్మికుల నిరీక్షణకు ఎట్టకేలకు తెర పడినట్లైంది. అసలు బిల్ట్‌ను తెరుస్తారా లేక మూస్తారా అన్నదానికి తెర పడింది. ఎన్‌సీఎల్‌టీ కోర్టు కార్మికులకు తీరని అన్యాయం చేసింది. ఒక్కో కార్మికునికి సుమారు 10 లక్షలకు పైగా జీతాలు రావాల్సి ఉండగా కేవలం రూపాయలు 50వేల నుండి 3లక్షల లోపు కార్మికులకు ఇచ్చారు. అసలు కార్మికులకు ఏవింగా సెటిల్‌మెంట్ చేశారు అన్నది ప్రశ్నార్ధకం. 50 మంది పైగా కార్మికులకు సెటిల్‌మెంట కాకపో వడం తో వారు ఎవరిని అడగాలి ఏమి చేయా లో తెలియని పరిస్థితి నెలకొందని. బిల్ట్ కనుక ఐటీసీ చేతికి వెళ్ళితే కమలాపురం గ్రామానికి మహర్దశ పట్టనుంది. త్వరలోనే కమలాపురం బిల్ట్‌కు ఫిన్ క్విస్ట్, ఐటీసీకి సంబంధించిన మేనేజర్లు త్వరలో రానున్నారు. ప్రభుత్వం, యాజమాన్యం, కోర్టు కార్మికులకు తీరనిఅన్యాయం చేసిందని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




కమలాపురం బిల్ట్

# జూలైలో తెలంగాణ టిడిపి బస్సు యాత్ర ప్రారంభం

### శ్రేణులను సమాయత్తపరచడమే లక్ష్యం: కాసాని జ్ఞానేశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 25:** జూలైలో తెలంగాణ టిడిపి బస్సు యాత్రను ప్రారంభించేందుకు సన్నదమైంది. బస్సు యాత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమాయత్తపర్చడమే ఈ బస్సు యాత్ర ప్రధాన లక్ష్యమని ఏరొనకన్నారు. ఆదివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో భువనగిరి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నేతలతో జ్ఞానేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాలన్నీ కలుపుతూ బస్సు యాత్రకు రూట్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. తుది కసరత్తు పూర్తయ్యాక రూట్ మ్యాప్‌తో కూడిన బస్సు యాత్ర షెడ్యూల్‌ను ప్రకటిస్తామన్నారు. సాధారణ ఎన్నికలు డిసెంబర్‌లో నిర్వహించే అవకాశం ఉన్నందున ఈ బస్సు యాత్ర నుంచే టిడిపి క్యాడర్ ఎన్నికలకు సిద్ధం కావాలని చెప్పారు. బస్సు యాత్రలో రాష్ట్ర ముఖ్యనేతలతో పాటు ఆయా జిల్లాల, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. బస్సు యాత్రలోనే పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీలో ఉండే అభ్యర్థులను కూడా ప్రకటిస్తామని జ్ఞానేశ్వర్ స్పష్టం చేశారు.

# 'మా' సస్పెండ్ చేసిన కరాటే కళ్యాణికి న్యాయం చేయండి

### గవర్నర్‌కు ద్రావిడ దేశం పార్టీ అధ్యక్షుడు కృష్ణారావు వినతి

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సస్పెండ్ చేసిన నటి కరాటే కళ్యాణికి న్యాయం చేయాలని తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌కు ద్రావిడ దేశం పార్టీ అధ్యక్షులు వి కృష్ణారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని రాజభవన్‌లో గవర్నర్ తమిళిసైని కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొందరు నేతలు తమ రాజకీయ లబ్ధి కోసం ఎన్టీఆర్ నటించిన శ్రీకృష్ణుడి పాత్రను పోలి ఉండేలా శ్రీకృష్ణుని విగ్రహం ఏర్పాటు చేయడం తగదని కరాటే కళ్యాణి అన్నారని, అంతకు మించి ఎవరినీ విమర్శించ లేదని గవర్నర్‌కు వివరించారు. గతంలో సినీ నటులు పోసాని కృష్ణమురళి, పృథ్వీరాజర్ వంటి వారు ఎన్ని విమర్శలు చేసినా, ఎన్టీఆర్‌ను కించపరుస్తూ లక్ష్మీస్ ఎన్టీఆర్ అనే చిత్రాన్ని తీసినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ బడుగు, బలహీనవర్గాలకు చెందన కరాటే కళ్యాణిని మాత్రం సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. అతేకాకుండా కొంతమంది కళ్యాణి ఫొటోలను మార్ఫింగ్ చేసి జుగుప్సాకరంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారని తెలిపారు. ఇకొందరు ఫోన్లు చేసి దుర్భాషలాడుతున్నారన్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అందువల్ల జోక్యం చేసుకుని కరాటే కళ్యాణికి న్యాయం చేయాలని కృష్ణారావు గవర్నర్‌ను కోరారు.

### సీనియర్ జర్నలిస్టు, ఐజెయు పూర్వ ఉపాధ్యక్షుడు

# అంబటి ఆంజనేయులు ఇక లేరు



అంబటి ఆంజనేయులు

**విజయవాడ,జూన్ 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ జర్నలిస్టు ఉద్యమాల్లోను., నూస పేపర్స్ వర్కర్స్ యూనియన్‌ల్లోను క్రియాశీలకంగా పాల్గొన్న అంబటి ఆంజనేయులు(80) ఆదివారం రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో హృద్రోగంతో చికిత్స పొందుతూ మరణించారు. ఎపీయుడబ్ల్యుజె ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాఖలో అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా పని చేసారు. ఐజెయూలో జాతీయ ఉపాధ్యక్షునిగా, ప్రస్తుతం స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ఆయన మరణం పట్ల సమాచార శాఖా మంత్రి వేణుగోపాలకృష్ణ, ఆ శాఖ పూర్వ మంత్రి పేర్ని వెంకట్రామయ్య తీవ్ర విచారం వ్యక్తం చేసాయు. ఎపీడబ్యుయుజె విజయవాడ అర్బన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావా రవి, కొండా రాజేశ్వరరావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐవి సుబ్బారావు, చందు జనార్ధన్, యూనియన్ జిల్లా వ్యవస్థాపకుడు ఘంటా విజయకుమార్, ప్రెస్‌క్లబ్బు అధ్యక్షుడు నిమ్మరాజు చలపతిరావు, ఎపీడబు ్ల్యజెఎఫ్ నగర కార ్యదర్శి కలిమికొండ సాంబశివరావు, ఎపీడబ్ల్యుయుజె ఎలక్ట్రానిక్ విభాగం నాయకుడు కె.జయరాజు, విజయవాడ ఎంఎల్‌ఏలు మల్లాది విష్ణువర్ధన్, వెల్లంపల్లి శ్రీనివాసరావు, గద్దె రామ్మోహనరావు, మాజీ మంత్రి దేవినేని ఉమా, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు బడే ప్రభాకరరావు, శ్రీరాం యాదవ్, కలిమికొండ సాంబశివరావు (కలిమిశ్రీ), దారా గోపి. ఢిల్లీబాబురెడ్డి, ఎంఎల్‌సీలు పంచుమర్తి అనురాధ, మొండితోక అరుణ్‌కుమార్, సీపీఐ నాయకులు కె.రామకృష్ణ. సీపీఎం నాయకులు సిహెచ్ బాబురావు తీవ్ర సంతాపంతెలిపారు. ఆంజనేయులు సుదీర్ఘకాలం ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌ల్లో పనిచేసారు.



ఆదివారం ఒంగోలులో జరిగిన సభలో ప్రసంగిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వీర్రాజు

### కాంగ్రెస్ నియంతృత్వం

# దేశానికి శాపం

### బిజెపి ఎపి అధ్యక్షుడు సోము వీర్రాజు

**ఒంగోలు టౌన్, జూన్ 25, ప్రభాతవార్త:** ఎమర్జెన్సీ విధించిన జూన్25ను మర్చిపోలేమని, దేశ చరిత్రలో చీకటి రోజు అని, కాంగ్రెస్ నియంతృత్వం దేశానికి శాపం అయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుఅన్నారు. స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో జరిగిన ఎమర్జెన్సీ డే సభలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఇందిరా గాంధీ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం 1975లో ఎమర్జెన్సీ విధించారని, రెండేళ్ల పాటు కాంగ్రెస్ నియంతృ త్వానికి జనం బలైపోయారన్నారు.

ఎమర్జెన్సీ విధింపును నిరసిస్తూ దేశ వ్యాప్తంగా ఉద్యమాలు జరిగాయని, 1977 ఎన్నికల్లో ఇందిరా గాంధీని ఓడించడంతో పాటు కాంగ్రెస్‌ను తరిమి కొట్టారన్నారు. అయినాబుద్ధితెచ్చుకోకుండా కాంగ్రెస్ ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసిందని, కాంగ్రెస్ విముక్త భారత్ కోసం బిజెపి ప్రయత్నాలు ఫలించాయని, అటల్‌జీ అనంతరం మోడిజీ మంచిపాలన దేశాన్ని అగ్రగా మిగా నిలిపిందన్నారు. మాజీ కేంద్ర మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ లౌకికవాద ముసుగులో కాంగ్రెస్ కపట రాజకీయాలు చేస్తున్న దని, కాంగ్రెస్ మోసాలను జనం నమ్మే పరిస్థితి లేదని, 2024లో బిజెపి గెలుపు ఖాయం అన్నారు. సభకు బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా ఇన్‌ఛార్జి సురేందర్, మాజీ శాసన సభ్యుడు దారా సాంబయ్య, రాష్ట్ర నాయకులు నిడమానూరు సూర్యకళ్యాణ్ చక్రవర్తి, లంకా దినకర్, పివి కృష్ణారెడ్డి, సెగ్గం శ్రీనివాస రావు, ప్రజాస్వామికవా దులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు రాజ్యంగా దేశాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రణాళికలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 25:** తెలంగాణ అభివృద్ధిని దేశానికి ఆదర్శంగా చూపుతూ రాబోయే ఎన్నికల మేనిఫెస్టోను బిఆర్ఎస్ రూపొందిస్తుంది. దేశాభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి ధ్యేయంగా, సంక్షేమం ఆశయంగా బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోకు రూపకల్పనకు బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సిద్ధమయ్యారు. ప్రధానంగా రైతు రాజ్యంగా దేశాన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దేశంలో సరిహద్దు దేశాల జలవివాదాలతో పాటుగా అంతరాష్ట్ర జల వివాదాలతో ఎక్కడికక్కడ సాగునీటి ప్రాజెక్టులు నిలిచిపోయే సాగుకు యోగ్యమైన భూములు బీడు బారుతున్నాయి. దేశంలో ఇప్పటికీ 65శాతం ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం కావడంతో ఈ రంగాన్ని తీర్చి దిద్దేందుకు బిఆర్ఎస్ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ దేశంలో అనేక రంగాలతో పాటు వ్యవసాయ రంగం కుదేలు ఆవడం పట్ల బిఆర్ఎసన తీవ్రంగా స్పందిస్తోంది. అభివృద్ధి ఎన్నికల అజెండాగా తెలగాణ నమూన ఆదర్శంగా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి క్షేత్ర స్థాయిలో ఎన్నికల ఘంటారావం మోగించేందు సిద్దమై బిఆర్ఎసన ఎన్నికల అజెండాను అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది.

తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన నినాదంగా ప్రజల్లోకి వెళ్లిన టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా అవతరించి వ్యవసాయం, పారిశ్రామికాభివృద్ధి, సంక్షేమం అజెండగా ప్రజల్లోకి వెళ్లేందుకుఉ సిద్ధమైంది. అనేక జల వివాదాల కారణంగా దేశంలోని 15 కోట్ల 83లక్షల 20వేల హెక్టార్ల సాగుభూమిలో కేవలం 35శాతం భూమికి సాగునీరు అందగా మిగతాది రుతు పవనాలపై ఆధారపడటంతో వ్యవసాయ రంగం ఆశించిన అభివృద్ధి సాధించడం లేదనే అభిప్రాయంతో బిఆర్ఎసన ఇప్పటికే దేశవ్యాప్త సర్వే నిర్వహించి అంతరాష్ట్ర, సరిహద్దు దేశాల జల వివాదాలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో జలవివాదాల

### ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పనకు బిఆర్ఎస్ కసరత్తు

పరిష్కారాన్ని చేర్చబోతోంది. దేశంలో నీటినిల్వ ప్రాజెక్టుల సామర్థ్యం లేకపోవడంతో ప్రతి సంవత్సరం 50వేల టిఎంసీల నీరు సముద్రం పాలవుతుందని ఇప్పటికే సిఎం కెసిఆర్ విచారం వ్యక్తం చేశారు.

జలవనరుల వినియోగానికి ప్రత్యేక ప్రణాళికను మేనిఫెస్టోలో ప్రకటించనున్నట్లు తెలిసింది. వ్యవసాయ రంగంలో తెలంగాణ మాదిరిగా దేశం స్వయం సమృద్ధి సాధించే లక్ష్యం బిఆర్ఎస్ మేనిఫెస్టోలో స్పష్టం కానుంది. పెరుగుతున్న జనాభాకు సరిపడ ఆహారభద్రత కల్పించాల్సిన బాధ్యతలను పాలకవర్గాలు విస్మరించి దిగుమతులతో భద్రత కల్పించడాన్ని బిఆర్ఎసన తీవ్రంగా ఆక్షేపిస్తోంది. దేశంలో 40 నదులు జీవనాధారంగా ఉండటంతో పాటుగా గంగా, యమున, సరస్వతి, తపతి, తుంగభద్ర, సింధు, బ్రహ్మపుత్ర, కృష్ణ, కావేరి, గోదావరి నదులు జీవనదులుగా ఉన్నప్పటికీ వాటిని కాపాడుకోవడం కోసం ప్రాజెక్టులు లేకపోవడం సమస్యగా మారింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ 18వేల 452 గ్రామాలకు విద్యుత్ సరఫరా లేక గుడ్డి దీపాలతో కాలం వెళ్లబుచ్చుతున్నాయి. దేశానికి 8.30 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం కాగా, ప్రస్తుతం ఏడున్నర మిలియన్ యూనిట్లు సరఫరా అవుతుంది. ఈ నేపథ్యంలో దేశానికి 24 గంటల విద్యుత్ సరఫరా అంశాన్ని బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చనుంది.

అలాగే నిత్యం పెరుగుతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి రాష్ట్రంలో అమలవుతున్న పారిశ్రామిక విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేసే అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి అబ్ కా బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బిఆర్ఎస్ ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ప్రధానంగా తెలంగాణ నమూనాను దేశంలో అమలు చేసి అభివృద్ధి లక్ష్యంగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు సిద్ధమైంది.

### రాజోలు జనసైనికులే

# రాష్ట్రానికి స్ఫూర్తి



మలికిపురం బహిరంగ సభలో పవన్‌కళ్యాణ్

**జనసేన అధినేత పవన్**

**జనసంద్రంగా మారిన మలికిపురం బహిరంగ సభ**

**ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా పవన్ కటౌట్**

**అమలాపురం, జూన్ 25, ప్రభాతవార్త:** రాజోలు నియోజకవర్గంలో జనసేనపార్టీ నుండి గెలుపొందిన శాసనసభ్యుడు ఓటు అనే బోటు మీద తీరం దాటేసారని, కానీ జనసైనికులు మొక్క వోని ధైర్యంతో పార్టీని ముందుకు నడిపిస్తున్నారని జనసేనాని పవన్‌కళ్యాణ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గ నాయకులతో దిండి రిసార్ట్స్‌లో ఆదివారం జరిగిన సమీక్షా సమావేశంలో పవన్ మాట్లాడుతూ రాజకీయం ముఖ్యంకాదని, నిజం ముఖ్యమన్నారు. మన ఓట్లతో రాపాక నెగ్గారని, ఆయనలా చేసిన వారిని రీకాల్ చేయాలన్నారు. వైఎస్సార్సీ విముక్తాంధ్రప్రదేశ్‌గా చేయాల్సిన బాధ్యత జనసేనపై ఉందన్నారు. రాజోలు ప్రజలు ఇచ్చిన దివిటీతో రాష్ట్రానికి వెలుగులు నింపే ప్రయత్నం జనసేన చేస్తుందన్నారు. అనంతరం రాజోలు నియోజకవర్గం మలికిపురంలో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ విజయానికి కష్టపడి పని చేయాలన్నారు. జనసేన పార్టీ నాయకులు గ్రూపు రాజకీయాలకు ప్రాధాన్యత నివ్వకుండా పార్టీ బలోపేతానికి ప్రాధా న్యత నివ్వాలన్నారు. వర్గాల పోరులో పడి పార్టీని క్రిందకు లాగవద్దని హితవు పలికారు. జనసేన పార్టీ అభివృద్ధికి కష్టపడిన ప్రతీ నాయకుడిని తాను గుర్తిస్తానన్నారు. రాష్ట్రంలో 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనపార్టీ మార్పు తీసుకొస్తుందన్నారు. ఈ సందర్భంగా మలికిపురం జన సంద్రంగా మారింది. ఎటుచూసినా ఇసుకవేస్తే రాలనంత జనం, వీర మహిళలు, అభిమానులు హాజరయ్యారు. వారాహి విజయ యాత్ర వెనుక రెండు కిలో మీటర్ల మేర బైక్ ర్యాలీ నిలిచిపోయింది. పవన్ కటౌట్ తో పాటు మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్‌చరణ్ ఫోటోలు దర్శనమిచ్చాయి. అంతకుముందు మలికిపురం సభకు విచ్చేసిన పవన్‌కు రాపాక రమేష్‌బాబు ఘన స్వాగతం పలికారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 25:** వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పెండింగ్ విషయాలు, ప్రాజెక్టులు, ప్రతిపాదనలతో ఢిల్లీ పర్యటన చేపట్టిన తెలంగాణ ఐటీ, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం తన పర్యటన ముగించుకుని హైదరాబాద్ వచ్చారు. ముగ్గురు కేంద్ర మంత్రులను కలిసినప్పటికీ కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షాను కలవకుండానే తిరిగి వెళ్లాల్సి వచ్చింది. శుక్రవారం ఢిల్లీ చేరుకున్న ఆయన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి స్కై వేల నిర్మాణానికి కంటోన్మెంట్ భూముల వ్యవహారం సహా అనేక అంశాల గురించి ఆయనతో చర్చించారు. శనివారం కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురితో పాటు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమయ్యారు. రాత్రి గం.10.15కు కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షాతో సమావేశం ఖరారైనప్పటికీ చివరి నిమిషంలో రద్దయింది.

అమిత్‌షా బిజీగా ఉన్న కారణంగా శనివారం నాటి అప్పాయింట్‌మెంట్ రద్దయినప్పటికీ, ఆదివారం అప్పాయింట్‌మెంట్ ఇస్తామని చెప్పినట్లు తెలిసింది. అయితే అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూడకుండా కెటిఆర్ ఆదివారం ఎవరినీ కలవకుండానే తిరిగి హైదరాబాద్‌కు వచ్చారు.

# విద్యుత్ చార్జీల సవరణ చట్టం అన్ని రాష్ట్రాలకూ వర్తించదు

### స్పష్టం చేసిన తమిళనాడు విద్యుత్ బోర్డు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేయ తలపెట్టిన విద్యుత్ చార్జీల సవరణ చట్టం అన్ని రాష్ట్రాలకూ వర్తించదని తమిళనాడు విద్యుత్ బోర్డు స్పష్టం చేసింది. విద్యుత్‌ను రాత్రి వేళ్లలో అధికంగా వినియోగిస్తున్న వారికి విద్యుత్ చార్జీలు 10 నుండి 20 శాతం వరకూ పెంచాలని కేంద్రం నిర్ణయించిందని తెలిపింది. అదే సమయంలో పగటి పూట తక్కువగా వినియోగించుకునే వారికి చార్జీలు 10 శాతం తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం తాజాగా విద్యుత్ చార్జీల చట్ట సవరణ చేస్తోందని పేర్కొంది. ఈ విషయంపై తమిళనాడు విద్యుత్ బోర్డు అధికారులు మాట్లాడుతూ కేంద్రం తీసుకున్న ఈ విద్యుత్ చార్జీల చట్ట సవరణ వల్ల రాష్ట్రమంతటా విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు అమర్చాల్సి ఉందన్నారు. కానీ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఇప్పుడు ప్రారంభం కాగా, అది పూర్తయ్యేందుకు మరో మూడేళ్లు పడుతుందని వివరిచారు. అందువల్ల కేంద్రం తాజా ప్రతిపాదనలు అన్ని రాష్ట్రాలకూ వర్తించవని విద్యుత్ బోర్డు అధికారులు తేల్చిచెప్పారు.

### ఎపిలో పెరిగిన

# క్రైమ్ రేట్

### పేదల నడ్డి విరుస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వం

### ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారు: లోకేష్



ఆదివారం నాయుడుపేట బహిరంగసభలో మాట్లాడుతున్న లోకేష్

**నాయుడుపేట, జూన్ 25 ప్రభాతవార్త:** ఎన్నో హామీలిచ్చి ఒక్క అవకాశం ఇవ్వాలని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను గాలికొదిలేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం నాయుడుపేట మండలం మేనకూరు నుంచి యువగళం పాదయాత్రను ఆయన నిర్వహించారు. పాదయాత్రలో లోకేష్‌ను కలిసేందుకు ప్రజలు ఎగబడ్డారు. దారి పొడవునా ఘనస్వాగతం పలికారు. చిన్నారులను ముద్దాడుతూ, ప్రజలను షేక్ హ్యాండ్ ఇస్తూ, ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ లోకేష్ హుషారుగా పాదయాత్ర చేపట్టారు.

అనంతరం నాయుడుపేటలోని గాంధీ మందిరం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ప్రజలు జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చి బాధపడుతున్నారని అన్నారు. గత 137 రోజులుగా తాను యువగళం పేరుతో పాదయాత్ర చేస్తుంటే జగన్ కొత్త కొత్త పథకాలకు రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు. సురక్ష, మా నమ్మకం నువ్వే, జగనన్నకు చెబుదామంటూ జనాల్లోకి వెళుతుంటే జనాలు తరిమికొడుతున్నారని ఎద్దేవా చేశారు.

జగన్‌కు బీసీలంటే ఎందుకంత చిన్నచూపు అని ప్రశ్నించారు. తన అక్కను వేధిస్తున్న వెంకటేశ్వరరెడ్డిని ప్రశ్నించిన యువకుడిని పెట్రోల్ పోసి తగుల బెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కనీసం బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబాన్ని పరామర్శించలేని జగన్ సినిమా తీస్తున్న రామ్‌గోపాల్ వర్మతో మాట్లాడేందుకు మాత్రం సమయం కేటాయి స్తున్నారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిసిల కోసం ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొస్తామన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని ధరలను పెంచేసి పేదల నడ్డివిరిచారన్నారు. విద్యుత్, పెట్రోల్, డీజిల్, పప్పు, వంటనూనె, ఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచి ప్రజలు కోలుకోలేని విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. బల్లపై ఉండే పచ్చ బటన్ నొక్కి డబ్బులిస్తున్న జగన్ బల్ల కింద ఉండే రెడ్ బటన్ నొక్కి ప్రజల నుంచి డబ్బులు లాగేసుకుంటున్నారంటూ విమర్శించారు. సంపూర్ణ మద్య నిషేధమని చెప్పిన జగన్ నేడు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రతి ఏడాది ఉద్యోగాలకు క్యాలెండర్ ప్రకటిస్తామన్న జగన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. కల్తీ మందులు, కల్తీ విత్తనాలతో రైతుల ఆత్మహత్యలతో రాష్ట్రం మూడో స్థానంలో ఉందని విమర్శించారు. అలాగే మైనారిటీలకు రావాల్సిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం విస్మరించిందన్నారు. అలాగే సూళ్లూరుపేట నియో జకవర్గంలో జరుగుతున్న వైఎస్సార్సీ నేతల ఆగడాలను ప్రస్తావించారు.

**టిడిపి అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తాం**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే తల్లికి వందనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చదువుకునే ప్రతి పిల్లవాడి తల్లి అకౌంట్‌లో ఏడాదికి రూ.15 వేలు జమ చేస్తామని, ఎంతమంది పిల్లలు అంతమందికీ డబ్బులిస్తామన్నారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 రూపాయలు ఇస్తామని, ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామని మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించారని గుర్తు చేశారు. రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామన్నారు.

లోకేష్ వెంట కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి, మాజీమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పరసా వెంకటరత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయకులు శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, కొండేపాటి గంగాప్రసాద్, శ్రీరామ్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో అవినీతి, కుటుంబపాలనపై డేగ కళ్లతో గమనిస్తోన్న కేంద్రం

### హస్తం పార్టీని సిఎం ప్రోత్సహిస్తున్నారు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలనపై కేంద్ర ప్రభుత్వం డేగ కళ్లతో చూస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్‌లో బహిరంగ సభకు వెళ్లేముందు మాట్లాడారు. బిజెపి గెలవద్దని సిఎం కెసిఆర్ భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో గెలిచినా వాళ్లు ఎలాగూ బిఆర్ఎస్‌లోకి వస్తారని ముఖ్యమంత్రి భావిస్తున్నారన్నారు. అందుకే హస్తం పార్టీని ప్రోత్సహిస్తున్నారన్నారు. బిఆర్ఎస్ బలహీనంగా ఉన్న చోట 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులను కెసిఆర్ పెంచి పోషిస్తున్నారన్నారు. అందుకే హస్తం పార్టీ నేతలకు ముఖ్యమంత్రి ప్యాకెట్ మనీ ఇస్తున్నారన్నారు. బిఆర్ఎస్‌తో కలిసి పోటీ చేస్తామని గతంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జానారెడ్డి చెప్పారన్నారు. ఈ క్రమంలో వచ్చే ఎన్నికలలో గెలవాలని అనుకుంటే సరిపోదని, ప్రజలు అనుకోవాలన్నారు. ఈ క్రమంలో డిపాజిట్లు ఏ పార్టీ కోల్పోతుందో అందరికి తెలుసునని అన్నారు. రాష్ట్రంలో జరిగిన హుజురాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్‌పై బిజెపి గెలిచిందని గుర్తుచేశారు. ఈ విషయాన్ని మరిచిపోయి కాంగ్రెస్ నాయకులు అద్దాల మేడలో ఉంటూ సంతషపడుతున్నారన్నారు. తమ పార్టీ పట్ల రాష్ట్ర ప్రజలు సానుకూలంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌పై బిజెపి గెలుస్తుందన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు ఓటు ఎందుకు వేయాలో ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు.



# కాలం చెల్లిన నేత చంద్రబాబు

### మెచ్యూరిటీ లేని సెల్ఫిష్, సెల్ఫీ పొలిటీషియన్ లోకేష్

### క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ

**విశాఖపట్నం, జూన్ 25, ప్రభాతవార్త:** స్థానిక మద్దిల పాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యా లయంలో ఆదివారం జరి గిన విలేకరుల సమా వేశంలో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ మాట్లాడుతూ కాలం చెల్లిన రాజకీయ నాయకుడు చంద్రబాబు నాయుడు, మెచ్యూరిటీలేని, సెల్ఫిష్, సెల్ఫీ పొలిటీషియన్ నారా లోకేష్ మాటల్ని వింటుంటే క్రైస్తవ సమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చింది. అని మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు చేసింది ఏమీ లేదని చెప్పారు. మా భవిష్యత్తు జగనన్న మా నమ్మకం జగనన్న అని ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరల 2024 అధికారం చేపట్టబోతోందని ఒక భయంతో మతిభ్రమించి సహనం కోల్పోయి అబద్ధాలు మాట్లా డుతున్న చంద్రబాబునాయుడు మరియు లోకేష్ లకు జాన్ వెస్లీ సవాలు విసిరారు.

2014-19 సంవత్సరాలలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం 97 కోట్ల 7లక్షల ఎనిమిది వేల రూపాయలను క్రైస్తవలు సంక్షేమం కోసం 9111 మంది లబ్ధిదా రులకు ఖర్చు చేసింది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలులోనే 282 కోట్ల 18 లక్షల 79 వేల రూపాయలను క్రైస్తవుల సం క్షేమం కోసం 1లక్ష 41వేల 216 మంది లబ్ధిదా రులకు ఖర్చు చేయడం జరిగింది. ఇది తెలుగుదేశం ప్రభుత్వం ఖర్చుపెట్టిన దానికన్నా మూడు రెట్లు అధికంగా ఈ నాలుడు సంవత్సరాలలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఖర్చుపెట్టింది అని ఈ విషయాన్ని గణాంకాలతో సహా రుజువు చేస్తామని ఛాలెంజ్ విసిరారు ఈ ఛాలెంజ్ను మీరు స్వీకరిస్తే మీరు చెప్పిన చోట మీరు చెప్పిన సమయానికి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ తరపున బహిరంగ చర్చకు వస్తానని తెలియజేశారు.

భారత దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వని విధంగా క్రైస్తవులకు గౌరవ వేతనంగా ఏపీ ప్రభుత వ్వమేనని తెలియజేశారు. ఈ విషయంలో చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు అందజేస్తున్న గౌరవ వేతనం రాజ్యాంగ విరుద్ధమని చట్ట విరుద్ధమని తన మనుషుల ద్వారా కోర్టులో కేసు వేసి ఇప్పటికీ అడ్డు కోవడం నిజం కాదా అని ప్రశ్నించారు.

# సూపర్‌స్టార్ ఖరీదైన కారు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు కెరీర్ పరంగా ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' చిత్రం చేస్తున్నారు. ఆదివారం తాజా షెడ్యూల్ ప్రారంభించిన ఈమూవీ వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది.. మరో విషయం ఏంటంటే తాజాగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు కొనుగోలు చేసిన సరికొత్త బంగారు వర్ణం రేంజ్ రోవర్ ఎస్వీ కారు ఫొటోలు ఆదివారం సాయంత్రం నుంచి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.. ఇటీవల ఈ క్లాసీ కారును ఆయన కొనుగోలు చేశారు. ఈ తాజా కారు కొనుగోలుతో హైదరాబాద్‌లో గోల్డ్ కలర్ రేంజ్ రోవర్‌ను సొంతం చేసుకున్న ఏకైక వ్యక్తిగా మహేష్ నిలిచారు. ఈ కారు ధర సుమారు రూ.5.40 కోట్లు ఉంటుందని తెలిసింది. కాగా ఇది మహేష్ కారు కలెక్షన్‌లో అత్యంత ఖరీదైన కారుగా నిలిచిందని అంటున్నారు.. ఇదిలా ఉంటే మహేష్‌బాబుతోపాటు మెగాస్టార్ చిరంజీవి, యంగ్ టైగర్‌ఎన్టీఆర్, మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్ వంటి ప్రముఖులు కూడ రేంజ్ రోవర్ ఎస్వీని కలిగి ఉన్నారు.



# మాటల్లో చెప్పలేని ఆనందం....

సీనియర్ భామ ఇలియానా త్వరలోనే తల్లి కాబోతోంది.. ఇన్‌స్టా వేదికగా తన అభిమానులతో ముచ్చటించిన ఇలియా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. తన బేబీ హార్ట్ బీట్ తొలిసారి విన్నపుడు కలిగిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేనని, కన్నీళ్లు వచ్చేశాయని తెలిపారామె.. మన శారీరాకృతి గురించి ఎవరెన్ని మాట్లాడినా, ప్రెగ్నెన్సీ సమయంలో బరువు పెరగటం గురించి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని కామెంట్ చేసింది.. అలాగే తాను కూడ మనిషినేనని, కొన్నిసార్లు తాను కూడ బాధపడ్డానని చెప్పింది.. తన చుట్టూ ఉన్న వ్యక్తులు గొప్పవారని, తనలో ఒక జీవి ప్రాణం పోసుకుంటోందనే విషయాన్ని తరచూ గుర్తు చేసేవారని తెలిపింది..



# 'ప్రాజెక్టు-కె'లోకి కమల్‌హాసన్ జాయిన్

ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్టు -కె'.. అనౌన్స్ చేసినప్పటి నుంచి హెడ్ లైన్స్‌లో నిలుస్తోంది. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రంలో మెగాస్టార్ అమితాబ్ బచ్చన్. ప్రభాస్, దీపికా పదుకొణె, దిశాపటానీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తెలుగు సినిమా బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ వైజయంతి మూవీస్ నిర్మిస్తున్న ఈచిత్రంలో కమల్‌హాసన్ కీలక పాత్ర పోషిస్తున్నారని మేకర్స్ తెలిపారు. కమల్ ప్రాజెక్టు-కెలో చేరటంతో ఇండియన్ సినిమాలో గ్రేటెస్ట్ స్టార్ట్ కాస్ట్ ఉన్న చిత్రంగా 'ప్రాజెక్టు-కె' నిలిచింది. దీనిపై కమల్‌హాసన్ మాట్లాడుతూ, 50 సంవత్సరాల క్రితం నేను డ్యాన్స్ అసిస్టెంట్, అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నపుడు నిర్మాణ రంగంలో అశ్వినీదత్ అనే పేరు పెద్దగా విన్పించిందన్నారు. 50 ఏళ్ల తర్వాత మేమిద్దం కలిసి వస్తున్నామని అన్నారు. ఈచిత్రానికి నెక్స్ట్ జనరేషన్ బ్రిలియంట్ డైరెక్టర్ దర్శకత్వం వహిస్తున్నారని అన్నారు. నా సహనటులు, మిస్టర్ ప్రభాస్, దీపిక కూడ ఈ తరం వారే అన్నారు. నేను ఇంతకు ముందు అమిత్‌జీ తో కలిసి పనిచేశానని, అయినా ప్రతిసారి కొత్తగానే అన్పిస్తోందన్నారు. అమిత్ జీ తనకు తాను కొత్తగా ఆవిష్కరించుకుంటూనే ఉన్నారని అన్నారు.. నేను కూడ ఆ ప్రక్రియను అనుకరిస్తున్నానని అన్నారు. నేను ప్రాజెక్టు -కె కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు ప్రేక్షకులు నన్ను ఏ స్థానంలో ఉంచినా, నా మొదట స్వభావం నేను సినిమా అభిమానిని అన్నారు. నా పరిశ్రమలో ఏ కొత్త ప్రయత్నమైనా ఆ స్వభావం మెచ్చుకుంటూనే ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు-కె కు నాదే మొదటి ప్రశంస అన్నారు.. మా దర్శకుడు నాగ్ అశ్విన్ విజన్‌తో మన దేశం, సినిమా ప్రపంచం అంతా ప్రశంసలు మార్మోగుతాయని నేను కచ్చితంగా చెబుతున్నానని అన్నారు. కాగా ప్రభాస్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ ' నా మనసులో ఎప్పటికీ నిలిచిపోయే క్షణం. ఈ ప్రాజెక్టుకెలో లెజండరీ కమల్‌హాసన్‌సార్‌తో కలిసి పనిచేయటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఇంత గొప్ప వ్యక్తితో కలిసి పనిచేయటం, నేర్చుకునే అవకాశం రావటం కల నెలవేరిన క్షణం' అన్నారు. కమల్‌హాసన్ ఈచిత్రంలో చేరటం గురించి నిర్మాత అశ్వనీదత్ మాట్లాడుతూ, నా కెరీర్ లో మిస్టర్ కమల్‌హాసన్‌తో కలిసి నిచేయట ఎప్పటి నుంచో ఉన్న కల అన్నారు. ప్రాజెక్టు-కెతో ఇపుడు కల సాకారమైందన్నారు. ఇద్దరు దిగ్గజ నటులు అమితాబ్, కమల్‌హాసన్‌తో కలిసి పనిచేయటం ఏ నిర్మాతకైనా గొప్ప క్షణం అన్నారు. నా కెరీర్‌లో 50వ సంవత్సరంలో ఈ అవకాశం రావటం నిజంగా నాకు వరం అన్నారు. దర్శకుడు నాగ్ అశ్విన్ ఈచిత్రంలో కమల్ చేరటం పట్ల ఆనందంగా వ్యక్తం చేశారు. ఎన్నో విలక్షణమైన పాత్రలు చేసిన కమల్‌హాసన్ సర్‌తో కలిసి పనిచేయటం గౌరవంగా ఉందన్నారు. ఆయన ఈచిత్రంలోకి వచ్చి మా ప్రపంచాన్ని పూర్తిచేయటానికి అంగీకరించినందుకు మేమంతా చాలా సంతోషిస్తున్నామని తెలిపారు. వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న 'ప్రాజెక్టు-కె' మల్టీఇ లింగ్వల్ సైన్స్‌ఫిక్షన్ గా రూపొందుతోంది.. 50 మెమరబుల్స్ ఇయర్స్ జరుపుకుంటున్న వైజయంతీ మూవీస్ ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.




# మెగాస్టార్‌చే 'సామజవరగమన' టీజర్

హీరో శ్రీవిష్ణు, 'వివాహ భోజనంబు' ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వంలో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సామజవరగమన' తో రాబోతున్నారు. హాస్య మూవీస్ పతాకంపై ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు. అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి ఆదివారం ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. ఈచిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.. మల్టీప్లెక్స్‌లోని ఫుడ్ కోర్టులో శ్రీవిష్ణు అకౌంట్‌లో రెబా మోనికా జాన్, ఆమె కుటుంబం జంబో పాప్‌కార్న్ బక్కెలను తీసుకెళ్తున్న హిలేరియస్ సన్నివేశంతో ట్రైలర్ ప్రారంభం అవుతుంది.. ఇందులో శ్రీవిష్ణు పేరు బాలు.. అతను అక్కడ బాక్సాఫీసు వద్ద పనిచేస్తాడు. శ్రీవిష్ణు, రెబాల ఆలోచనా విధానం వేరు. శ్రీవిష్ణు ఒక సాధారణ మధ్యతరగతి కుర్రాడిగా ఆలోచిస్తూ చాలా సాధారణ జీవితాన్ని గడుపుతుండగా, రెబా అతనికి పూర్తిగా విరుద్ధంగా ఉంది.. అమ్మాయిల పట్ల విరక్తి పెంచుకునే ఈ కుర్రాడు రెబాతో ప్రయాణంలో తన అభిప్రాయాన్ని ఎలా మార్చుకుంటాడనేది కథ.. రామ్ అబ్బరాజు ఈచిత్రంలో మరోసారి హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లు చేయటంలో తన నైపుణ్యాన్ని చూపించారు. సినిమా ఆద్యంతం వినోదాత్మకంగా ఉండేలా చూసుకున్నారు.. శ్రీవిష్ణు నటన చాలా సహజంగా ఉంది.. రెబా మోనికా జాన్ అందంగా కన్పించింది.. నరేష్ అండ్ గ్యాంగ్ కావాల్సినంత వినోదాన్ని అందించారు. జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.



# హీరోయిన్‌ని అవుతానని అనుకోలేదు

కార్తికేయ2, నేషనల్ వైడ్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత హీరో నిఖిల్ మరో సెన్సేషనల్ థ్రిల్లర్ 'స్పై' తో రాబోతున్నారు. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసినిమాను చరణ్‌తేజ్ ఉప్పలపాటి సిఇఒగా ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖర్‌రెడ్డి భారీస్థాయిలో నిర్మించారు. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రం జూన్ 25న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ ఐశ్వర్యమీనన్ మీడియాతో మాట్లాడారు.




**'స్పై' ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఇది నా మొదటి తెలుగు సినిమా.. నిజంగా డ్రీమ్ డెబ్యూ దర్శకుడు గ్యారీ బిహెచ్ ఈసినిమా సైన్ చేసినపుడే నన్ను హీరోయిన్‌గా అనుకున్నారు.. నేరుగా వచ్చి కథ చెప్పారు. కథ విని చాలా థ్రిల్ అయ్యాను.. అందులో నాది చాలా ఇంటెన్స్ రోల్. మరో ఆలోచన లేకుండా సైన్ చేశాను.. ఎక్సయిటింగ్ యాక్షన్ థ్రిల్లర్. అందరికీ నచ్చుతుంది.

**మీ పాత్ర యాక్షన్ నేపథ్యంలో ఉంటుందా?**

ఇందులో నా పాత్రకు చాలా కోణాలు ఉంటాయి. యాక్షన్, స్టంట్స్ అన్నీ ఉంటాయి. రా ఏజెంట్‌గా కన్పించటానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం... యాక్షన్, గన్ షూటింగ్‌లో దాదాపు ఆరు నెలలు శిక్షణ తీసుకున్నాను. నిజంగా ఇది చాలా ఎక్సయిటింగ్ జర్నీ. ఈ పాత్ర చేసే క్రమంలో 'రా' గురించి చాలా నేర్చుకున్నారు. ఎలాంటి గుర్తింపును ఆశించకుండా దేశానికి సేవ చేస్తుంటారు. అలాగే ఈసినిమా యాక్షన్ విషయంలో నాకు చాలా నమ్మకాన్ని ఇచ్చింది. ఇకపై యాక్షన్ పాత్రలు వస్తే చాలా కాన్ఫిడెంట్‌గా చేస్తాననే నమ్మకం ఉంది. స్పైకి పార్ట్2 చేసే స్కోప్ ఉంది.. ఒకవేళ అది జరిగితే అందులోనూ నేనే హీరోయిన్‌గా ఉండాలనేది నా కోరిక (నవ్వుతూ)

**నిఖిల్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

నిఖిల్ బ్రిలియంట్ యాక్టర్. హ్యాపీ డేస్ నుంచి ఆయన వర్క్‌ని చూస్తున్నాను. ఆయన కథల ఎంపిక చాలా బాగుంటుంది.. తను బాగా పాజిటివ్ పర్సన్..చాలా ఎనర్జిటిక్‌గా ఉంటారు.

**స్పై మ్యూజిక్ గురించి చెప్పండి?**

శ్రీచరణ్ పాకాల గారు నేపథ్య సంగీతంతో పాటు తూ ముజే ఖూన్ ధో పాట చేశారు.. అలాగే విశాల్ చంద్రశేఖర్‌గారు రెండు పాటలు చేశారు. స్పై మ్యూజిక్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుంది.

**ఈచిత్రం షూటింగ్‌లో మీకు సవాల్‌గా అన్పించిన అంశం ఏంటి?**

నేను ఇది వరకు యాక్షన్ సినిమాలు చేయలేదు.. రా ఏజెంట్‌గా కన్పించటం అంటే దానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి.. మన కదలిక, యాక్షన్ ఫైట్ అన్నీ రా ఏజెంట్‌లా సహజంగా ఉం డేలా చూసుకోవటం ఛాలెంజింగ్‌గా అన్పించింది. ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.

**మీ సినిమా ప్రయాణం ఎలా జరిగింది?**

ఇప్పటి వరకూ ప్రయాణం చాలా సంతృప్తినిఇచ్చింది.. ఇంజనీరింగ్ చేశాను.. నేను ఎపుడూ హీరోయిన్ అవుతానని అనుకోలేదు.. ఆరంభంలో చిన్నచిన్న యాడ్స్ చేశాను.. ఒకొక్క అడుగువేసి ఇక్కడి వరకూ వచ్చాను.. ఈ ప్రయాణం చాలా ఆనందాన్ని ఇస్తోంది.

**మీ డ్రీమ్ రోల్స్ ఏంటి? మీ ఫేవరేట్ హీరో ఎవరు?**

చాలా డ్రీమ్ రోల్స్ ఉన్నాయి.ఆలియాభట్ చేసిన హైవే తరహా పాత్రలు పోషించాలని ఉంది. నాకు అందిరి హీరోలతో వర్క్‌చేయాలని ఉంటుంది.

**ఫ్యూచర్ ప్రాజెక్టులు ఏంటి?**

యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో కార్తికేయ హీరోగా ఒక సినిమా చేస్తున్నా.

# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' అప్‌డేట్

కోలీవుడ్ హీరో ధనుష్, గ్లోబల్ స్టార్ దర్శకుడు అరుణ్ మాతేశ్వర్ కాబినేషన్‌లో తెరకెక్కిస్తున్న భారీ పాన్‌ఇండియా చిత్రం 'కెప్టెన్ మిల్లర్'.. ధనుష్ కెరీర్‌లో మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా ఇది రాబోతోంది. ఈ చిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. కొన్నాళ్ల క్రితమే మేకర్ ఈచిత్రం ఫస్ట్‌లుక్ సహా మరో అప్‌డేట్‌ను జూన్, జూలై మాసాల్లో రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఇపుడు





ధనుష్ నుంచి లేటెస్ట్ ట్వీట్ వచ్చింది. ఈ చిత్రం ఫస్ట్‌లుక్ అతి త్వరలోనే వస్తుందని ధనుష్ ట్వీట్ చేశారు. దీంతో ఇపుడు ఫ్యాన్స్ మరింతస్థాయిలో ఎగ్జయిట్ అవుతున్నారు. ఈభారీ చిత్రానికి జివి ప్రకాష్‌సంగీతం అందిస్తున్నారు. నటుడు శివ రాజ్‌కుమార్, సందీప్ కిషన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

# 'సర్కిల్' మూవీ ఆకట్టుకుంటుంది:


**ప్రముఖ దర్శకుడు నీలకంఠ తెరకెక్కించిన కొత్త చిత్రం 'సర్కిల్'. ఈచిత్రంలో సాయిరోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మొహతా, రిచా పనై, వైవా కీలకపాత్రల్లో నటించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంవి శరత్‌చంద్ర, టి.సుమలత, అన్నిత్ రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించారు. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని జూలై 7న విడుదలకు సిద్ధమవుతోంది.. ఈనేపథ్యంలో చిత్రంలో నటించిన తమ అనుభవాలను నాయికలు అర్షిణ్ మొహతా, రిచా పనై ఇంటర్వ్యూలో వెల్లడించారు**

అర్షిణ్ మొహతా మాట్లాడుతూ, సల్మాన్ హీరోనగా నటించిన భజ్రంగీ భాయిజాన్ చిత్రంలో జర్నలిస్టు పాత్రలో నా కెరీర్‌ను మొదలుపెట్టానని అన్నారు. సర్కిల్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతున్నట్టు తెలిపారు. ఇప్పటిదాకా ఇక్కడి చిత్రాల్లో నటించిన అనుభవం లేదని, నీలకంఠగారు నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ అని అన్నారు. ఆయన చిత్రంలో అవకాశం రావటం సంతోషంగా ఉందన్నారు. నీలకఠం గారు క్యారెక్టర్, నటన విషయంలో చాలా పర్టిక్యూలర్‌గా ఉంటారన్నారు. ఈసినామతో నటిగా చాలా విషయాలను నేర్చుకునే అవకాశం దొరికిందన్నారు. ఈచిత్రంలో ప్రిన్సెస్ పాత్ర చేసినట్టు తెలిపారు. హీరో, ఫొటోగ్రాఫర్ వీరి మధ్య జరిగే ప్రేమ కథ ఆసక్తికరంగా ఉంటుందన్నారు. తెలుగు భాష రాదు కాబట్టి, సెట్‌లో ఇబ్బంది పడేదాన్ని అని, కానీ డైరెక్టర్‌తో సహా టీం మొత్తం చాలా సపోర్ట్ చేసి నేను బాగా నటించేలా చూసుకున్నారని తెలిపారు.



మన జీవితం అంటే మంచి చెడుల సర్కిల్ అని.. ఈచిత్రంలోనూ అదే విషయాన్ని చెప్పబోతున్నామని అన్నారు. సాయి రోనక్, మంచి కోస్టార్ అన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా అతనితో కలిసి నటించినట్టు తెలిపారు. తెలుగులో చాలా మంది స్టార్ హీరోలు ఉన్నారని, ఇక్కడ మంచి అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు

రిచా పనై మాట్లాడుతూ, కెరీర్‌లో గ్యాప్ కావాలని తీసుకున్నది కాదని, యముడికి మొగుడు, చందమామ కథలు, ఈడు గోల్డ్ ఎహె వంటి చిత్రాల్లో నటించానని అన్నారు. బృందావనమది అందరిది సినిమాలో నటించినా అది విడదల కాలేదన్నారు. యముడికి మొగుడు, చందమామ కథలు చిత్రాల్లో నటించాక, మంచి అవకాశాలు వస్తాయని ఆశించానని, కానీ అనుకున్నంతగా సినిమాలు దక్కలేదన్నారు. ఇండస్ట్రీకి దూరం కావటం ఇష్టంలేక వచ్చిన రెండు మూడు సినిమాల్లో నటించినట్టు తెలిపారు. ఇపుడు సర్కిల్ చిత్రంలో నటించానని అన్నారు. ఇది జూలై 7న రిలీజ్‌కు వస్తోందని. ఈచిత్రంలో దర్శకుడు నీలకంఠ నా క్యారెక్టర్‌ను కొత్తగా ప్రజెంట్ చేయబోతున్నారని తెలిపారు. బోల్డ్‌గా కన్పించే పాత్ర నాదని, అయితే డిఫరెంట్‌గా ఉంటుందన్నారు. నేను ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటిదాకా చేయలేదని అన్నారు. ఈసినిమా నటిగా నాకు మంచి తెస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఈచిత్రంలో ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. హీరో లైఫ్ చుట్టూ కథ తిరుగుతుందని, ఆయన వెంట మేముంటామని అన్నారు. నేను పెయింటర్ పాత్రలో కన్పిస్తానని అన్నారు. ఇవాళ అమ్మాయిలు ఎంత మోడరన్‌గా , ఫ్రీడమ్‌తో ఉన్నారో అలాగే తెరపై కన్పిస్తానని తెలిపారు. రొమాంటిక్, యాక్షన్, థ్రిల్లర్ ఎంటర్‌టైనింగ్ ఇలా కథలో అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. మాంటేజ్ సాంగ్స్ ఆకర్షణగా ఉంటాయని, షూటింగ్ టైమ్‌లో నేను, అర్షిణ్, సాయి రోనక్ స్టూడెంట్స్‌గా నీలకంఠ గారి వద్ద చాలా విషయాలు నేర్చుకున్నామన్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులకు డిస్కషన్స్ జరుగుతున్నాయని తెలిపారు.



# 'హనుమాన్'పై ప్రశాంత్ వర్మ అప్‌డేట్

పాన్‌ఇండియా సినిమా వద్ద మన టాలీవుడ్ నుంచి క్రేజీ హైప్ రేపిన రీసెంట్ చిత్రాల్లో 'హను మాన్' ఒకటి.. టాలెంటెడ్ దర్శకుడు ప్రశాంత్ వర్మ, యంగ్ హీరో తేజ సజ్జ కాంబినేషన్ లో రాబోతున్న సూపర్ హీరో సినిమా ఇది.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ టీజర్‌తో భారీ హైప్‌ను సొంతం చేసుకుంది.. ఈచిత్రం విజువల్స్ పరంగా ఇంకా వర్క్ పెండింగ్‌లో ఉండటంతోరిలీజ్ వాయిదా పడింది.. తాజాగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈచిత్రం విఎఫ్ఎక్స్ పనుల్లోనే బిజీగా ఉన్నట్టుగా ఓ పిక్‌ను షేర్ చేశారు. ఇందులో విజువల్‌గా రెడీ చేస్తున్న బాల హనుమాన్ కన్పిస్తున్నారు. దీంతో ఆడియెన్స్ మరింత ఎగ్జయిట్ అవుతూ ఈసినిమా రిలీజ్ డేట్ కోసం వెయిట్ చేస్తున్నారు.



# ఒత్తైన జుట్టుకు అవిసె గింజల ప్యాక్..



అధిక బరువును తగ్గించుకోవడానికి అవిసె గింజల్ని ఆమారంలో భాగం చేసుకుంటారు చాలా మంది. ఇందులోని ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు. అత్యధిక ఫైబర్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అంతేకాదు. ఈ ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు చర్మం, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే కొలాజెన్ ఉత్పత్తికీ తోడ్పడతాయి. ఈ క్రమంలో జుట్టు, కుదుళ్ల ఆరోగ్యానికి మేలు చేసే ఈ అవిసె గింజలు హెయిర్‌ప్యాక్ మీరూ ఓసారి ట్రై చేయండి.

**కావాల్సినవి :** అవిసె గింజలు: ఒక కప్పు, నీళ్ల : ఆరు కప్పులు, కొబ్బరి నూనె: ఐదు టీస్పూన్‌లు

**తయారీ :** ఒక కప్పు అవిసె గింజలకి ఆరు కప్పుల నీరు చేర్చి బాగా మరిగించాలి. నీళ్ల సగానికి రాగానే స్టౌ మీద నుంచి దించి చల్లారినివ్వాలి. చల్లారినప్పుడు ఆ నీరు జెల్‌లా మారడం గమనించవచ్చు. ఇప్పుడు ఒక పల్చటి శుభ్రమైన క్లాత్ తీసుకొని, జెల్ నుంచి అవిసె గింజలను వడగట్టాలి. ఇలా వడగట్టిన జెల్‌కి ఐదు టీస్పూన్‌ల కొబ్బరి నూనెను చేర్చాలి.

**ఎలా వాడాలి.. ?** హెయిర్ ప్యాక్ వేసుకునే ముందు జుట్టు శుభ్రంగా, పొడిగా ఉండాలి. జుట్టుని సన్నని పాయలుగా విడదీస్తూ, హెయిర్ ప్యాక్ కోసం తయారు చేసుకున్న జెల్‌ని కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టిం చాలి. నెమ్మదిగా మునివేళ్లతో ఒక పది నిమిషాల పాటు కుదుళ్లను మసాజ్ చేసి, గంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోవాలి. ఈ హెయిర్ ప్యాక్ జుట్టు పెరగడానికి తోడ్పడటమే కాకుండా హెయిర్ కండిషనర్‌గానూ ఉపయోగపడుతుంది. ❑



# చిన్నారులకు ఉత్తరాలు రాయడం..



హార్నేమత్ కౌర్,



శివానీ మెహతా

'అమ్మా..తాతయ్య ఉత్తరం రాశారు? నీకు ఉత్తరమొచ్చింది. చదువుకున్నావా' ఒకప్పుడు ప్రతి ఇంట్లో ఈ మాటలు వినిపించేవి. ప్రేమికులకు రాయబారం, మైళ్లదూరంలోని కొడుకు సమాచారమైనా ఉత్తరం ద్వారానే మన వాకిట్లో వాలేది. మరిప్పుడో.. కావాల్సిన వారిని ఫోన్‌లో చూస్తూ మాట్లాడుకోవచ్చు. దీంతో ఉత్తరం మరుగున పడింది. కానీ లేఖా రచన వల్ల ఉపయోగాలు తెలిసిన హార్నేమత్‌కౌర్, శివానీ మెహతా తిరిగి దీన్ని ఈ తరానికి దగ్గర చేయాలనుకున్నారు. 'డాక్‌రూం' పేరుతో సంస్థని స్థాపించి చిన్నారులకు ఉత్తరాలు రాయడమెలాగో నేర్పుతున్నారు. ఉత్తరాలు రాయడమంటే వీరికి మహా ఇష్టం. కానీ ఇప్పటి పిల్లల్లో చాలా మందికి దీనిపై అవగాహన లేకపోవడం గుర్తించారు. ఎలాగైనా లేఖ రాయడంపై వీరందరికీ ఆసక్తి పెంచాలనుకున్నారు. 2013, అక్టోబరు 9, వరల్డ్ పోస్ట్ డే రోజున తమ కళాశాల ప్రాంగణంలోనే పోస్ట్‌కార్డు స్టాల్ ఏర్పాటు చేసి ఉత్తరం గురించి చెప్పారు. తపాల విభాగం సాయంతో లేఖా రచనపై కార్యక్రమాలనూ ప్రారంభించారు.

**పిల్లల్లో...** ఈతరం పిల్లలకి ఫోన్ పలకరింపులే తప్ప పిల్లలకు ఉత్తరమంటే తెలియదంటున్నారీ మిత్రద్వయం. చిన్నతనంలోనే లేఖలు రాయడం నేర్పించాలన్న ఆలోచనతో వారికోసం 'డాక్‌రూం కార్నివాల్ ప్రాజెక్ట్‌ను డిజైన్ చేశాం. హిందీలో డాక్ అంటే పోస్ట్. పిల్లలతో పలురకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ఉత్తరం రాయడమెలాగో శిక్షణ ఇస్తున్నాం. పోటీలు, వర్క్‌షాపులూ ఏర్పాటు చేస్తున్నాం. పోస్ట్‌కార్డు తయారీ నుంచి స్టాంపుల సేకరణ. కాలిగ్రఫీసహా చేతిరాత శాస్త్రం (గ్రాఫాలజీ) అధ్యయనంలోనూ పిల్లలను పాలు పంచుకొనేలా చేస్తున్నాం. ఉత్తరం రాయడంలో తేలిక విధానాలతోపాటు, సందర్భాన్ని బట్టి రాయడమెలాగో చెబుతున్నాం. ఇందులో వాలంటీర్ల సాయాన్ని తీసుకుంటున్నాం. పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా వచ్చేలా ఆహ్వాని స్తున్నాం. ఉత్తరాల వల్ల ప్రయోజ నాలు. మానసిక సంతోషం వంటివి పెద్ద వాళ్లు తమ అనుభవాలను కలిపి మరీ పిల్లలకు చెబుతున్నారు. ఇది కూడా పిల్లలకు చెబుతున్నారు. ఇది కూడా పిల్లల్లో ఈ అభిరుచిని పెంచుతుందంటున్నారు ఈ ఇద్దరూ.





**5 లక్షలనుంచి....** కొందరు బాగా మాట్లాడితే, మరికొందరు తమ భావాలను కాగితంపై అద్భుతంగా పెట్టగలరంటున్నారు శివానీ. అటువంటప్పుడే ఉత్తరం ఉపయోపడు తుంది. ఈ డిజిటల్ యుగంలో పిల్లల్లో భావోద్వేగాలు లోలోపలే ఉంటున్నాయి. అవన్నీ ప్రతికూల ఆలోచనలుగా మారి కుంగుబాటు, ఒత్తిడి, ఆందోళన కలిగిస్తు న్నాయి. మనసును ఉత్తరం రూపంలో పంచుకోవడంలో సానుకూలత అలవడుతుంది. ముఖ్యంగా జీవితంలో వారి సన్నిహితులను వారే ఎంచుకోగ లుగుతారు. చేతి రాత మరవనివ్వదు. బహుభాషలు నేర్చుకోవచ్చు. పదాల వినియోగం, వాక్య నిర్మాణం వంటి నైపుణ్యాలు పెరుగుతాయి. దేశవ్యాప్తంగా పాఠశాలలతో అనుసంధానమై, మా బృందాల సాయంతో డాక్‌రూం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అలా దాదాపు 5 లక్షలమంది పిల్లలను కలుసుకోగలిగాం. త్వరలో హైదరాబాద్, బెంగలూరు, జయపుర, అహ్మదాబాద్, కోల్‌కతా వంటి నగరాల్లోనూ ఏర్పాటు చేయనున్నామ'ని చెబుతున్నారీమె. ❑

## చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.

# ఖర్చు గురించి చర్చించారా?



**పెళ్లికి ముందే అబ్బాయితో ఇష్టాయిష్టాలు, అభిరుచులు వగైరా పంచుకుంటున్నారు, తెలుసుకుంటున్నారు అమ్మాయిలు. ఆర్థిక విషయాలు, భవిష్యత్తు ప్లాన్ చేసేసుకుంటున్నారు. మరి పెళ్లి ఖర్చు సంగతో? వివాహ సమయంలో విభేదాలకు దారితీసే ముఖ్య అంశాల్లో ఇదీ ఒకటి. అందుకే గురించీ ముందే చర్చించమంటున్నారు నిపుణులు.**

- పెళ్లంటే మామూలు ఖర్చా? మధ్యతరగతి కుటుంబాలకు అది ఇప్పటికీ భారమే. మీ ఇంటి, అమ్మానాన్నల ఆర్థిక పరిస్థితి ఎలాగూ తెలిసే ఉంటుంది. కాబట్టి, దాన్ని దృష్టిలో ఉంచుకుని పెళ్లి ఖర్చును పంచు కునే విషయంపై అవతలి వారితో మాట్లాడండి. ఎవరు వేటిని చూసుకుంటారన్నది తెలిస్తే ప్రణాళిక వేసుకోవడం సులువవుతుంది.
- మన సంప్రదాయంలో పెట్టుపోతలకు ప్రాధాన్య మెక్కువ. ఏదైనా సంఖ్య తెలుసుకొని ఊరుకోవద్దు. మీ బడ్జెట్ అంచనా వేసుకొని, దానిలోనే తీసుకోగలమని ముందే చెప్పండి. ఏమేమి ఇవ్వాలనుకుంటున్నారో ముందుగానే తెలియజేసినా అనవసర విభేదాలకు చోటుండదు.
- జీవితంలో ఒక్కసారి జరిగే మేడుక.. ఘనంగా.. అన్న ఆలోచనే చాలా మందిది. దీనికితోడు నయా ధోరణులను అనుసరించాలన్న కోరిక. మరి ఖర్చు? తడిసి మో పెడవుతుంది. అలాగని ఆశల్ని వదలుకోనవసరం లేదు. మరీ దగ్గరివారితో హాల్దీ, కెమెరాతోనే ఫొటోషూట్‌లు.. ఇలా బోలెడు ప్లాన్ చేసుకో వచ్చు. ప్రాధమ్యాలను గుర్తిం చాలి. అవతలి వారినీ 'సరే' అనిపించాలంతే.
- అన్నింటిలోనూ సగం సగం అంటే కొంచెం ఇబ్బందిగానే ఉంటుంది. 'నీకు సగం-నాకు సంగం' అని కాకుండా వేడుకలను పంచు కోండి. పెళ్లి ఒకరు చేస్తే ఇంకొకరు రిసెప్షన్.. ఇలా ఏమను కుంటారో అని ఆలో చించొద్దు. వివాహ మంటే ఇద్దరు మను షులే కాదు. రెండు కుటుం బాల కలయిక కూడా. ఒకరినొకరు అర్థం చేసుకుంటేనే ఇరు కుటుంబాల మధ్య అను బంధం పెనవేసుకునేది. గొడవలు, భవిష్యత్ ఇబ్బందులకు తావి వ్వొద్దంటే. చర్చించడం మర్చిపోకండి మరి! ❑

## శనగపప్పు పాయసం

ఎంత ఈజీ అయితే మాత్రం.. ఎప్పుడూ సేమ్యా పాయసమేనా? ఈసారి.. పండుగకు శనగపప్పు పాయసం చేద్దాం.




**కావలసినవి :** పచ్చి శనగపప్పు- 200గ్రా. కొబ్బరి పాలు లేదా గేదెపాలు-100 మి.లీ. బెల్లం తురుము-150 గ్రా. నెయ్యి-4 టేబుల్ స్పూన్‌లు, జీడిపప్పు- 20, కిస్‌మిస్-టేబుల్ స్పూన్, ఏలకుల పొడి-అర టీ స్పూన్.

**తయారీ :** శనగపప్పును కడిగి పది నిమిషాలు నానబెట్టిన తర్వాత రెండింతలు నీటిని పోసి ప్రెషర్ కుక్కర్‌లో నాలుగైదు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. పాలను మరిగించి పక్కన ఉంచాలి. కుక్కర్ వేడి తగిన తర్వాత శనగపప్పుణు ఒక మోస్తరుగా మెదపాలి వెడల్పాటి బాణలి పెట్టి అందులో మెదిపిన శనగపప్పు వేసి పాలు పోసి కలుపుతూ మరిగించాలి. ❑

# తీగ బుట్టలు

ఇంటి అందాన్ని పెంచే వాటిల్లో డైనింగ్ టేబుల్ డెకార్ కూడా ఒకటి. భోజనాల బల్లకి నిండుదనం తెచ్చే ఈ పండ్ల బుట్టలని చూడండి.





















## ఆధ్యాత్మికం

# మౌనవ్రతం

మహాశివరాత్రి రోజు చేసే మౌనవ్రతం చాలా అద్భుత ఫలతాలను ఇస్తుంది. మానసిక ప్రశాంతతను చేకూరుస్తుంది. మౌనం అనగానే నోరు మూసుకుని కూర్చోవడం అని భావించవద్దు. వ్రతంలో త్రికరణములు (మనోవాక్కాయాలు) ఏకం కావాలి. మనసును మౌనం ఆవరించినప్పుడు వ్రతం సంపూర్ణమవుతుంది. అందువల్ల అనవసరమైన ఆలోచనలను, వాదనలను కట్టిపెట్టి, మనసును పరమ శివునిపై కేంద్రీకరించాలి. వీలైతే శివాలయానికి వెళ్లండి.



అక్కడ రుద్రాభిషేకం చేస్తారు. రుద్రం ఒకసారి చదవ టానికి అరగంట పడు తుంది. అభిషేకం చేయిం చుకోక పోయినా, ఉపవాసం ఉండకపోయినా ఫరవాలేదు. జాగా రం చేయకపోయినా ఎవరూ అడగరు. కానీ పం˘నింద, పరాన్నభోజనం, చెడుతలపుతో, అశ్లీల పుటాలోచనలతో చేసే ఉపవాస, జాగారాలకు ఫలితం లేదు. శివాలయంలో ప్రశాంతంగా కళ్లు మూసుకుని కూర్చుని, పండితులు పఠిస్తున్న రుద్ర-నమకచమకాలను వినడం కూడా ఫలదాయకమే!

**మహిమాన్వితం.. మంత్ర జపం**

..మహాశివరాత్రి మొత్తం శివనామంతో, ఓం నమఃశివాయ అనే పంచాక్షరీ మహామంత్ర జపం/స్మరణతో జాగరణ మీలో నిక్షిపమై ఉన్న అనంతమైన శక్తిని జాగృతం చేస్తుంది. శివోహం అనే భావనను కలిగిస్తుంది. ఓం నమఃశివాయ!! ❑

# ఒద్దికగా సర్దేద్దాం..

ఉదయం సాయంత్రం వంట అయితే హడావిడిగా పూర్తి చేసేస్తాం. సమయానికి పూర్తవ్వాలనే కంగారులో ఎక్కడ తీసినవి అక్కడ పెట్టం. దాంతో అవి చెల్లాచెదురుగా ఉంటాయి. తర్వాత వీటిని సర్దుకోవడం ఒక యుద్ధంలాంటిదే. అలా కాకుండా కిచెన్‌ను శుభ్రంగా సర్దుకునేందుకు కొన్ని చిట్కాలున్నాయి.

- . వంటకి అత్యవసరమయ్యే గరిటెలు, పాత్రలను మాత్రం అందుబాటులో ఉంచుకోవాలి. ఎప్పుడో అవసరం అనిపించే వాటిని కప్‌బోర్డులో లోపలకి సర్దేయండి. వాడినవి ఎప్పటికప్పుడే శుభ్రం చేసుకొని పక్కన పెట్టేసుకుంటే సింకులో అంట్లు పేరుకుపోవు.
- పప్పులు, పిండులకు గాజు, స్టీలు డబ్బాలు ఒకటే సైజువి ఎంచుకుంటే చూడటానికీ అందంగా ఉంటాయి. స్టీలువైతే వాటిలో ఏ పిండి ఉందో చిన్న పేపర్ మీద రాసి అంటిస్తే సరి. వంట చేసేటప్పుడు కంగారు, అన్నీ వెతికే పని తప్పుతాయి.
- గాజు, పింగాణీ పాత్రలన్నింటినీ ఒకే కప్‌బోర్డ్‌లో సర్దుకోవాలి. ఇతర వస్తువులతో కలిపి పెట్టేస్తే, కంగారులో ఇతర వస్తువులేవైనా తీసేటప్పుడు చేయి జారుతుంటాయి. ప్రేమగా కొనుక్కున్నవి పగిలిపోతే చాలా బాధగా అనిపిస్తుంది. కాబట్టి ముందే జాగ్రత్త తీసుకోవాలి. ❑



# మానసిక లోపాలున్నాయా?

వయసు పెరుగు తున్న కొద్దీ పిల్లల్లో మానసిక లోపాలున్నాయని గ్రహించి చాలామంది తల్లిదండ్రులు నిరాశ చెందుతుంటారు. ఇక తమ చిన్నారి అందరు పిల్లలతో కలవలేడేమోనని బాధపడుతుంటారు. అయితే దీనివల్ల ప్రయోజనం ఉండదని, అసలు సమస్యేంటో గుర్తించి నిపుణులతో చికిత్స/థెరపీ అందిస్తే సానుకూల ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు ఈ క్రమంలో పిల్లల్లో ఉన్న మానసిక లోపాల్ని ఇలా గుర్తించవచ్చంటున్నారు.



- సాధారణంగా పిల్లలు రెండు నుంచి మూడేళ్ల మధ్య పదాలు పలకడం, చిన్న చిన్న వాక్యాలు చెబుతుంటే తిరిగి చెప్పడం. వంటివి చేస్తుంటారు. ఒకవేళ ఇలా చెప్పట్లేదంటే వాళ్లలో కొత్త అంశాలు నేర్చుకునే విషయంలో ప్రత్యేకించి భాషాపం˘మైన విషయాలలో జాప్యం జరుగుతున్నట్లుగా అర్థం చేసుకోవాలి.
- ఇక మూడేళ్లు దాటిన పిల్లలు మాట్లాడే మాటలు స్పష్టంగా, చాలా వరకు పెద్ద వాళ్లకు అర్థమయ్యేలా ఉంటాయి. కానీ అలా మాట్లాడకపోయినా, పదాలు పలకడంలో ఇబ్బంది పడుతున్నా ఆలస్యం చేయకూడదు.
- స్కూల్లో చేరడానికి ముందే చాలామంది పిల్లలు రంగులు, ఆకృతులు, అక్షరమాల, అంకెలు, వంటివన్నీ చేర్చుకుంటారు. ఒకవేళ అలా నేర్చుకోవడంలో ఇబ్బంది పడినా.. అదీ లోపమేనని తల్లిదండ్రులు గుర్తించాలి.
- వయసు పెరిగే కొద్దీ స్నానం చేయడం, దుస్తులు వేసుకోవడం, తినడం.. ఇలా చాలా వరకు తమ పనులు తాము చేసుకోవడం పిల్లలకు నేర్పిస్తాం. కానీ ఒకవేళ అలా చెప్పినా నేర్చుకోలేక పోతే మాత్రం వారిలో మానసికంగా ఏదో లోపం ఉందని అను మానించడంలో తప్పు లేదంటున్నారు నిపుణులు.
- ఎదిగే కొద్దీ పిల్లలు కొత్తగా ఏదైనా చెప్తే ఒక చోట కూర్చొని ఏకాగ్రతతో వినడం, తదేకంగా అలాగే చూస్తుండడం సహజమే. కానీ అలా చేయకపోయినా, కళ్లలోకి కళ్లు పెట్టి చూడకపోయినా, కోపం-చిరాకు ప్రదర్శించినా.. ఆలస్యం చేయకుండా థెరపిస్ట్‌ని సంప్రదించడం ఉత్తమం.
- ఇక స్కూలు కెళ్లే పిల్లల్లో.. చదవడంలో ఇబ్బంది, రాయడంలో సమస్య, గణితం నేర్చు కోవడంలో ఇబ్బంది.. వంటివి తలెత్తినా వారిలో నేర్చు కునే లోపాలున్నాయని గ్రహించడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి.
- పరిష్కారం.. మన చేతుల్లోనే!ప్రతి సమస్యకూ ఓ పరిష్కారమున్నట్లే.. పిల్లల్లో నేర్చుకునే లోపాల్ని అధిగమించడానికి పరిష్కార మార్గాలున్నాయం టున్నారు నిపుణులు. ఈ క్రమంలో సంబంధిత నిపుణుల వద్ద చికిత్స/ థెరపీ అందించడంతో పాటు తల్లిదండ్రులు కూడా ఇంట్లో పిల్లలతో మెలిగేటప్పుడు కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవడం ముఖ్యమంటున్నారు. ❑

# సూపర్ హ్యాట్రిక్ సాధించిన శ్రీలంక

## 133 పరుగుల తేడాతో ఐర్లాండ్ ఓటమి

**బులవాయో:** ఐసిసి నిర్వహిస్తున్న ప్రపంచ కప్ క్వాలిఫయర్‌లో శ్రీలంక హ్యాట్రిక్ విజయం సాధించింది. వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్‌మ్యాచ్‌లో శ్రీలంక ఐర్లాండ్‌తో జరిగినపోరులో 133 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

సూపర్‌సిక్స్‌కు అర్హత సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 49.5 ఓవర్లలో 325 పరుగులకు ఆలౌట్ అయింది. దిముత్‌కరుణరత్నే 103 బంతుల్లో 103 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లుసెంచరీలతో చెలరేగాడు. సమరవిక్రమ 86 బంతుల్లో 82



పరుగులుచేసాడు. చనాలుగుఫోర్లుసాధించి అర్ధశతకంతో చెలరేగాడు. చివరిలో ధనంజయ డిసిల్వా 35 బంతుల్లో 42 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాంతో శ్రీలంక భారీ స్కోరుసాధించింది. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్ నాలుగు వికెట్లు, మెకార్థి మూడు వికెట్లు తీసాడు. గ్యారెట్ డెలానికి రెండువికెట్లు దక్కాయి. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ 31 ఓవర్లలో 192 పరుగులకు ఆలౌట్ అయింది. హసరంగ మరోసారి ఐదు వికెట్లతో చెలరేగాడు.

తీక్షణ రెండు వికెట్లుసాధించాడు. ఐర్లాండ్ బ్యాటింగ్‌లోకర్టిస్ కిక్యాంఫర్ 39, హ్యారీ టెక్టార్ 33 మినహా మిగిలిన అందరూ విఫలం అయ్యారు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లోను ఓడిన ఐర్లాండ్ సూపర్‌సిక్స్ రేసునుంచి తప్పుకుంది. అంతేకాకుండా భారత్ వేదికగా జరిగే వన్డేప్రపంచకప్‌నుంచి వైదొలిగింది. గ్రూప్‌బినుంచి శ్రీలంక స్కాట్లాండ్ ఒమన్‌లు సూపర్‌సిక్స్ చేరుకున్నాయి.



# బిసిసిఐకి సర్ఫరాజ్‌ఖాన్ కౌంటర్

**ముంబయి:** వెస్టిండీస్‌పర్యటనకు భారత్‌జట్టు ఎంపికపై దుమారం రేగుతోంది. ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లోఅద్భుతంగా రాణించిన సర్ఫరాజ్‌ఖాన్‌ను టీమిండియా టెస్టుజట్టులోకి ఎంపికచేయకపోవడంపై మాజీలు క్రికెట్ విశ్లేషకులు బహిరంగవిమర్శలుచేసారు. 20 ఓవర్ల టోర్నీ ఐపిఎల్ ఆధారంగా టెస్టీటీమ్‌ను ఎలా ఎంపికచేస్తారంటూ బిసిసిఐ సెలక్షన్‌కమిటీని తీవ్రంగా విమర్శించారు. మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్; వసీం జాఫర్‌లతో సహా పలువురుమాజీలు టెస్టు జట్టు ఎంపికపై బహిరంగ విమర్శలు గుప్పిస్తున్నారు. జట్టుకు ఎంపిక కాకపోవడంపై సర్ఫరాజ్ కూడా స్పందించాడు. బిసిసిఐ కౌంటర్‌ఇచ్చేలా తన ఇన్‌స్టాగ్రామ్‌లో విడియో పంచుకున్నాడు.

రంజీలో తన గణాంకాలు సహా తన బ్యాటింగ్ వివరాలు, పరుగులున్నాయి. ఈపోస్టుకు సర్ఫరాజ్‌ఖాన్ క్యాప్షన్ ఇవ్వలేదు. కానీ క్రికెట్ అభిమానులు తన బ్యాటింగ్‌చూడండయ్యాబాబూ అనే విధంగా కౌంటర్ ఇచ్చాడని చెపుతున్నారు. బోర్డర్‌గవాస్కర్, బంగ్లాదేశ్ సిరీస్‌కు కూడా ఎంపికచేయాలేదు. వెస్టిండీస్ సిరీస్‌కు ఎంపికచేస్తారని భావించారు.

ఇపుడు ఆతడిని కాదని ఐపిఎల్‌లో బాగా ఆడారని యశస్విజైస్వాల్, రుతురాజ్‌గైక్వాడ్‌లకు ఛాన్స్ ఇవ్వడంపై భారీస్థాయిలో వమిర్శలు వచ్చాయి. 25 ఏళ్ల సర్ఫరాజ్‌ఖాన్ దేశవాళీ టోర్నీల్లో పరుగులు ర్యాలీతీసాడు. 37 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌ల్లో సుమారు 80 సగటుతో 3505 పరుగులుచేసాడు. 13 సెంచరీలు, తొమ్మిది ఫిఫ్టీలున్నాయి.

# టీమిండియాకు చుక్కలు చూపిస్తా

## విండీస్ స్టార్ బ్యాటర్ బ్లాక్‌వుడ్

**డొమెనికా:** వెస్టిండీస్ పర్యటనకువెళుతున్న టీమిండియాకు తన సత్తాచూపించి చుక్కలు చూపిస్తానని వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ జెర్మెన్ బ్లాక్‌వుడ్ పేర్కొన్నాడు. భారత్‌తో టెస్టుసిరీస్‌లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నానని బ్లాక్‌వుడ్ అన్నాడు. 31 ఏళ్ల బ్లాక్‌వుడ్‌ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. బ్లాక్‌వుడ్ దేశవాళీ క్రికెట్‌లోపరుగులు వరద పారిస్తున్నాడు. ఇదే జోరును టీమిండియాపైకూడా కొనసాగించాలని ఆతడు ఆశిస్తున్నాడు. టీమిండియాతో టెస్టుసిరీస్ ఆడేందుకు



ఆతృతగా ఉన్నానన్నాడు. నేను చివరిసారి భారత్‌తో ఆడినపుడు అంతగా రాణించలేకపోయాను. కానీ ఈసారి మాత్రం చాలా ఆత్మవిశ్వాసంతో ఉన్నట్లు తెలిపాడు. తాను ఈసిరీస్‌కోసం చాలా కష్టపడినట్లు చెపుతూ భారీ స్కోర్లు సాధిస్తానని, రెండేళ్లుగా మేం టెస్టుల్లో మంచిగా రాణిస్తున్నట్లు తెలిపాడు. ఈసారిభారత్‌పైగెలిచి మా సత్తా చాటాలి అనుకుంటున్నట్లు చెప్పాడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లలో భారత్ ఒకటని మేం అద్భుతప్రదర్శనతో మా సొంతగడ్డపై టీమిండియాను ఓడిస్తామని బ్లాక్‌వుడ్‌ధీమా వ్యక్తంచేసాడు.



# ఓటమి చెందిన విండీస్‌కు ఐసిసి మరో ఝలక్

**ట్రినిడాడ్:** వన్డేప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో వెస్టిండీస్‌కు జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్‌చేసినందుకుగాను ఆజట్టు మ్యాచ్‌ఫీజులో 60శాతం కోత పడింది. నిర్ణీత సమయంలోపు మూడు ఓవర్లు తక్కువ వేసినందుకు ఓవర్‌కు 20శాతం చొప్పున ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులో 60శాతంకోవిధించారు. కెప్టెన్ షైయ్‌హోప్ తప్పును జరిమానాలను అంగీకరించడంతో ఇక అధికారిక విచారణ ఉండదు. జింబాబ్వేచేతిలో వెస్టిండీస్ 35 పరుగులతో అనూహ్య ఓటమి చవిచూసింది. సికిందర్‌రజా 58, ర్యాన్‌బర్ల్ 50, క్రెయిగ్ ఎర్విన్ 47పరుగులతో రాణించడంతో జింబాబ్వే 268 పరుగులుచేసి ఆలౌట్ అయింది. అనంతరం చటార 3/52, సికిందర్‌రజా 2/36, ఎంగరవ 2/25, ముజరబాని 2ు/33ల ధాటికి విడీస్ 44.4 ఓవర్లలో 233 పరుగులకే ఆలౌట్ అయింది. కైల్‌మేయర్స్ 56, చేజ్44, పూరన్ 34 మినహా బ్యాటర్లు విఫలం అయ్యారు. ఈ మ్యాచ్‌ఓడినప్పటికీ తొలతిరెండు మ్యాచ్‌ల్లో నెగ్గడంతో విండీస్ సూపర్‌సిక్స్‌కు అర్హత సాధించింది. జింబాబ్వే, నెదర్లాండ్స్‌కూడా గ్రూప్‌యే నుంచి ముందంజవేసాయి. నేపాల్ అమెరికా, సూపర్‌సిక్స్ రేసుకు దూరం అయ్యాయి.



# విండీస్‌కు ఎంపికపై ఆనందంతో ఏడ్చేసిన జైస్వాల్‌తండ్రి

**జైపూర్:** ఐపిఎల్‌లో పరుగులు ర్యాలీతీసిన యువస ంచలనం యశస్విజైస్వాల్‌కు టీమిండియా పిలిచి వెస్టిండీస్‌కు ఎంపికచేయడంతో ఆతని తండ్రి పట్టలేనంత సంతోషంతో ఉన్నాడు .యశస్వి ఎంపికైన సంగతి తెలియగానే ఆతడి తండ్రి భూపేంద్ర జైస్వాల్ ఆనందంతో ఏడ్చేశాడట. ఆ సమాచారం స్వయంగా జైస్వాల్ చెప్పాడు. టీమిండియాకు ఎంపికకావడంపట్ల యువ బ్యాటర్ సంతోషించాడు. వెస్టిండీస్ పర్యటనలో నా సత్తామేరకు చూపిస్తానని, తొలిసారి టీమిండియాకు ఎంపికకావడం, ఆడుతుండటంపట్ల కొంత కంగారుగా ఉందని, క్రీజులోకి వెళ్లేవరకే వెళ్లినవెంటనే నా తరహా గేమ్ ఆడతానని యశస్వి చెప్పాడు. టెస్టుజట్టులోకి చోటు దక్కిందని తెలిసి ఒక్కసారిగా నాన్న ఏడ్చేశాడని ఆనందంతో ఆయనకు కన్నీళ్లు అసలు ఆగలేదని, ఇంకా మా అమ్మను కలవలేదని, వాళ్లిద్దరినీ కూడా కలుస్తానని అన్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున పరుగులుచేసిన యశస్వి జైస్వాల్ 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. ఒకసెంచరీ, ఐదు అర్ధశతకాలున్నాయి. 13 బంతుల్లోనే అర్ధసెంచరీ చేసాడు. మధ్యప్రదేశ్‌తోజరిగిన ఇరానీకప్‌లో రెస్టాఫ్ ఇండియా తరపున ఆడిన యశస్వి రెండు ఇన్నింగ్స్‌లోనూ రాణించాడు. ఈ సామర్థ్యంతోనే ఇంగ్లండ్ వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కోసం స్టాండ్‌బైగా ఎంపికయ్యాడు. ఈసారి మరో అడుగు ముందుకేసి టెస్టుజట్టులో చోటుసాధించాడు.

# మ్యాచ్‌గెలిచినా గ్రౌండ్‌లో మళ్లీ ఫుట్‌బాలర్ల గొడవ



**బెంగళూరు:** ఫుట్‌బాల్‌కప్‌పోటీల్లో భారత్ ఫుట్‌బాలర్లు నేపాల్ టీమ్‌సభ్యులతో గొడవపడ్డారు. అంతకుముందు పాకిస్థాన్ జట్టుతో గొడవపడిన భారత ఫుట్‌బాలర్లకు ఈసారి నేపాల్ జట్టుతో ఘర్షణ ఎదురయింది. బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలోజరిగిన ఈమ్యాచ్‌లో నేపాల్ భారత్ జట్లు పోటీపడ్డాయి. ఈ మ్యాచ్‌లో 64వ నిమిషంలో గొడవజరిగింద.ఇ భారత ప్లేయర్ రాహుల్ భేకె నేపాల్ ఆటగాడు బిమల్‌ఘర్తి ఇద్దరూ హీడర్‌కోసం ప్రయత్నించారు. ఈక్రమంలోబేకే కిందపడిపోయాడు. దీనితో కోపం వచ్చిన బేకే ఘర్తివైపు దూసుకెళ్లాడు. దీనితో రెండుజట్ల ప్లేయర్లు గొడవకు దిగారు. అంతకుముదు కొన్ని క్షణాలముందే మహేష్‌సింగ్ అందించిన బంతిని టీమిండియా కెప్టెన్ సునీల్‌ఛెత్రీ అద్భుతమైన సాట్‌తో గోల్‌గా మలిచాడు. దీనితో భారత్‌కు 1:0 ఆధిక్యం వచ్చింది. అనంతరం 70వ నిమిషంలో ఛెత్రీ అందించిన ఆసిస్ట్‌ను అందుకున్న మహేష్ సూపర్‌గోల్‌తో భారత్ 2-0కు ఆధిక్యం వచ్చింది. భారత జట్టు సెమీఫైనల్‌లో తమస్థానం పదిలంచేసుకుంది. అంతకుముందు పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లోభారత మేనేజర్ ఇగోర్ స్టిమాక్‌వల్ల గొడవజరిగింది. త్రోఇన్ తీసుకుంటున్న పాక్‌ప్లేయర్‌ను అడ్డుకున్న స్టిమాక్ ఆతని చేతుల్లోనుంచి బంతిని కిందపడేసాడు. దీనితో భారత్‌పాక్ రెండుజట్ల ఆటగాళ్లు మైదానంలోనే కొట్టుకున్నారు. స్టెమాక్‌కు రెడ్‌కార్డుఇచ్చి మైదానంనుంచి బయటకు పంపేసారు.

# ఐటి రిటర్న్‌లతో మరిన్ని ప్రయోజనాలు

**న్యూఢిల్లీ, జూన్ 25:** ఆర్థిక సంవత్సరం ముగియడంతో ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో పన్ను పరిధిలోకి వచ్చేంత ఆదాయం కలిగి ఉన్న వారు





మాత్రమే రిటర్న్లు ఫైల్ చేస్తుంటారు. అయితే మీ ఆదాయం పన్ను పరిధిలోకి రానప్పటికీ ఐటిఆర్ ఫైల్‌చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఐటిఆర్ ఫైల్ చేయడం మీ ఆదాయం, ఆర్థిక చరిత్రకు కీలకమైన రుజువుగా ఉపయోగపడుతుంది. జీవితంలో వివిధ అంశాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. మీరు ఎప్పుడైనా రుణం కోసం ఫైనాన్స్ సంస్థలను లేదా బ్యాంకుల వద్దకు వెళ్లినప్పుడు వారు తరచుగా ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్లు డాక్యుమెంట్లను అడుగుతుంటారు. ఇవి ఫైనాన్స్ హిస్టరీకి సంస్థలు అడిగేది గత మూడు సంవత్సరాలుగా దాఖలు చేసిన పన్ను రిటర్న్లు గురించే. ఇది మీ మీ ఆర్థిక స్థితిని అంచనా వేయడానికి అనుమతిస్తుంది. రుణాన్ని తిరిగి చెల్లించే మీ సామర్థ్యాన్ని నిర్ణయిస్తుంది. అలాగే మీరు వ్యాపార నష్టాలు లేదా పెట్టుబడుల మూలధన నష్టాలు వంటి నష్టాలను ఎదుర్కొన్నప్పుడు ఐటిఆర్ ఫైల్ చేయడం చాలా ముఖ్యం. నష్టాలు చెల్లించాల్సిన పన్ను బాధ్యతను తగ్గిస్తాయి. అలాగే వాటిని భవిష్యత్తు సంవత్సరాలకు క్యారీ ఫార్వర్డ్ చేసుకునేందుకు దోహదపడతాయి. ఈ ప్రయోజనాన్ని పొందేందుకు ఐటిఆర్‌ను ఫైల్ చేయడం, ఈ నష్టాలను నిర్దేశిత గడువులోపు నివేదించడం అవసరం. టిడిఎస్ రిఫండ్స్ పొందడానికి కూడా ఐటిఆర్ ఫైల్ చేయడం తప్పనిసరి. మీరు పన్ను చెల్లించాల్సిన పరిధిలోకి రానప్పటికీ, మూలం వద్ద పన్ను మినహాయింపులను ఎదుర్కోవచ్చు. వాటి రీఫండ్‌లను క్లెయిమ్ చేయాలన్నా టాక్స్ రిటర్న్లు తప్పనిసరి. ఐటిఆర్ ఫైల్ చేయడంలో నిర్లక్ష్యం చేసే అది మీ విదేశాలకు వెళ్ల ప్రణాళికలకు ఆటంకం కలిగిస్తుంది. ఇది వీసా ఆమోదం పొందే అవకాశాన్ని పెంచుతుంది. విదేశీ పెట్టుబడులు, అక్కడి బ్యాంకుల్లో ఖాతాలు లేదా ఆస్తులు ఉన్నట్లయితే అంతర్జాతీయ ఆర్థిక లావాదేవీల వివరాలతో రిటర్న్లు ఫైల్ చేయాలి. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటర్న్‌ను జులై 31, 2023లోపు దాఖలు చేయాలి. లేకుండా లేటు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.


# యేడాదిలోపే మేడిన్ ఇండియా ఇ-చిప్

**న్యూఢిల్లీ, జూన్ 25:** భారత్‌లో తయారైన మేడ్ ఇన్ ఇండియా తొలి ఇ-చిప్‌లు 2024 డిసెంబరు నాటికి మార్కెట్లోకి వస్తాయని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ ప్రకటించారు. యేడాదిలోపు నాలుగు నుంచి ఐదు వరకు సెమీకండక్టర్ ప్లాంట్‌లు దేశంలో ఏర్పాటు కావొచ్చని చెప్పారు. అమెరికాకు చెందిన కంప్యూటర్ మెమెరీ చిప్ తయారీ సంస్థ మైక్రాన్ టెక్నాలజీస్ 2.75 బిలియన్ డాలర్ల వ్యయంతో గుజరాత్‌లో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు చేసిన ప్రకటనను మంత్రి గుర్తు చేశారు. ఈ ప్లాంట్‌కు అనుసంధానంగా 200 చిన్న యూనిట్లు కూడా ఏర్పాటు అవుతాయని మంత్రి చెప్పారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, భారత ప్రధాని మోడీ సంయుక్త ప్రకటన అనంతరం అశ్వని వైష్ణవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మైక్రాన్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి పన్ను నిబంధనలు, ఫ్యాక్టరీ డిజైన్, భూ కేటాయింపులపై ఒప్పందం కూడా పూర్తయినట్లు తెలిపారు. మైక్రాన్ టెక్నాలజీస్ నుంచి మొదటి చిప్ ఆరు త్రైమాసికాల తర్వాత మార్కెట్లోకి వస్తుందన్నారు. మైక్రాన్ ఏర్పాటు చేసే 2.75 బిలియన్ డాలర్ల ప్రాజెక్టుకు సంబంధించి సంస్థ సొంతంగా రూ.825 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుండగా, మిగిలిన మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చనుండడం విశేషం. ఈ ప్లాంట్‌తో మొత్తం 20వేల ఉద్యోగాలు రానున్నాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం విలువ బిలియన్ డాలర్ల మేర ఉంటుందని అశ్వని వైష్ణవ్ తెలిపారు. సెమీకండక్టర్ పథకాన్ని సవరించామని, గతంలో దరఖాస్తు చేసిన సంస్థలను మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరినట్లు మంత్రి అశ్వని వైష్ణవ్ తెలిపారు.



# క్రెడిట్ కార్డు విదేశీ చెల్లింపులపై 20% పన్ను

**న్యూఢిల్లీ, జూన్ 25:** క్రెడిట్ కార్డుల ద్వారా విదేశీ పేమెంట్స్ చేస్తున్న వినియోగదారులపై ఇటీవల బడ్జెట్‌లో ప్రభుత్వం బాంబ్ పేల్చిన విషయం విదితమే. వీటి ద్వారా చేసే విదేశీ ఖర్చులపై భారీ మొత్తంలో పన్ను విధించడానికి ఆదాయపు పన్ను శాఖ సిద్ధమైంది. కొత్త నిబంధనలు కూడా ప్రవేశపెట్టే అవకాశమూ ఉంది. ఇందుకోసంరిజర్వ్ బ్యాంకు, ఇతర వాటాదారులతో ఐటి విభాగం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కార్డు జారీచేసే సంస్థ వద్ద క్రెడిట్ కార్డు వినియోగదారులు నిర్ణీత వ్యవధిలోగా డిక్లరేషన్‌ను ఫైల్ చేయాల్సిన విధంగా ఆదాయపు పన్ను శాఖ కొత్త నిబంధనను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. టిసిఎస్ విధింపు కోసం విదేశీ కరెన్సీలో చేసే ఖర్చులను కార్డు హోల్డర్ ఈ డిక్లరేషన్‌లో వెల్లడించాల్సి ఉంటుంది. ఇందుకోసం ఓ ప్రత్యేక మెకానిజంను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర బ్యాంకుతో ఆదాయపు పన్ను శాఖ సమాలోచనలు చేస్తోంది. విద్య, వైద్యంపై చేసే ఖర్చులపై 5శాతం, ఇతరత్రా వాటిపై 20శాతం వరకు టిసిఎస్ విధించేలా కొత్త నిబంధనలు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. కొత్త టిసిఎస్ నిబంధనలు జులై 1, 2023 నుంచి అమల్లోకి రానున్నాయి.





కాగా కార్డు జారీచేసే బ్యాంకుకు వినియోగదారులు డిక్లరేషన్ దాఖలు చేయడానికి కొంత అదనపు సమయం ఇవ్వాలన్న విషయంపైనా ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఇందుకోసం టిసిఎస్‌పై ఐటి శాఖ వివరణాత్మక ఎఫ్‌ఎక్యూలను కూడా జారీచేసే అవకాశం ఉంది. యూనియన్ బడ్జెట్ 2023-24లో, విదేశీ టూర్ ప్యాకేజీలు, సరళీకృత రెమిటెన్స్ స్కీమ్ కింద పంపే నిధులపై టిసిఎస్ రేట్లు 5శాతం నుంచి 20శాతానికి పెంచారు. అంటే కొత్త నిబంధనల ప్రకారం, 7 లక్షలకు మించిన క్రెడిట్ కార్డులపై చేసే విదేశీ ఖర్చుల మీద 20 శాతం టిసిఎస్ విధించబడుతుంది.

# పాదరక్షలకు బిఐఎస్ ప్రమాణాలు తప్పనిసరి

**చైనా, జూన్ 25:** చైనా తదితర దేశాల నుంచి నాణ్యత లేని పాదరక్షల దిగుమతులను అడ్డుకునేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జులై 1 నుంచి పాదరక్షలు, దాని ఉత్పత్తులకు తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలని కేంద్రం తయారీదారులను ఆదేశించింది. 24 పాదరక్షలు, సంబంధిత ఉత్పత్తులకు ఈ నిబంధనలు వర్తించనున్నాయి. సూక్ష్మ, చిన్న తరహా తయారీదారులకు మాత్రం గడువు ఇచ్చారు. చిన్న తరహా తయారీదారులకు జనవరి 1, 2024 వరకు గడువు ఇవ్వగా, సూక్ష్మ పరిశ్రమకు జులై 1, 2024 నుంచి తప్పనిసరి నాణ్యతా ప్రమాణాలు వర్తిస్తాయని బిఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ తివారీ అన్నారు. 24 పాదరక్షలు, సంబంధిత ఉత్పత్తులను 2020లో క్యూసిఒ (క్వాలిటీ ఆఫ్ కంట్రోల్ ఆర్డర్) కిందకు తీసుకొచ్చారు. కానీ ఈ గడువు వాయిదా పడుతూ వచ్చింది. పాదరక్షల తయారీలో తోలు, పివిసి, రబ్బరు వంటి ముడిపదార్థాలు ఏ రకమైనవి ఉపయోగించాలో బిఐఎస్ ప్రమాణాలు నిర్దేశిస్తాయి. ఈ ప్రమాణాలకు అనుగుణంగా పాదరక్షలను తయారు చేయాల్సి ఉంటుంది. నాణ్యతా ప్రమాణాలు వర్తించే 24 పాదరక్షల ఉత్పత్తులతో రబ్బరు గమ్ బూట్లు, పివిసి చెప్పులు, రబ్బరు హవాయి చెప్పల్స్, స్లిప్పర్స్, మున్సిపల్ స్కావెంజింగ్ పనికోసం ఉపయోగించే పాదరక్షలు, స్పోర్ట్స్ ఫుట్‌వేర్, హీల్స్ వంటివి ఉన్నాయి.

## వాణిజ్యం

# ఈ వారం మార్కెట్లోకి రెండు ఐపిఒలు..

**ముంబై, జూన్ 25:** ఈ వారం కూడా మరిన్ని ఐపిఒలు మార్కెట్లోకి అడుగుపెట్టనున్నాయి. రెండు ప్రధాన కంపెనీలు బోర్డు ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌తో ముందుకు వస్తున్నాయి. ఇవి ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇలలో లిస్టింగ్ కానున్నాయి. ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ 26 జూన్ 2023న అంటే సోమవారం ప్రారంభం కానుంది. అలాగే 29 జూన్ 2023న ముగుస్తుంది. డ్రోన్ మేకింగ్ కంపెనీ ఐపిఒకు తన షేర్ ధర ప్రైస్ బ్యాండ్‌ను రూ.638-672గా నిర్ణయించింది. డ్రోన్ మేరక్ కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.255 కోట్లు సమీకరించింది. గ్రే మార్కెట్లో మంచి స్పందన కారణంగా ఇది పబ్లిక్ ఇష్యూ ధర కంటే దాదాపు 75శాతం అధిక రేటుకు లిస్ట్ అవ్వొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాట్మెంట్‌లో షేర్లు పొందే రిటైల్ ఇన్వెస్టర్లు మంచి లాభాలను పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక సైయంట్ డిఎల్‌ఎం లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ విషయానికి వస్తే మంగళవారం అంటే 27 జూన్ 2023న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడే ఐపిఒ జూన్ 30, 2023న ముగియనుంది. ఈ కంపెనీ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగంలో వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. ఆటో, ఏవియేషన్, ఇండస్ట్రియల్, డిఫెన్స్ వంటి రంగాలకు తన ఉత్పత్తులను విక్రయిస్తోంది. 30యేళ్లకుపైగా వ్యాపరాంలో ఉన్న కంపెనీ తన షేర్ ధర ప్రైస్ బ్యాండ్‌ను రూ.250-265గా నిర్ణయించింది. గ్రేమార్కెట్లో ఇప్పటికే మంచి స్పందన ఉన్నందున లిస్టింగ్ సమయంలో దాదాపు 40శాతం అధిక ధరకు లిస్టింగ్ అవ్వొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.





ఐడియాఫోర్జ్ టెక్నాలజీ లిమిటెడ్, సైయంట్ డిఎల్‌ఎం ఐపిఒలకు రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో ఐడియాఫోర్జ్ గ్రే మార్కెట్ ప్రీమియం రూ.500గా కొనసాగుతోంది. ఇదే సమయంలో సైయంట్ డిఎల్‌ఎం షేర్ గ్రే మార్కెట్ ప్రీమియం రూ.110గా ఉంది.

# వారెన్ బఫెట్ బిలియన్ డాలర్ల విరాళం

**వాషింగ్టన్, జూన్ 25:** అమెరికా ఫేమస్ ఇన్వెస్టర్, బిలియనీర్ వారెన్ బఫెట్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. తాజాగా మరోసారి 4.64 బిలియన్ డాలర్ల విలువైన బెర్క్‌షైర్ హాత్వే స్టాక్‌ను ఐదు స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా అందించారు. 2006 నుంచి ఇప్పటి వరకు సామాజిక కార్యక్రమాల కోసం తన సంపదలో మొత్తం 51 బిలియన్ డాలర్లను విరాళంగా అందించారు. 92యేళ్ల వయసులో వారెన్ బఫెట్ అతిపెద్ద వార్షిక విరాళాన్ని అందించారు. వీటిలో బెర్క్‌షైర్‌కి చెందిన క్లాస్ బి షేర్లలో దాదాపు 13.7 మిలియన్లను కలిగి ఉంది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌కు చెందిన బఫెట్ బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌కు 10.45 మిలియన్ షేర్లను విరాళంగా ఇస్తున్నారు. ఈ ఫౌండేషన్ ఇప్పటి వరకు మొత్తంగా 39 బిలియన్ డాలర్లు విలువైన బెర్క్‌షైర్ స్టాక్‌ను పొందింది. అలాగే దివంగత భార్య పేరు మీద ఉన్న సుసాన్ థాంప్సన్ బఫెట్ ఫౌండేషన్‌కు 1.05 మిలియన్ షేర్లను, పిల్లలుహోవార్డ్, సుసాన్ పేర్లపై ఉన్న స్వచ్ఛంద సంస్థలకు 2.2 మిలియన్ షేర్ల చొప్పున విరాళంగా ఇచ్చారు. ప్రస్తుతం 90యేళ్లు పైబడిన బఫెట్ తన వయస్సు పెరుగుతున్నా కొద్దీ తాను జీవితకాలంలో సంపాదించిన సంపదను ఛారిటీకి అందిస్తున్నారు. ఆయన సంపద మొత్తాన్ని 1965 నుంచి నిర్వహిస్తున్న బర్క్ షైర్ నుంచే ఆర్జించారు. ఇది ప్రధానంగా స్టాక్‌మార్కెట్లలోని కంపెనీల్లో వాటాలను కొంటూ పెట్టుబడి పెడుతుంటుంది. ప్రఖ్యాత ఇన్వెస్టర్లు వారెన్ బఫెట్‌తో పాటు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ కూడా గివింగ్ ప్లెడ్జ్‌కు మార్గదర్శకత్వం వహించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.